*Issued on 8-9-60*

**Volume. III**

**No. 1**

2nd March, 1960
(Wednesday)
12th Phalguna 1881 S E.

# Andhra Pradesh Legislative Assembly Debates

## OFFICIAL REPORT

### Part II — Proceedings other than Questions and Answers

---

CONTENTS

| | Pages |
|---|---|
| Government Motion | |
| re Amendments to Schedule III to the Andhra Pradesh General Sales Tax Act, 1957 --Adopted | 1-4 |
| Budget for the year 1960-61-Voting of Demands for Grants | |
| Demand No X — Heads of State, Ministers and Headquarters Staff —Rs 1,46,16,700 | |
| Demand No XI — State Legislature —Rs. 33,17,300 | |
| Demand No. XIII — Administration of Justice —Rs 1,03,90,400 | |
| Demand No. XV — Police —Rs 6,10,76,300 —Discussion not concluded | 5-78 |

NOTE · * at the Commencement of the Speech denotes confirmation not received in time from the Member

Printed by Ajanta Printers, Secunderabad
for the Director, Government Printing Press, Hyderabad-A P.

# THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

[*Part II–Proceedings other than Questions and Answers*]

## OFFICIAL REPORT

---

*Forty-fourth day of the Ninth Session of the Andhra Pradesh Legislative Assembly*

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Wednesday, the 2nd March, 1960*

The House met at Half Past Eight of the Clock

*[ Mr. Speaker in the Chair ]*

QUESTIONS AND ANSWERS

(SEE PART I)

### GOVERNMENT MOTION

*re : Amendments to Schedule III to the Andhra Pradesh General Sales Tax Act, 1957.*

మిస్టర్ స్పీకర్ : Butter and ghee గురించి కొంత special discussion కావాలని అడిగారు. దానికి గోపాలక్రిష్ణయ్యగారు amendment కూడా ఇచ్చారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) : అధ్యక్షా, ఆ notification లో ఉన్నటువంటిదాని implication ఎట్లా వస్తుందో ఒకసారి వారు చెప్పితే నేను amendment move చేస్తాను.

మిస్టర్ స్పీకర్ : మీరు amendment ఇస్తారా, లేదా ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : నేను amendment ఇస్తాను. ఆ implication వాళ్లు చెప్పితే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ : అటంతా జరగదు. అట్లా ఎప్పుడూ rules ఉండవు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అట్లయితే, నా amendment move చేస్తాను.

మిస్టర్ స్పీకర్ : Amendment move చేస్తూ దానికి కారణాలు ఏమిటో చెప్పండి. దానికి వారు జవాబు తరువాత చెప్పుతారు

**Sri Vavilala Gopalakrishnayya*: I beg to move:

In item 12 proposed to be added to Schedule III, for the figure and words "4 naye paise", the figure and words "3 naye paise" shall be substituted.

*Mr. Speaker*: Amendment moved.

*ఆర్థికమంత్రి (శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి) : అధ్యక్షా, బహుశా శ్రీ గోపాల కృష్ణయ్యగారు వారి amendment ను withdraw చేస్తారనే hope తో నేను రెండు మాటలు చెప్పాలనుకొంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : అయితే, చెప్పండి.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : అధ్యక్షా, ఇది చిన్న విషయము. ఇప్పుడు butter and ghee పైన మనకు ఉన్నటువంటి taxes లో, multi-point sales tax రూపాయకు రెండు నయాపైసలు ఉన్నది. Multi-point sales tax సాధారణంగా twice, thrice, four times కూడా ఉండవచ్చు. రెండు సార్లు కంటె తక్కువ ఉండడం అనేది ఉండదు అందుకని ఇప్పుడు multi-point sales tax రెండు నయాపైసలు ఉన్నదంటే రెండుసార్లు sale అయితే 4 నయాపైసలు అవుతుంది. మూడుసార్లు sale అయితే 6 నయాపైసలు అవుతుంది, నాలుగుసార్లు sale అయితే 8 నయాపైసలు అవుతుంది. కాని మన రాష్ట్రంలో ఉండేటటువంటి వర్తకులకు సహాయంచేయాలని ఈ purchase point రూపాయకు 4 నయాపైసలు చేయడం జరిగింది. అది multi-point sales tax అయినప్పటికిని దానికి మన commission agents వగైరాలు ఉన్నారు. ముఖ్యంగా గుంటూరు, కడప ఆ ప్రాంతాలలో ఎక్కువగా ఉన్నారు. ఎక్కువగా గుంటూరులోనే ఉన్నారు Roughly, five crores worth of ghee is being exported to Calcutta and other places from Guntur alone. అందులో రెండుమూడు కోట్ల రూపాయల వరకు మల్టి-పాయింట్ సేల్స్‌టాక్సు ఉండడంవల్ల అదంతా escape అవుతుంది. ఇక్కడ కమిషన్ ఏజంట్సు కొనేయ్యకొని మళ్ళీఅమ్మి, దానిని మళ్ళీ అమ్మినప్పుడు ఈ సేల్సుటాక్సు పడుతుంది. తరువాతవీరు యితర రాష్ట్రాలకు అమ్మినప్పుడు inter-state sales tax 1% పడుతుంది. అది వారు కడుతున్నారు. అయితే యితర రాష్ట్రముల వర్తకులు స్వయముగా తమ కమిషన్ ఏజంట్సును మన రాష్ట్రములో పెట్టు

కొని వ్యాపారము చేస్తున్నారు. Headloads గా నెయ్యిని నెత్తిని పెట్టుకొని గ్రామాలనుంచి తెచ్చేవారి నుంచి direct గా కొంటున్నారు గ్రామాలనుంచి నేతిని తెచ్చి అమ్మేవారి వ్యాపారం turnover 10 వేలు ఉండదు కాబట్టి సేల్సుటాక్సు పడదు తరువాత direct గా ఇతరరాష్ట్ర వ్యాపారస్థులు ఇక్కడ ఏజంట్సును పెట్టికొని తీసుకుపోతున్నారు కాబట్టి, అది sales క్రిందరాదు inter-state sales tax పోతుంది అందువల్ల ఇటువంటి నేతి వ్యాపారానికి సంబంధించి దానిని purchase tax గా మారిస్తే మనకు లాభము బయటి రాష్ట్రాలవారు ఏజంట్సును పెట్టి కొనుక్కున్నప్పుడు వారు purchasers అవుతారు-కాబట్టి purchase tax వేయుట అవసరం మన వర్తకులు కూడ దీనిని purchase tax క్రింద మార్చటం న్యాయం అని కోరుతున్నారు కనుక ఏదైనా misunderstanding ఉంటే clear చేయడానికి ఈ వివరాలు చెప్పాను. గోపాలకృష్ణయ్యగారు తమ సవరణ withdraw చేసుకొంటారని అనుకొంటున్నాను

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య . మన ప్రాంతంలో నేతి వ్యాపారం దెబ్బతింటున్నది. మన రాష్ట్రంనుంచి నెయ్యి బయటకు వెళ్ళకపోతే మనకు ఎక్కువ నెయ్యి దొరుకుతుంది గాని ఎగుమతులు దెబ్బతింటాయి. ఇతర రాష్ట్రాలకు ముఖ్యంగా గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి పోతున్నది. బయటి రాష్ట్రాలనుంచి వచ్చే వర్తకులు ఎక్కువలాభం సంపాదించుటకు ఎత్తుగడలు వేస్తున్నారు ఇది ప్రభుత్వం సదుద్దేశంతో చేస్తున్నామని చెబుతున్నారు గనుక సంశయించవలసిన అవసరంలేదు. దీనిని నేను withdraw చేయుటకు permission యిప్పించమని కోరుతున్నాను.

Sir, I beg leave of the House to withdraw my amendment.

(The amendment was, by leave of the House, withdrawn.)

*శ్రీ పి. సత్యనారాయణ (సామర్లకోట): అధ్యక్షా! సాధారణంగా అమ్మకంపన్ను మల్టిపాయింట్ లో తక్కువ ఉంటుందని, సింగిల్ పాయింట్ లో ఎక్కువ ఉంటుందని, ఆ theory మీద ఆ బిల్లు pass చేసినప్పుడు లోగడ కళా వెంకటరావుగారు, గోపాలరెడ్డిగారు చెప్పారు. ఇవాళ ఇంకొక కొత్త theory తెచ్చిపెడుతున్నారు Tax evasion అనేది multi-point లో ఎక్కువవుతోందని, single-point లో తక్కువవుతోందని అంటున్నారు. అది clarify చేస్తారా?

*శ్రీ కె బ్రహ్మానందరెడ్డి: నేను ఇప్పుడు సిద్ధాంతము గురించి మాట్లాడ లేదు. ప్రస్తుతం నేతివ్యాపారం సందర్భంలో sales tax evasion ఏవిధంగా జరుగుతోందో చెప్పాను. ఈ వ్యాపారంలోని పరిస్థితులనుబట్టి purchase tax మనకు లాభమని చెప్పామని. ఇదే ప్రకారం బెల్లము (జాగరీ) విషయంవచ్చింది. దీనికి sales tax ఉన్నది దీనిమీద sales tax వసూలుచేయుట కష్టం అవుతోందని అనేకమంది రైతులు represent చేశారు. మన శాసనసభలోకూడ అన్నిపక్షాలనుంచి, దీనిని purchase tax గా మార్చాలని represent చేయడం, దానిమీద notification జారీచేయడం, resolution pass చేయడం జరిగింది అనే సంగతి మనం జ్ఞాపకం పెట్టుకోవాలి. కనుక జనరల్ సిద్ధాంతానికి దీనికి సంబంధంలేదు. నేతి వ్యాపారంలోని ప్రత్యేక పరిస్థితి ననుసరించి దీనిని purchase tax గా మార్చుట జరుగుతోంది

*Mr. Speaker :* The question is:

"That the draft Notification which it is proposed to make in exercise of the power conferred by sub-section (1) of section 40 of the Andhra Pradesh General Sales Tax Act, 1957 (Andhra Pradesh Act VI of 1957), for the purpose of levying tax under that Act in respect of butter and ghee at the point of purchase by the last dealer who buys in the State instead of at all stages of sale be approved..."

*Notification*

In exercise of the powers conferred by sub-section (1) of section 40 of the Andhra Pradesh General Sales Tax Act, 1957 (Andhra Pradesh Act VI of 1957), the Governor of Andhra Pradesh hereby directs that the following item and entries shall be added to Schedule III, namely :

| | | |
|---|---|---|
| '12. Butter and Ghee | At the point of purchase by the last dealer who buys in the State | 4 Naya paise in the rupee.' |

(The Motion was adopted unanimously.)

## BUDGET FOR THE YEAR 1960-61
## VOTING OF DEMANDS FOR GRANTS

*DEMAND No. X—Heads of State, Ministers and Headquarters Staff - Rs. 1,46,16,700*

*DEMAND No. XI—State Legislature - Rs. 33,17,300*

*DEMAND No. XIII—Administration for Justice—Rs. 1,03,90,400*

*DEMAND No. XV—Police - Rs. 6,10,76,300*

*The Chief Minister (Sri D. Sanjivayya) :* Sir, on the recommendation of the Governor, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 1,46,16,700 under Demand No. X - Heads of State, Ministers and Headquarters Staff."

*Mr. Speaker :* Motion moved.

*Sri D. Sanjivayya :* Sir, on the recommendation of the Governor, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 33,17,300 under Demand No. XI - State Legislature."

*Mr. Speaker :* Motion moved.

*Sri D. Sanjivayya :* Sir, on the recommendation of the Governor, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 1,03,90,400 under Demand No. XIII - Administration of Justice."

*Mr. Speaker :* Motion moved.

*Sri D. Sanjivayya (On Behalf of the Minister for Home) :* Sir, on the recommendation of the Governor, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 6,10,76,300 under Demand No. XV - Police."

*Mr. Speaker :* Motion moved.

ఈ డిమాండ్సుకు యిచ్చిన cut-motions లో నేను కొన్ని disallow చేశాను. కొన్ని vague గా ఉన్న కారణంవల్లగాని, ఇతర కారణం వల్లగాని అక్కడక్కడ disallow చేశాను. ఇంకొక సంగతి: గౌ. సభ్యులకు చెబు

తున్నాను. కొన్ని విషయములు adjournment motions క్రిందికి వచ్చి నేను కొట్టివేశిన వాటిని గురించి, ఛీఫ్ మినిష్టరుగారి బోనకల్ ఉపన్యాసం మొదలైనవి, వాటిని గురించి మళ్ళీ ఇక్కడ మాట్లాడకూడదు. ఆ విషయం గౌ. సభ్యులు మాట్లాడునప్పుడు జ్ఞాపకం పెట్టుకొనండి.

## *DEMAND No. X - Heads of State, Ministers and Headquarters Staff - Rs. 1,46,16,700*

*Sri Baswa Maniah* (*Andole*)*:* Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by Re. 1

For not omitting the charges in England in all Demands.

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by Re. 1

For not reducing of Governor's expenses.

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by Re. 1

For not reducing the expenses for Ministers salaries.

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by Re. 1

For not reducing the compensation of rulers and jagirdars.

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by Re. 1

To point out the inefficiency in the administration.

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by Re. 1

To point out the nepotism, curruption, delay and irregularities of the administration.

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by Rs. 100

To point out the increase in the expenses in the demand.

*Mr. Speaker:* Motions moved.

*Sri P. Rajagopal Naidu*. Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by Rs. 100

For spending lavishly for the maintenance of Minister's buildings.

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by Rs. 100

For criticising the Govt. for not having all Government Offices in one place and for not atleast providing a guide for the offices in Hyderabad.

*Mr. Speaker:* Motions moved.

*Sri J. T. Fernandez* (Nominated): Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by Rs. 100

To criticise the conduct of Secretariat and administrative in issuing orders violating the letter and spirit of the Indian Constitution under Articles 30 and 31 governing fundamental rights of the minorities.

*Mr. Speaker:* Motion moved.

*Sri G. Yellamanda Reddy,*
*Sri K. L. Narasimha Rao:* Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by Rs. 100

To discuss the inordinate delay on the part of the Govt. in creating the first grade stenographers posts

(U.D.C.) according to the Pay Committee's recommendation in para 68 of page 26 of the Pay Committee Report.

*Mr. Speaker :* Motion moved.

*Sri G. Yellamanda Reddy,*
*Sri K. L. Narasimha Rao,*
*Sri Pillalamarri Venkateswarlu :* Sir, I beg to move :

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by Rs. 100

To disapprove the policy of the Government in withdrawing the recognition for the State N. G. O. Association and to demand for the renewal of the same.

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by Rs. 100

To reconsider the recommendations made in Part-II of the pay Committee Report in the light of the criticism made by various employees organisations.

*Mr. Speaker :* Motions moved.

*Sri S. Vemayya :* Sir, I beg to move :

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by Rs. 100

For the failure of the Government to solve the beggar problem in the State.

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by Rs. 100

To urge on the Government to continue the policy of appointing one member to the Public Service Commission belonging to the Scheduled Castes forever.

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by
Rs. 100

To express regret for imposing ban for the assignment to be made to the poor and no ban for the assignment to be made to the political sufferers in the State.

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by
Rs. 100

To express regret for the ban on transfer of lands from poramboke to ayan at present.

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by
Rs. 100

To urge on the Government to enhance the accumulation of leave of Government servants to an extent of six months instead of 4 months now in practice.

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by
Rs. 100

To urge on Government to reduce the tours of Governor and Ministers as they are upsetting the day-to-day administration.

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by
Rs. 100

To urge on the Government to widen the scope of the Grievances Committee so as to redress the grievances of personnel from both Andhra and Telangana areas.

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by
Rs. 100

To express regret for the red-tapism particularly in the top level pending files years together.

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by
Rs. 100

To express disagreement for spending money without the sanction of the Legislature, not spending money sanctioned by the Legislature properly and making appropriations and reappropriations without proper sanction.

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by Rs. 100

To express regret for the failure of the Govt. to observe economy in spending public money particularly in the Public Works Department.

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by Rs. 100

To express regret for the top heavy administrative expenditure in the State.

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by Rs. 100

To express regret for having no cooperation and co-ordination between one department to other in the State.

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by Rs. 100

To urge on Govt. to abondone the system of maintenance of confidential files of Govt. servants which was invented and imposed by the Britishers.

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by Rs. 100

పంచాయతీ ఎన్నికలలో రహస్య ఓటింగు పద్ధతిని అమలుపరచుటలో గవర్నమెంటు విఫలమైనందుకు, అసమ్మతి తెల్పుటకు.

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by Rs. 100

ఎడ్మినిస్ట్రేషన్ సెటప్‌ను ప్రస్తుత పరిపాలన విధానములకు అనుగుణ్యముగా సవరించి చట్టములు, రూల్సు, కోడ్సు వగైరాలలో పూర్తి మార్పులు తీసుకొని రాకున్నందుకు.

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by Rs. 100

పరిపాలన విధానమును, అన్ని స్థాయిలలో తెలుగులోనే నడుపవలెనను ప్రజల కోరికను ప్రభుత్వం మన్నించనందుకు.

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by Rs. 100

To express regret for the abnormal delays in payment of pensions to the retired Government servants.

*Mr. Speaker :* Motions moved

*Sri Vavilala Gopalakrishnayya :* Sir, I beg to move :

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by Rs. 100

To impress upon the Government to prepare Third Five Year Plan at least to the amount of Rs. 600 crores.

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by Rs. 100

To impress upon the Govt. to appoint one high level committee to go into the whole administrative machinery and recommend ways and means to copeup with the huge planning without delays.

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by Rs. 100

To impress upon the Govt. to establish Standing Committees for each Department or to the Ministry to advise in the day to day administration whose advise will be binding.

*Mr. Speaker :* Motions moved.

*Sri S. Vemayya :* Sir, I beg to move :

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by Rs. 100

అనేక శాఖలలో ఉద్యోగస్థులను ఖాయము చేయక పందల, వేల సంఖ్యలో టెంపరరీగా ఉంచుచున్నందులకు.

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by Rs. 100

పబ్లిక్ సర్వీసు కమీషన్ ఆఫీసులో 110 మంది టెంపరరీ ఉద్యోగస్తు లున్నందుకుగాను.

*Mr. Speaker :* Motions moved.

*DEMAND No. XI—State Legislature - Rs. 33,17,300*

*Sri Baswa Maniah :* Sir, I beg to move :

To reduce the allotment of Rs. 33,17,300 for State Legislature by Rs. 100

For non arranging of bus pass for M.L.A.s to travel in their constituency.

To reduce the allotment of Rs. 33,17,300 for State Legislature by Rs. 100

To point out the bad condition of the old M.L.As. quarters.

*Mr. Speaker :* Motions moved.

*Sri G. Yellamanda Reddy,*
*Sri K. L. Narsimha Rao :* Sir, I beg to move :

To reduce the allotment of Rs. 33,17,300 for State Legislature by Rs. 100

లెజిస్లేచర్ సెక్రటేరియట్, ప్రభుత్వముక్రింద నుంచి తొలగించి ప్రత్యేక సర్వీసుగా ఏర్పాటుచేయు అవసరాన్ని గురించి చర్చించుటకు.

*Mr. Speaker :* Motion moved.

*Sri Vavilala Gopalakrishnayya :* Sir, I beg to move :

To reduce the allotment of Rs. 33,17,300 for State Legislature by Rs. 100

To impress upon the Government to provide the Legislators hostels with good furniture so as to avoid bug menace.

To reduce the allotment of Rs. 33,17,300 for State Legislature by Rs. 100

To know at what stage the communication of discussion of the Andhra Pradesh Legislative Assembly to the Government of India on the non-official resolution of amending the Constitution so as to confer foreign affairs, defence, communications, planning and finances to centre and greatly enlarge the state list to ensure democratic decentralisation as assured to by the Chief Minister Sri N. Sanjeeva Reddy, stands which was discussed on 12th and 21st December, 1959.

*Mr. Speaker :* Motions moved.

*DEMAND No. XIII—Administration of Justice - Rs. 1,03,90,400*

*Sri Baswa Maniah :* Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1,03,90,400 for Administration of Justice by Re. 1

To point out that curruption has come in the judicial staff specially after formation of Andhra Pradesh.

To reduce the allotment of Rs. 1,03,90,400 for Administration of Justice by Re. 1

To point out the pendency in cases in the judicial department.

*Mr. Speaker :* Motions moved.

*Sri P. Rajagopal Naidu :* Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1,03,90,400 for Administration of Justice by Rs. 100

To criticise the Government for increasing the court fee beyond the reach of the poor man.

To reduce the allotment of Rs. 1,03,90,400 for Administration of Justice by Rs. 100

To criticise the Government for the enormous delays in the courts in disposing of cases.

To reduce the allotment of Rs. 1,03,90,400 for Administration of Justice by Rs. 100

For the failure of the Government in establishing touring courts in every taluk.

*Mr. Speaker:* Motions moved.

*Sri S. Vemayya:* Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1,03,90,400 for Administration of Justice by Rs. 100

రాష్ట్రములో పెండ్లతరబడిగా న్యాయస్థానములలో కేసులు పేరుకొని పడియున్న దృష్ట్యా వాటిని త్వరితగతిని పరిష్కరించుటకు ప్రభుత్వము పట్టించుకొనకపోవుచున్నందుకు గాను, న్యాయమూర్తుల నియామకములో నిమ్నజాతులకు తగు స్థానములు లేనందున.

To reduce the allotment of Rs. 1,03,90,400 for Administration of Justice by Rs. 100

రాష్ట్రములో సంచారిక (మోబుల్) న్యాయస్థానములను (కోర్టుసు) స్థాపించి న్యాయము త్వరితముగాను, ప్రజలకు ఆర్థిక ఇక్కట్లు తగ్గునట్లు చేయవలసినదిగా పదేపదే కోరినప్పటికి ప్రభుత్వము పట్టించుకొనక పోవుచున్నందులకు.

*Mr. Speaker:* Motions moved.

*Sri Vavilala Gopalakrishnayya:* Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1,03,90,400 for Administration of Justice by Rs. 100

To impress upon the Govt. to open a District Munsiff Court at Sattenapalli by the beginning of next official year.

*Mr. Speaker:* Motion moved.

*Sri J. Anand Rao:* Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1,03,90,400 for Administration of Justice by Rs. 100

ప్రభుత్వము రోజువారి కార్యకలాపాలు (ఎడ్మినిస్ట్రేటివ్ ఎఫైర్స్)లో అధికార పార్టీవారు జోక్యం కల్పించుకుంటూ న్యాయవిచక్షణ సక్రమంగా జర్గటంలో ఆటంకాలు కల్పిస్తూ వున్నందుకు నిరసనగా.

To reduce the Allotment of Rs. 1,03,90,400 for Administration of Justice by Rs. 100

గవర్నమెంటు ఉద్యోగుల బదిలీలు (ట్రాన్స్‌ఫర్స్). సస్పెన్షన్సు, ప్రమోషన్స్ వ్యవహారాలలో అధికార పార్టీవారి జోక్యంవల్ల అధికారులు నానా ఇబ్బందులకు గురిఅయ్యే పరిస్థితులు వున్నందుకు.

*Mr. Speaker :* Motions moved.

*DEMAND No. XV—Police - Rs. 6,10,76,300*

*Sri Baswa Maniah :* Sir, I beg to move :

To reduce the allotment of Rs. 6,10,76,300 for Police by Re. 1

To point out that there is no police in the village of P. S. Jogipet, Andole Tq.

To reduce the allotment of Rs. 6,10,76,300 for Police by Re. 1

For stopping of lorries at every police station unnecessarily.

*Mr. Speaker :* Motions moved.

*Sri P. Rajagopal Naidu :* Sir I beg to move :

To reduce the allotment of Rs. 6,10,76,300 for Police by Rs. 100

To criticise the Government for conducting enquiries regarding the members of the Swatantra Party.

To reduce the allotment of Rs. 6,10,76,300 for Police by Rs. 100

To criticise the Government for not administering law and order in villages.

*Mr. Speaker :* Motions moved.

*Sri S. Vemayya :* Sir, I beg to move:

To reduce the allotment of Rs. 6,10,76,300 for Police by Rs. 100

కొండపల్లి సబ్ యిన్‌స్పెక్టరు 10 మంది గుంటుపల్లి హరిపేటమీద దాడి చేసి హరిజనులను 1959 డిశంబరులో కొట్టినందుకు అసమ్మతి తెల్పుటకు, దీనిని గూర్చి విచారణ చేయించమని కోరుటకు.

To reduce the allotment of Rs. 6,10,76,300 for Police by Rs. 100

రాష్ట్రములో శాంతిభద్రతలు లేక ప్రజల ప్రాణ, మాన, ఆస్తులకు ముప్పు వాటిల్లుచున్నను, రక్షణశాఖ కంచెయే చేను మేసిన రీతిగా ప్రవర్తించు చున్నందులకు అసమ్మతి తెల్పుటకు.

To reduce the allotment of Rs. 6,10,76,300 for Police by Rs. 100

నెల్లూరుజిల్లా సూళూరుపేట తాలూకా అత్తలపాలెం పేదలకు, హరిజనులకు ఆస్తులకు నష్టము వాటిల్లి, వారు అక్రమముగా కొట్టబడినను యీ రక్షణశాఖ అశ్రద్ధకుగాను.

*Mr. Speaker:* Motions moved.

*Sri K. Ramchandra Reddy:* Sir, I beg to move:

To reduce the allotment of Rs. 6,10,76,300 for Police by Re. 1

నల్లగొండ జిల్లాలో కమ్యూనిస్టుపార్టీ పంచాయితిబోర్డు అధ్యక్షులపై, మరియు పంచాయతి ఆఫీసులపై దాడులుచేస్తున్న వెత్తన్‌దారి వర్గం, భూస్వామివర్గం యొక్క చట్టవ్యతిరేకచర్యలను చేయకుండా స్థానిక పోలీసులు ఏలాంటి చర్యలు తీసుకోనందున.

To reduce the allotment of Rs. 6,10,76,300 for Police by Rs. 100

పోలీసు స్టేషన్‌లున్న ప్రతిచోట హరిజనులతో, చాకలి కుమ్మరి వారితో వెట్టిచాకిరి చేయించుకొనుట మానుకోనందులకు.

To reduce the allotment of Rs. 6,10,76,300 for Police by Rs. 100

నల్లగొండ జిల్లాలో స్థానిక పోలీసు అధికారులు రాజకీయ వివక్షత చూపుతు నగ్నంగ పక్షపాతవైఖరి అవలంబించే విధానమును అనుసరించు తున్నందుకు.

To reduce the allotment of Rs. 6,10,76,300 for Police by Re. 1

నల్లగొండ జిల్లా రామన్నపేట తాలూకాలో పల్లెపాడు గ్రామంలో 30-10-59 నాడు పంచాయతి ఆఫీసుపై స్థానిక పెత్తన్‌దారి వర్గం, 23-11-59 అయిలయ్యా పంచాయతిబోర్డు అధ్యక్షుడు దెబ్బలు కొట్టిన వెనువెంటనే మోద్గూరు స్టేషన్ అమీనుకు దరఖాస్తులు పెట్టినను రక్షణను యివ్వ నిరాకరించిన ఫలితంగా 31-1-60 తేదీన అయిలయ్యా తల చితుకగొట్టారు అనువత్రిలో చికిత్స పొందుతున్నాడు. అయినా నేటివరకు సాంబయ్యా, రాములు మొదలగు వారిపై ఏలాంటి చర్య తీసుకోనందుకు.

*Mr. Speaker :* Motions moved:

*Sri S. Vemayya :* Sir, I beg to move:

To reduce the allotment of Rs. 6,10,76,300 for Police by Rs. 100

యీ శాఖలో 28481 మంది ఉద్యోగస్థులను ఖాయము చేయక తెంపరరీగా అట్టిపెట్టి వుంచినందువల్ల విచారము తెల్పుటకు.

*Mr. Speaker.:* Motion moved.

*Sri J. Anand Rao :* Sir, I beg to move :

To reduce the allotment of Rs. 6,10,76,300 for Police by Rs. 100

ప్రభుత్వ యంత్రాంగంలో అతి ప్రధానమైన పోలీసు శాఖలోని అవినీతి, లంచగొండితనము ఇంతవరకు నిర్మూలించనందుకు గాను.

To reduce the allotment of Rs. 6,10,76,300 for Police by Rs. 100

పోలీసుశాఖలో సాధారణముగా హెడ్‌కాన్‌స్టేబుల్ - సబ్‌ఇన్‌స్పెక్టర్, సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ స్థాయివరకు గ్రామాలకు వెళ్ళినప్పుడు మీరు ఏ పార్టీకి చెందినవారని వివక్షణ చూపుతూండటం, అంతేకాకుండా కమ్యూనిస్టువారని తెలిస్తే ప్రత్యేకంగా దబాయింపు దౌర్జన్యముచేయు పద్ధతులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 6,10,76,300 for Police by Rs. 100

పోలీసు శాఖలోని ఉద్యోగులు తమకు యే పార్టీవారు వెళ్ళి దరఖాస్తులు యిచ్చినా పార్టీ దృష్టిలో కాకుండా ఆ భూ విషయాల (మెరిట్సు) బాగోగుల పైననే విచారణ నిష్పక్షపాతంగా నిర్భయంగా జరుపుటకు వెనుకాడుతూ వున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 6,10,76,300 for Police by Rs. 100

పోలీసుశాఖలో మేము పెత్తనానికి కాకుండా ప్రజా సేవకులమనే దృష్టితో పనిచేసే అలవాటు ముఖ్యంగా జిల్లాల స్థాయివరకు గూడ లేకపోవుటను, తన్మూలంగా ప్రజలకు పోలీసుల కంటే రక్షణశక్తిగా గుర్తింపు వుండటానికి బదులు ఏవగింపు కలిగించే పరిస్థితులు ఇంకా కొనసాగుతూ వున్నందుకు నిరసనగా.

*Mr. Speaker :* Motions moved.

**I may mention that Cut Motion No. 104 is transferred to District Administration. No. 39 is transferred to Municipalities and No. 43 transferred to Transport.**

*శ్రీ బి. ఎల్లారెడ్డి (బుగ్గారం) : అధ్యక్షా! ఈ పద్దుమీద వివరాలలోకి పోకముందు ఒకవిషయం నేను చెప్పవలసిన అవసరంఉన్నది. నిన్న మన ఆర్థిక మంత్రిగారు మాట్లాడుతూ అసలు సంబంధంలేని విషయాలుకూడ ఇక్కడ చర్చలోకి లాక్కువచ్చారు. ఆవిషయం ప్రస్తావించవలసిన అవసరం ఉన్నది. అదిగాక ముఖ్యమంత్రిగారు బోనకల్‌లో చేసిన ఉపన్యాసముమీద ఈమధ్య కొన్నిరోజులుగా చర్చలలో మాట్లాడుతూ రావడం జరిగింది. దానిమీద కొన్ని తర్జన భర్జనలు జరిగినవి. ఆవిషయములో నేను మాట్లాడ దలచుకోలేదు. కాని ఆవిషయాన్ని ప్రస్తావించి నిన్న ఆర్థికమంత్రిగారు చాల అసమంజసమైన, అసందర్భమైన పద్ధతిని అవలంబించి మాట్లాడారు. ఎక్కడో కేరళలో జరిగినటువంటి విషయాన్ని యిక్కడ ఎందుకు ప్రస్తావించవలసి వచ్చినదో...

మిస్టర్ స్పీకర్ : నేను ఒకటి చెబుతాను. నిన్నటిది అంటూ మళ్ళీ ఇవ్వాళ యిక్కడ చెప్పడానికిలేదు. General గా చెప్పుకోవలసిందేతప్ప నిన్నటిదానికి యివ్వాళ జవాబు, ఇవ్వాల్టిదానికి రేపు జవాబు అంటే ఎట్లా? అది మన సాంప్రదాయంకాదు. ఏదైన తప్పుఉంటే మీ ఉపన్యాసంలో చెప్పండితప్ప నిన్నటిదానికి యివ్వాళ మేము జవాబు చెబుతామనకండి. మీఉపన్యాస ధోరణిలో చెప్పండి. ఎవరూ వద్దనరు. మీ ఉపన్యాసంలో కేరళగురించి యిట్లా అన్నారని చెప్పండిగాని ప్రత్యేకంగావద్దు.

శ్రీ బి. ఎల్లారెడ్డి : ఇక్కడ జరుగుతున్నటువంటి విషయాలమీద మాట్లాడుకోవడం బాగా ఉంటుందిగాని మనకు సంబంధించని విషయాలగురించి యిక్కడ తీసుకురావడం అనేది ఎంతమాత్రంకూడ సమంజసంకాదు. అది అనవసరమైన రభసకు దారితీస్తుందితప్ప మరేమికాదు. కేరళలో పెద్ద ప్రజా ఉద్యమం బయలుదేరినది. మరేదో జరిగింది అందువల్ల మంత్రివర్గం రద్దు అయిపోయిందని ఈరకంగా మాట్లాడడం చాల అసమంజసమైన విషయం. అక్కడ ఏమి జరిగింది? ఎట్లా జరిగింది. అనేది జగత్తుకంతకు తెలుసు. రాజ్యాంగ

చట్టానికి విరుద్ధంగా, పార్లమెంటరీ సాంప్రదాయానికి వ్యతిరేకంగా శుద్ధ తెలివితక్కువగా వ్యవహరించి, రాజ్యాంగ చట్టప్రకారం ఎన్నికైన మంత్రి వర్గాన్ని రద్దుచేసేటటువంటి దుష్ట సాంప్రదాయాన్ని కాంగ్రెసు పార్టీవారు అవలంబించారు. అటువంటి దుష్ట సాంప్రదాయాలను పెట్టుకొని అక్కడ ఏమో చేశారని యిక్కడ ప్రస్తావించ పూనుకోవడం శుద్ధ తెలివితక్కువతప్ప మరేమికాదు అని నేను మనవి చేయదలచుకున్నాను

*Sri D. Sanjivayya :* How is this relevant to the Demand, Sir?

*Mr. Speaker :* Because it concerns the Minister-good, bad or indifferent - in relation to the conduct of Ministers, Administration, Finances etc. The whole thing comes in from China to Peru. Therefore, it is relevant.

*Sri K. Brahmananda Reddy :* One information, Sir, Does it concern the Ministers of this State or the Ministers of some other States?

*Mr. Speaker :* The Minister of this State has irrelevently said something. That is the point here.

శ్రీ బి. ఎల్లారెడ్డి : పెద్దలవాడుక ఒకటి ఉన్నది. చేసినతప్పును కప్పిపుచ్చుకోడానికి 100 తప్పులుచేస్తారు అని. చేసినతప్పును ఒప్పుకుని, దిద్దుకుంటే చాల పెద్దమనిషి తరహాగా ఉంటుంది. హుందాతనంగాకూడ ఉంటుంది అట్లా కాకుండా తప్పుఅని ఒప్పుకోకపోగా దానిని కప్పిపుచ్చుకోడానికి విశాలాంధ్ర మీద దాడిచేస్తూ విశాలాంధ్రలోని స్థానిక వార్తలన్నీ సత్యదూరాలని, వాస్తవికతకు దూరంగా ఉంటాయని చెప్పడం మొదలుపెట్టారు. అయితే యిది ఏవిధంగా దీనికి సంబంధమో నాకు అర్థంకాలేదు.

మిస్టర్ స్పీకర్ : కేరళకు సంబంధించి మాట్లాడకండి. (Interruption) I know you will understand properly and also act properly. Chief Minister గారి speech ని గురించి ఏమి చెప్పవద్దు. విశాలాంధ్ర గురించి general గా చెప్పండి.

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం) : బ్రహ్మానందరెడ్డిగారు మాట్లాడుతూ విశాలాంధ్రలో వచ్చేవి అన్నికూడ పచ్చి అబద్ధాలు అంటే unparliamentary అంటారు కాబట్టి ఆమాట అనకుండా సత్యానికి చాలదూరంగా ఉంటుంది, పూర్తి అబద్ధం అని అన్నారు. ఆమాటను గురించి విశాలాంధ్ర నిజమే వ్రాస్తుంది.

వారు చెప్పినట్లు పచ్చి అబద్ధాలు వ్రాయడం వాళ్ళ సాంప్రదాయమేనని ఆయన చెబుతున్నారు.

శ్రీ బి. ఎల్లారెడ్డి : స్థానికవార్తలు అలాఉంటాయి, యిలాఉంటాయి అని చెప్పడం మళ్ళీ యింకొకతప్పును చేయడంతప్ప మరేమికాదు. ఎన్ని తప్పులు చేసి, ఎన్ని తప్పుడుపద్ధతులు అవలంబించినప్పటికీ యథార్థం యథార్థమే అవుతుంది, వాస్తవం వాస్తవమే అవుతుంది. సత్యం సత్యమే అవుతుంది. సత్యాన్ని అసత్యంగా ఎవరూ మార్చలేరు అలా మార్చడానికి పూనుకోవడం శుద్ధ తెలివి తక్కువతనం అవుతుందితప్ప మరేమికాదు అని మనవిచేస్తున్నాను.

ఇక ఈ పద్దుగురించి చెపుతాను. పరిపాలన వ్యవస్థను గురించి చాలమంది సభ్యులు మాట్లాడారు. General గా అందరంకూడ అనుకుంటూనేఉన్నాము. వీధులలోకి వెడితే అనేకులు ఈ విషయాన్ని ప్రస్తావిస్తూనే ఉంటారు పరిపాలన యంత్రం ఏరకంగా నడుస్తున్నది ? ఎట్లా జరుగుతున్నది ? మన కార్యకలాపాలు ఏ రూపంలో జరుగుతున్నాయి, ఏమైన పనులు జరుగుతున్నాయా లేదా, జరగకపోతే ఎందుకు జరగడంలేదు అనే చర్చలు సాధారణంగా జరుగుతూనే ఉన్నాయి. మనరాష్ట్రంలో ఏ department ను తీసుకున్నప్పటికీ ఒక చిన్న విషయం నిర్ణయం జరగాలంటే మాసాలు, సంవత్సరాలు పడుతున్నది. ఒక కాగితం క్రిందనుంచి పైకి వెళ్ళాలంటే రోజులు నెలలు పడుతున్నది. ఒకే ఆఫీసులో ఒక కాగితం ఒక Officer దగ్గరనుంచి మరో ఆఫీసరు దగ్గరకు వెళ్ళాలంటే వారాలు పడుతున్నది. దానివల్ల ఏ విషయంకూడ decide కావడం అనేది జరగడంలేదు. చాల తాత్సారం జరుగుతున్నది. ఇది అందరు ఒప్పుకుంటారు. అందరికీ తెలిసిన విషయమే. ఈవిధంగా తాత్సారం ఎందుకు జరుగుతున్నది ? ఈ మధ్యన నేను ఒక వ్యవహారం విషయం మాట్లాడడానికి ఒక Officer దగ్గరకు వెళ్ళాను. నేను మొట్టమొదట వెళ్ళి మాట్లాడినప్పుడు ఆ వ్యవహారం ఏ స్థితిలో ఉన్నదో 6 మాసాల తర్వాత వెళ్ళి కలుసుకున్నప్పుడు కూడ అదేస్థితిలో ఉన్నది. ఏమి జరగలేదు. "ఏమండీ, ఈ వ్యవహారాలు కొంచెం త్వరగా జరగడానికి ఏమైన మార్గం ఉన్నదా ?" అని నేను వారిని ప్రశ్నించాను "అసలు పద్ధతిలో మార్పురానిదే ఏమి జరగవండి" అని ఆయన చెప్పారు. ఇప్పటి పరిపాలన యంత్రంలో ఉన్న rules, procedure మొదలైన వన్ని ఏనాడో ఇంగ్లీషువారు తమ పరిపాలనను సాగించుకోవడం కొరకు పెట్టుకొన్నటువంటివిగాని స్వతంత్ర దేశంలో, స్వతంత్ర ప్రభుత్వానికి తగినటువంటి rules కావు. కాలం మారింది, పరిస్థితులు మారినాయి, కనుక పద్ధతులు కూడ మారనిదే ఏ పనులు జరగవు అని ఆయన చెప్పారు. ఆ కాలంలో ఒక్కొక్క విషయం 5, 6 departments కు పోయి తిరిగితిరిగి వచ్చి ఆఖరుకు

decide అయితే అవుతుంది. లేకపోతే ప్రక్కకునెట్టడం జరుగుతూఉండేది. Government purposes కొరకు ఒక building కట్టడానికి కావలసిన స్థలాన్ని తీసుకోడానికే 4 సంవత్సరాలు పడుతుందని ఆయన చెప్పారు.

కొన్ని మాసాలుకాదు, ఒక సంవత్సరంకాదు. నాలుగైదు డిపార్టు మెంటులు తిరిగి ఒకస్కీము శాంక్షను అయివచ్చేటప్పటికి నాలుగు సంవత్సరములవరకు పడుతున్నది. ఈలోగా కొన్నిస్కీములు బుట్ట దాఖలుఅయిపోతవి కొన్ని అమలు జరుగవు. కొన్ని తరువాతి సంవత్సరములకు వాయిదాపడడం యీ విధముగా జరుగుతున్నది. కనుక, దీనికి మూలకారణమైన పరిపాలనా పద్ధతిని మార్చుటకు ప్రయత్నము జరుగనిదే భవిష్యత్తులో మనమొక్క అడుగు అయిన ముందుకు వేయలేమని నేను మనవిజేస్తున్నాను. గొప్ప భవిష్యత్తును నిర్మించుకొనడానికి యీనాడు మనమెన్నో ప్రణాళికలను రచించుకుంటు న్నాము. అవన్నీ జయప్రదం కావలెనంటే, కార్యక్రమాలు చురుకుగా జరుగునటువంటి పరిపాలన యుండవలెను. పరిపాలన ఒడుదుడుకుగా నున్నట్లుగా ఆర్థిక మంత్రివర్యులుకూడ ఒప్పుకొనియున్నారు. అందుకు ఒక Administrative Reforms Committee ని నియమిస్తామని చెప్పారు. అందుకు మాపార్టీతరపున వారికి అభినందనలు తెలుపుతున్నాను అలాంటి కమిటీ యొక్క ఆవశ్యకత యెంతయోయున్నది. అయితే ఎప్పుడు ఆకమిటీ నియమింపబడుతుంది? ఎంతకాలములో వారు తమ నివేదికను అందజేస్తారు? అనే వివరాలుమాత్రం మనముందు లేవు. ఇంతకుముందు అనేకరంగములకు సంబంధించి అనేక కమిటీల నియామకము జరిగినది. అవి కొంతకాలము సమావేశమయి, ఎప్పటికో తమరిపోర్టులను అందజేశాయి. అవి ఎంతకాలము నకూ సభముందుకు రావు. వచ్చినవి అమలు జరుగవు. ఈవిధముగా నున్నది యీకమిటీల వ్యవహారము. అయితే ఈ కమిటీయొక్క కార్యకలాపముకూడ అంతేనా? ఈవిషయములో మంత్రిగారి హామీ కావలయునని నేను కోరుతున్నాను.

మనమిప్పుడు బడ్జెటును ఆమోదిస్తున్నాము. దీనికిసంబంధించి detailed Schemes ఆయా డిపార్టుమెంటులకు వెళ్ళినతరువాత అక్కడినుండి యింకొక నాలుగైదు డిపార్టుమెంటుల చుట్టూ తిరిగిన తరువాత sanction అవుతాయి. ఈవిధంగా అవి అమలులోకి వచ్చేప్పటికి ఎనిమిది మాసాలవరకు పడుతుంది. డిసెంబరు, జనవరి ప్రాంతాలలో స్కీములను తీసుకుంటారు. పనులు చేద్దామనుకుంటారు. ఇట్లా అన్నిస్కీములు ఒక్కసారి తీసుకుంటా మనుకునేటప్పటికి అన్నింటికి కావలసిన material దొరకదు. అందుకుతోడు మార్కెటులో ఆ materials యొక్క ధరలు ఆకాశాన్ని అందుకుంటాయి. తత్ఫలితంగా

అనేకస్కీములు ఆగిపోతాయి. అదీఫలితం. **Co-operative Housing Scheme** క్రింద గతసంవత్సరం కొంతడబ్బు శాంక్షను అయినది. ఇప్పటివరకు ఆడబ్బు **Co-operative Societies** ద్వారా ఆవ్యక్తులకు పంపకం కాలేదు. ఇది మార్చి నెల. దీనినిబట్టి ఆచరణలో పనులు ఎంత ఆలస్యమవుతున్నవో మీరే గ్రహించ గలరు. ఇంక వారికెప్పుడు ఆడబ్బు పంపకమవుతుంది; వారెప్పుడు యిళ్ళు కట్టుకుంటారు? డిపార్టుమెంటు వారికీ తికమకగా వున్నది వ్యక్తులకు తిక మకగానున్నది. చూసేవారికి పరిస్థితి అధ్వాన్నముగా కనబడుతున్నది. పరి పాలన యీవిధంగా వుంది. సంవత్సరానికి మూడుసార్లు సమావేశమవుతాము. ఏవో చెప్పుకుంటాం, మంత్రులేవో చెబుతారు, వెళ్లిపోతారు. మరల పరిస్థితి యథాప్రకార సిద్ధిరస్తు. ఎక్కడవేసిన గొంగళి అక్కడనే వుంటుంది. ఈవిధంగా పరిపాలనవుంటే మనమాశించే ఫలితాలను ఎలా సాధించుకొన గలుగుతాము, మంత్రులు గ్రహిస్తున్నారు. కాని, తీసుకున్న చర్యలు ఏమిటి? ఏమీ తీసుకోలేదు ఆర్థికమంత్రిగారు చెప్పారు. 'మేము **Finance Department level** లో పరిపాలన సక్రమముగా జరుగడానికి ఒక ఆఫీసరును వేశాము' అన్నారు. ఒక్క ఆఫీసరును వేసి అంతా సక్రమం అయిపోతుంది అనుకోవడము కంటె యింకేమైనా భ్రమవున్నదా? ఈ అలసత్వభావం మన మంత్రివర్గము నుండి పోవాలి. ఈ అలసత్వాన్ని దులిపేసుకొని, వారు యథార్థమును గ్రహించి చర్యలు తీసుకోవాలి ఎంతకాలమువరకు పరిపాలనలో కొన్ని మార్పులను తీసుకొనివచ్చి, ఆఫీసర్లపై నమ్మకముంచి వారికి ఎక్కువ అధికార ములనొసగమో అంతకాలము యీస్కీములు సరియైన పద్ధతిలో అమలు జరుగవని నేను మనవి చేస్తున్నాను. ఒక్కస్కీము శాంక్షను కావాలంటే అయిదారు డిపార్టుమెంట్లు తిరిగిరావాలి. ఏమి ఒకటిరెండు డిపార్టుమెంటులతో ఈపని చేయలేమా? అక్కడ వుండేవారు పెద్ద ఆఫీసర్లు కాదా? ఆఫీసర్లను నమ్మకుండా యింగ్లీషు ప్రభుత్వములా వ్యవహరిస్తే అప్పుడు భారతదేశం ఎంత అభివృద్ధిని గాంచినదో యిప్పుడూ అంతే అవుతుందని చెబుతున్నాను. ఆ పద్ధతిద్వారా దేశాన్ని అభివృద్ధి పథములోనికి తీసుకురావడం సాధ్యంకాదు. ప్రభుత్వం యీ విషయమును సీరియస్‌గా ఆలోచించవలయునని నేను కోరు తున్నాను.

ఇంక **State Legislature** వుంది. అధ్యక్షా, మేము పంపుకుంటున్న ప్రశ్నలకు సంబంధించి యిక్కడ అనేకసార్లు చెప్పడం జరిగింది. ప్రశ్నలకు సమాధానాలు ఏరకంగా వస్తున్నవో తమకు తెలుసు. అదేవిధంగా మంత్రివర్గం యిక్కడ అనేకమైన హామీలను యిస్తూవుంటుంది. అవి ఏవిధంగా అమలు లోనికి వస్తున్నవో కూడ తమకు తెలుసు. ప్రశ్నపంపిన పదిరోజులలోగా

పార్లమెంటులో సమాధానాలు వచ్చేస్తాయి. ఇక్కడమాత్రం 27 రోజులు అయినా సమాధానాలు రావు. కొన్ని సమయాలలో మూడునెలలనుండి ఆరునెలలవరకు సమాధానాలు రానిఘటనలు వున్నాయి. కొన్నికొన్ని ప్రశ్నలు వెంటనే వస్తేనే వాటియొక్క ప్రాముఖ్యముంటుంది. ఆ సమయము దాటిపోతే అవి ఎందుకూ అక్కరకురావు. ప్రజానీకము కొన్నికొన్ని విషయములు తెలుసుకొనడానికి ప్రశ్నలు వుపయోగపడతాయి. వాటి వుపయోగాన్ని గమనించకపోవడం శోచనీయం.

అసలు దీని ఉద్దేశమే మృగ్యమై పోతున్నది. అధ్యక్షా మీరే మంత్రి వర్గానికి అనేక పర్యాయాలు చెప్పారు. "జవాబులు త్వరలో తెప్పించడానికి ప్రయత్నం చేయండి, తెప్పించండి" అని అనేక పర్యాయాలు చెప్పి ఆఖరికి మీరే విసిగిపోయి "జవాబులు ఇవ్వండీ, ఇవ్వకపోండి. ఆ time దాటిన తరువాత ఆ సమాధానాలను బల్లమీద పెడతాను" అని సెలవిచ్చారు. అది చాల సమంజసంగా ఉన్నది. దీనికి మరొకమార్గంలేదు. ఈ విషయం మనకు తెలుసు. మరి మీరు చెప్పిన దానినికూడ పాటించడానికి మంత్రివర్యులు ఎందుకు అశ్రద్ధ చేస్తున్నారో అర్థం కావడంలేదు. వారంతటివారే House లో చేసిన వాగ్దానాలకు విరుద్ధంగా ఎందుకు నడుచుకొంటున్నారో తెలియడంలేదు. సమాధానాలు తెప్పించడానికి ఎందుకు సాధ్యం కావడంలేదో అర్థం కావడంలేదు హైదరాబాదు అసెంబ్లీలో 15 రోజులలో సమాధానాలు తెప్పించేవారు. 15 వ రోజు దాటితే 16 వ రోజున తప్పకుండా సమాధానం వచ్చిపడేది. మరి హైదరాబాదు ప్రభుత్వానికి సాధ్యమైనది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఎందుకు సాధ్యం కాలేదో అనేది అర్థంకాని విషయం. అది మంత్రివర్యులకే అర్థం కావాలికాని ఎవ్వరికీ అర్థంకాదు. మరెవ్వరికీకూడ అర్థమయ్యే అవకాశంలేదు. Departmental Heads ఎందుకు అశ్రద్ధ వహిస్తున్నారు? వారికి శక్తి సామర్థ్యాలు లేవా? లేక ఉద్యోగులకు శక్తిసామర్థ్యాలు లేకనా? అధికారులకు శక్తిసామర్థ్యాలు లేకనా? వారు యీపని చేయలేకనా? వారికి సాధ్యం కాకనా? వారికి శక్తిసామర్థ్యాలు లేకకాదు, వారికి సాధ్యంకాకకాదు. అయితే మరి కారణం ఏమిటి? వారు చేయజాలకపోవడంకాదు. వారిదగ్గర efficiency లేకకాదు. Time లో పనిచేయాలనే ఆకలి వారికి లేకకాదు. అన్నీ ఉండికూడ పని జరగడంలేదు. కారణం వారిలో అంత శ్రద్ధ, పట్టింపు లేదన్నమాట. మన House కు ఇవ్వవలసిన respect వారు ఇవ్వడంలేదన్నమాట. తగిన respect ఇవ్వడానికి మన మంత్రివర్యులే తయారుగా లేనప్పుడు, ఇవ్వనప్పుడు ఇక వారెట్లా ఇస్తారు? మంత్రులు House కు respect ఇస్తే వారుకూడ ఇస్తారు. అందువల్ల ఇకముందైనా సకాలంలో Rules ప్రకారంగా జవాబులు తెప్పించడానికి ప్రయత్నంచేయాలని మీ ద్వారా వారికి మనవిచేస్తున్నాను.

ఇక ఈ House లో మంత్రులు అనేక assurances ఇస్తుంటారు. వాటిలో చాలభాగం అమలులోనికి రావు. 'ఇది చేస్తాము, అది చేస్తాము' అని ఈ House లో చెబుతూఉంటారు. "ఆలోచిస్తాము, పూనుకుంటాము" అంటారు. అయితే ఒక్క విషయంలో కూడ చర్యతీసుకోలేదనికాదు, కొన్ని కొన్ని విషయాలలో చర్యలు తీసుకున్నారు. అందులో ఏమీసందేహంలేదు. కాని చర్యలు తీసుకోబడకుండా అనేక assurances ఉండిపోతున్నాయి. ఎందుకు అల్లా వుండిపోతున్నాయి? దీనికి ఒక సరైన పద్ధతి నవలంబించాలి. దీనికి కేవలం మంత్రుల మీద నేగాక డిపార్టుమెంటుల సెక్రెటరీల మీదకూడ బాధ్యతఉంటుంది. ఇక్కడ మంత్రులిచ్చిన assurances ను సెక్రెటరీలు serious గా తీసుకోవాలి. సెక్రటరీలు ఆ assurances ను note చేసుకొని మంత్రిగారి ముందు పెట్టాలి. వెంటనే తగు నిర్ణయాలు తీసుకోవాలి ఆ decisions ను వాటికి సంబంధించిన డిపార్టుమెంటులకు పంపించాలి. ఈవిధమైన ఏర్పాటు చేసినట్లయితే కొంతవరకు మేలుజరుగుతుంది. తగుచర్యలు కూడ తీసుకోవడం జరుగుతుంది. ఇటువంటి పద్ధతి అమలులో ఉందో లేదో తెలియదు. కాని ఇకముందైనా యీ పద్ధతి నవలంబించినట్లయితే ఇచ్చే assurrnces పై చాలభాగంవరకు చర్యతీసుకోవడం జరుగుతుంది. ఇది సాధ్యమవుతుందని నేను మనవిచేస్తున్నాను. మంత్రివర్యులు యీ విషయాన్ని కూడ దృష్టిలో పెట్టుకోవాలి.

ఇక State Legislature Secratariat విషయం ఉన్నది ఈ సెక్రటేరియట్ పై ఎవరి కంట్రోలు ఉండాలనే విషయం చాలకాలం నుంచి ఆలోచనలో ఉన్నది. ప్రభుత్వ కంట్రోలులో యిది ఉండాలా, లేక స్పీకరు గారి కంట్రోలులో ఉండాలా అనే point ఉన్నది. ఇది ఈ ఒక్క రాష్ట్రానికే సంబంధించిన సమస్య కాదు. పార్లమెంటుకు, భారతదేశంలోని అన్ని రాష్ట్రాలకు కూడ సంబంధించిన విషయం. ఈమధ్య హైదరాబాదులోనే స్పీకర్స్ కాన్ఫరెన్స్ జరిగినప్పుడు యీ విషయమై చర్చ జరగడం, ఒక నిర్ణయం తీసుకోవడం కూడ జరిగింది. ఈ సెక్రటేరియట్ మీద స్పీకరుగారికే control ఉండాలనే నిర్ణయం తీసుకోబడింది, ప్రభుత్వం కంట్రోలు ఉండకూడదన్నారు. ఇది చాల సమంజసమైన నిర్ణయం. ఉద్యోగుల నియామకం విషయంలో Public Service Commission ద్వారా నియామకాలు జరిపితే జరపవచ్చు. ఆ విషయంలో మాకు అభ్యంతరంలేదు. కాని మిగతా అన్ని విషయాలలోను స్పీకరుగారి కంట్రోలే ఉండితీరాలి. ఇది మా కచ్చితమైన అభిప్రాయం. Speakers Conference లో తీసుకొన్న నిర్ణయం చాల సమంజసమైన నిర్ణయమని మా పార్టీ తరఫున మనవిచేస్తున్నాను.

Justice విషయం ఉన్నది. ఆంధ్రప్రదేశ్ లో న్యాయం దొరకడమనేది చాల costly affair అయిపోయింది. బీద ప్రజానీకానికి న్యాయం అందు

బాటులో ఉండే ఏర్పాట్లు జరగాలి. ఇప్పుడు బీద ప్రజలకు న్యాయం అందుబాటులోలేదు. కేవలం ఉన్నత వర్గాలకు, ధనిక వర్గాలకు, డబ్బున్నవారికి మాత్రమే కోర్టులు అందుబాటులో ఉన్నాయి కాని, పేద ప్రజలకు అందుబాటులోలేవు. పేద ప్రజలను అణచివేయాలంటే డబ్బున్నవారు వీరిపై నాలుగు కేసులు పెడితేచాలు. ఈ పేదవారు అంతటితో close. పూర్తిగా అణగిపోతారు. పైకి లేవలేరు మళ్ళా. అందువల్ల న్యాయం జరగడమనేది చాల తక్కువ ఖర్చుతో కూడుకొని ఉండాలి ఇప్పుడు ఆంధ్రలో ఒక పద్ధతి, తెలంగాణాలో మరొక పద్ధతి ఉన్నవి. తెలంగాణాలో తాలూకా కోర్టులకు civil మరియు criminal powers ఉన్నాయి కాని ఆంధ్రలో క్రింది కోర్టులకు సివిలు అధికారాలు లేవు ఆంధ్రలో తాలూకాలలో ఉండే కోర్టులకు సివిలు అధికారాలు లేకపోయేసరికి 3, 4 తాలూకాలకు ఒక Magistrate ఉంటాడు వారికి అధికారాలు ఉంటాయి. ప్రజలంతా దూర ప్రదేశాలనుంచి అక్కడకు పోవడం, రావడం చాల కష్టమైనపని. ఖర్చులవుతాయి. ఇది వ్యయ ప్రయాసలతో కూడుకొన్న విషయం కాబట్టి ఆంధ్రలోకూడ ఇక్కడ ఉన్న రీతిగానే తాలూకాలలోని కోర్టులకు తాలూకాకు సంబంధించినంత వరకు civil powers కూడ ఇస్తే కొంచెం లాభం కలుగుతుంది హరిజనులు మున్నగు పేద జనులకు సరైన న్యాయం లభించేటట్లు చేయాలి. వకీలును engage చేసుకోవాలంటే డబ్బు కావాలి. అట్లా వకీలును engage చేసుకోడానికి తగిన ఏర్పాట్లు ప్రభుత్వం చేస్తేనే న్యాయం జరగడానికి అవకాశం ఉంటుంది. వారి ఖర్చులకు ప్రభుత్వం సహాయం చేయాలి. లేకపోతే న్యాయం జరుగదు. మనం ఎన్ని కోర్టులు పెట్టుకున్నా, పెద్దపెద్ద మాటలు చెప్పుకున్నా గొప్పగొప్ప రిపోర్టులను ప్రకటించుకున్నా...ఏమి చేసినప్పటికీకూడ పేద వారికి ప్రభుత్వం సహాయం చేయకపోతే వారికి సరైన న్యాయం జరగడానికి అవకాశం ఉండదు. ప్రభుత్వం పేద ప్రజలకు ఆర్థికసహాయం చేయడం చాల అవసరం. ప్రభుత్వం యీ విషయం ఇంతవరకు ఆలోచించలేదు. ఇప్పుడైనా ఆలోచించాలి ఆలోచించి తగు ఏర్పాట్లు చేయాలని కోరుతూ, అవకాశం ఇచ్చినందుకు మిమ్ములను అభినందిస్తూ విరమిస్తున్నాను.

*శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు (వడమలపేట) : అధ్యక్షా, మన ఆర్థిక మంత్రిగారు సమర్పించిన ఈ ఆదాయ వ్యయపట్టిక విషయమై సర్వత్రా ఒక తృప్తికరమైన విమర్శన రావడం చాలా అభినందనీయమైన విషయం. మీరూ మేము అందరము కలిసి 1936 వ సంవత్సరంలో ఉమ్మడి మద్రాసురాష్ట్రంలో రాజగోపాలాచారి గారి ఆధ్వర్యాన ఉన్నపుడు ఆ రాష్ట్ర ఆదాయం సుమారు 16, 17 కోట్లు ఉండేది. అపుడు మద్య నిషేధం లేనందున ఆ సంబంధమైన

ఆదాయం కూడా చేరిఉండేది. అంతా చేరి 16 కోట్లు ఉండేది. 13, 14 ఏండ్లు అయినదనుకోండి అప్పటికి ఇప్పటికి చూచుకుంటే—

మిస్టర్ స్పీకర్ : 24 ఏండ్లు అయినది.

శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు : అవును ; 24 ఏండ్లు అయినది, ఇపుడు మన రాష్ట్రం వరకే ఆదాయాన్ని తీసుకు చూచుకున్నా ఆదాయం 90 కోట్ల రూపాయిలైనది. మద్రాసు రాష్ట్ర ఆదాయం కూడా సుమారు 60 కోట్లు అవుతోంది. ఉమ్మడిరాష్ట్రం లెక్కన ఇంచుమించు ఆదాయం 150 కోట్లు పెరిగిందిఅంటే దాని భావం ఏమిటి ? బహుశా మన ప్రజల ఆర్థిక స్థితి పెరిగిందేమో అనుకోవచ్చును. కాని ప్రత్యక్షంగా మనం చూస్తుండేది— ప్రభుత్వ ఆదాయం పెరిగింది కాని ప్రజల ఆదాయం పెరుగలేదు దానికి తగిన అభివృద్ధి గ్రామాదులలో కనబడుటలేదనేవిషయం ప్రత్యక్షంగా కనిపిస్తోంది. ఈ రెండింటికి తారతమ్యంపోవాలంటే గవర్నమెంటువారు ఏమి చేయవలసింది అనేది ముఖ్యమైన విషయం. వికేంద్రీకరణ విధానం ఒకటి ఏర్పడిందికదా, దాని ద్వారా ఇంత ఆదాయం మనకు వస్తుంటే దానికి తగిన అభివృద్ధి మన గ్రామాదులలో కలగడానికి సాధకం అవుతుందనే అభిప్రాయం మనలో ఉంది. పంచాయతీ సమితులు, పరిషత్తులు వీటికిగాను ప్రభుత్వం ఈ బడ్జెటులో ఎంతవరకు కేటాయించారంటే— బడ్జెటు స్పీచ్‌లో ఇచ్చినదానిని బట్టి చూస్తే 298 లక్షలు మాత్రం ఇందులో కనబడుతోంది నిన్న మంత్రిగారు సెలవిస్తూ, ఇందులో 300 లక్షలు మాత్రమే కనబడుచున్నా మిగతా పద్దు లన్నింటిని లెక్కవేసి చూస్తే 12 కోట్ల వరకు సమితులకు పరిషత్తులకు కేటాయించబడిఉన్నదని చెప్పారు. వారికి ఆదాయం పెరుగుతుంది కాబట్టి ఈ 12 కోట్ల రూపాయిల ఆదాయంతో వారికి కావలసిన కార్యక్రమాలు చేయవచ్చునని కూడా వారు చెప్పారు. ఆ వివరాలన్నీ స్పీచ్‌లో లేవనుకోండి. 12 కోట్ల రూపాయిలంటే ఒక్కొక్కజిల్లాకు ముక్కాలు- దాదాపు 70, 80 లక్షలు వస్తాయనుకుంటాను. వికేంద్రీకరణ పద్ధతిలో ఒక్కొక్క బ్లాకుకు 5 సంవత్సరాలకు 12 లక్షలు ఇస్తామని ఏర్పాటు ఉన్నది. ఈ మొత్తం చాలునా చాలదా, ఇంకా పెంచవలెనా అనే విషయంమాత్రం ప్రభుత్వంవారు ప్రత్యేకంగా పరిశీలించాలి. ఈ సమితులు పరిషత్తులు చక్కగా పనిచేయాలంటే వాటి ఆర్థికపరిస్థితి చక్కబడితేనేకాని అది జరుగదనేవిషయం అందరికి తెలిసినవిషయమే. ప్రతి జిల్లాలో వందలకొద్ది గ్రామాదులున్నాయి. మా జిల్లాలో 17 సమితులు ఏర్పడితే ఒక్కొక్క సమితికి ఒక్కొక్క సంవత్సరానికి 2½, 3 లక్షల రూపాయలు ఇవ్వాలంటే ఒక్కొక్క జిల్లాకే సుమారు 30, 40 లక్షల రూపాయలు కావలసి వస్తుంది. ఇదేవిధంగా 20 జిల్లాలమీద ఎంత అవుతుందో లెక్కవేసుకుంటే

ఇపుడు చెప్పిన మొత్తం సరిపోదేమో దానిని ఇంకా వృద్ధిచేయవలసిఉంటుందేమో అనేవిషయం ప్రభుత్వంవారిదృష్టికి తెస్తున్నాను, ప్రస్తుతానికి క్రొత్తపన్నులు ఏమీ వేయడంలేదనే ప్రభుత్వహామీ చాలావరకు సంతృప్తికరమైనది, అభినందించ వలసిన విషయంకూడా ఇందులో ఒకభయం ఉంది. ఏదో సమయంవచ్చినప్పుడు, పరిస్థితులను అనుసరించి దానిని పరిశీలిస్తామని ఒకమాట చెప్పిఉన్నారు ఎపుడు వస్తుందో, ఏమో వచ్చినపుడు చూచుకోవచ్చునుకాని ప్రస్తుతానికి క్రొత్త పన్నులు వేయడంలేదనేవిషయం సంతృప్తికరమైన విషయం. ఈ సంవత్సర మైనా క్రొత్తపన్నుల విషయం ప్రభుత్వం తలపెట్టకుండావుంటే బాగుంటుందని మనవి చేసుకుంటున్నాను ఇదివరకు మనం commercial taxes విషయమై ఒక చట్టం పాస్‌చేసాము. పాసు చేసామెకాని వేరుసెనగ విషయమై దానిని అమలుజరపడానికి సాధ్యంకాకుండా పోతున్నది. ఆ సందర్భంలో మాట్లాడుతూ నేను ఒక విషయం చెప్పిఉన్నాను. రైత్వారీ ప్రదేశాలలో ఎట్లాఉండినా, ఎస్టేట్లలోను జమీందారీలలోను ఉన్నటువంటి భాగాలలో—ముఖ్యంగా మా చిత్తూరుజిల్లాలోని ఎస్టేట్లలో—పైరువారీతీరువ అని ఒక tax ఉండేది ఏ పైరు వేస్తే ఆ పైరుకు తగినతీరువ వేసేవారు దీనివల్ల గ్రామాధికారులు ఒకపైరు వేస్తే మరొక పైరుపేరు వ్రాయడం, రైతులు చెప్పుకుంటే వినకపోవడం—అనేకమైన దురాచారాలకు అక్రమాలకు దారితీస్తూ వచ్చింద. అటువంటిది పోవాలనే ఉద్దేశంతోను జమిందారీలు రద్దుఅయితే ఏ పైరు వేసుకున్నా ఏమి చేసుకొన్నా ఏదో నిర్ధారణఅయిన తీరువభూములకు ఏర్పడుతుందనే సంతోషం తోనే జమీందారీల రద్దుకు మేమందరము సహాయపడ్డాము. దానినే మరొక రూపంగా commercial taxes రూపంలో పెట్టి వేరుశెనగవేస్తే ఇంత, చెరుకు అయితే ఇంత, మామిడితోటలకు ఇంత అని పెట్టడంవల్ల అదే దురాచారం మరల వస్తుందేమో—వచ్చిందికూడా—అని చాలా బాధపడుతున్నాము ఈ పద్ధతిని ఎంతత్వరగా తీసివేస్తే అంతమంచిది. నిన్న దీనిని suspension చేయడం గురించి చెప్పారు. దీనినిగూర్చి మంత్రిగారు వివరించడం చాలా సంతోషం Suspension అంటే ఒక అభిప్రాయం ఉంది. ఈ సంవత్సరం taxes వేసి వసూలు చేయకుండా అట్లేఉంచి ఏ మూడుసంవత్సరాలైన తరువాతనో దానిని దీనిని అంతాకలిపి వసూలుచేస్తారా, లేక taxes వేయకుండా నిలిపి వేస్తారా అనే సందేహం ఒకటిఉంది. దీనిని మంత్రిగారు వివరంచేసి ఈ tax ను మూడు సంవత్సరాలలో వేయము అని చెప్పడం సంతోషించదగిన విషయం. దీనిని బొత్తిగా తీసివేస్తే మంచిదని ప్రభుత్వం వారికి సలహా యిస్తున్నాను. ఈ commercial taxes పద్ధతి అనేక దురాచారాలకు దారితీస్తుందని మనవి చేస్తున్నాను. ఈ సంవత్సరం ఖర్చు పద్దులుచూస్తే అన్నింటిలోను improvement కనబడుతోంది. ముఖ్యంగా, ఎడ్యుకేషన్ విషయంచూస్తే, పోయిన

1956-57 వ సంవత్సరంలో 926 లక్షలు ఖర్చుకాగా రాబోవు సంవత్సరానికి 1525 లక్షల రూపాయలవరకు పెరిగింది. అధ్యక్షా, ఏదేశానికైనా జ్ఞానాభివృద్ధి అనేది చాలా ముఖ్యమైన విషయమని మనమందరము సమ్మతించిన విషయమే. అటువంటిదానికి ఉపయోగించేది ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు, ఇందులో అభివృద్ధి కనబడడం చాలా ముఖ్యమైన విషయం. 900గా ఉన్నది 1,500 అయినదంటే మంచి శాతంప్రకారమే అభివృద్ధి అవుతున్నదని అనుకోవలసిఉంది, ఈ సందర్భంలో కొన్ని ముఖ్యవిషయాలు మనవిచేస్తాను. పటాస్కర్ అవార్డు అమలులోనికివస్తే- ఏప్రిల్ 1 వ తేదీన అమలులోనికి వస్తుంది- మాజిల్లాలో చాలాభాగం మద్రాసు రాష్ట్రానికి వెళ్ళిపోతుంది. ఆభాగంలో హైస్కూల్సు ఇతరస్కూల్సు ఉన్నాయి. అక్కడ తెలుగుపిల్లవాళ్ళు చదువుకుంటున్నారు. పటాస్కర్ అవార్డు అనేది 51-49 శాతముల దృష్ట్యా ఏర్పడినది. విశేషంగా అరవలుఉండేభాగం అటుపోవడంలేదు. 51 కి 49 కి రెండేభేదం. ఆప్రాంతంలో తెలుగు చదువుతుండే బాలబాలికలున్నారు. వచ్చేసంవత్సరం ఆప్రాంతం మద్రాసుకు వెళ్ళినతరువాత ఆపిల్లల చదువుమాట ఏమిటి? వారు తెలుగు మరచిపోయి అరవం నేర్చుకోవాలా? ప్రత్యేకమైన సౌకర్యాలు వారికేమైనా కలుగజేస్తారా? రెండు మూడు సంవత్సరాలైనా, అరవానికి వారు అనుకూలపడేవరకు, అరవం వారు నేర్చుకునేవరకు, అక్కడ ఉండేవారికి తెలుగుభాషే చెప్పవలసిన పద్ధతిని ఏర్పాటుచేస్తారా? దానిని ఆప్రభుత్వం చేయవలసిఉంది. ఆప్రభుత్వం మనప్రభుత్వం సంప్రదించుకుని తీర్మానం చేయవలసిన విషయాలు పటాస్కర్ అవార్డు ప్రకారం అనేకం ఉన్నాయి. ఇది ముఖ్యమైనవిషయం కాబట్టి మనప్రభుత్వం మద్రాసుప్రభుత్వం వారితో సంప్రదించి ఇక్కడనుంచి ఆరాష్ట్రానికివెళ్ళే స్కూల్సులోని తెలుగువారికి ఏవిధమైన అన్యాయం జరుగకుండా వారు తెలుగులో చదువుకునేటట్లు ప్రభుత్వం ప్రయత్నం చేస్తారని నమ్ముతున్నాను. ఆప్రాంతంలోని తెలుగుపిల్లలు చదువుకునే స్కూల్సు మద్రాసు రాష్ట్రానికి వెళ్ళిపోతున్నాయి. వాటికి పరిసరంలోవుంటూ మన రాష్ట్రంలోనే ఉండిపోయే గ్రామాలున్నాయి. ఆగ్రామాల వారు 'మాకు ప్రత్యేకమైన స్కూల్సు ఏర్పాటుచేయండి; అందుకు కావలసినసహాయం చేస్తాము; బిల్డింగులు కట్టిస్తాము; డబ్బు ఇస్తాము' అని అనేకులు ముందుకు వస్తున్నారు. వెంగళరాజుకుప్పం మాప్రాంతంలోనే చేరుతుంది. మిడిల్‌స్కూల్స్ పెట్టుకుంటామని, హైస్కూల్సు పెట్టుకుంటామని ప్రత్యేకమైనస్కూల్సు అక్కడ ఏర్పాటుచేయాలని అర్జీలు పెట్టుకున్నారు. మంత్రిగారికి వాటిని పంపుకున్నాము. వాటిని సానుభూతితో విచారించి వారికి ఆ సౌకర్యం కలుగజేస్తారని ఆశిస్తున్నాను.

ఇంకొకటి education కు సంబంధించిన విషయము. అధ్యక్షా! జ్ఞానాభివృద్ధితోపాటు మన కళలు అభివృద్ధి కావాలనే విషయము ముఖ్యమైన విషయము. గవర్నమెంటువారు—మన గవర్నమెంటేకాదు, సెంట్రలు గవర్నమెంటుకూడా- ఈ సత్యమును గుర్తెరిగి యావద్భారత దేశములో కళలు అభివృద్ధికావాలని అకాడమీలు ఏర్పాటుచేస్తున్నారు. సంగీతనాటకఅకాడమీలు అనీ, లలిత కళల అకాడమీలు అనీ, సాహిత్య అకాడమీలు అనీ సెంటర్‌లో జరుగుతున్నది. ఇక్కడ కూడా ఏర్పాటుచేస్తున్నారు. ఇది చాలా అవసరమైన విషయము. ఇందుకు (సెంట్రల్) ఢిల్లీ గవర్నమెంటువారినే కాకుండా మన రాష్ట్ర గవర్నమెంటువారిని కూడా అభినందించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ఈ కార్యము అకాడమీలవారి మీద మోపిఉన్నారు. అకాడమీలు యిటువంటి కార్యం జరపడానికి చాలవరకు ఎంతో శ్రద్ధతో పనిచేస్తున్నాయి. అయితే అన్నిటికవలె మాకు కూడా ఆర్థిక సహాయము చాలా కావలసినంత దొరకనందువల్ల కావలసిన పనులు చేయడానికి సాధ్యము లేకుండా పోతున్నది. కళలు అభివృద్ధి కావాలంటే ఏమిచేయవలెను అనే విషయము గురించి, కళలు ఎంతవరకు ఉపయుక్తములు, ఎంతవరకు అవసరము అంటే భరతశాస్త్రంలో నుంచి ఒక శ్లోకం మాత్రం తమ అనుమతిమీద చెప్పి మనకే కాదు, దేవతల దగ్గర నుంచి కూడా యిది ముఖ్యమైన విషయముగా ఎంచేవారని తమకు మనవి చేస్తున్నాను భరతశాస్త్రంలో మొట్టమొదట ఒక శ్లోకం ఉంది:

"గ్రామ్యధర్మ ప్రవృత్తేతు లోభ మోహ వశంగతే
ఈర్ష్యా క్రోధాది సమ్మూఢే లోకే సుఖిత దుఃఖితే
మహేంద్ర దేవైః ప్రముఖైః ఉక్తః కిల పితామహః
క్రీడనీయక మిచ్ఛామో దృశ్యం శ్రవ్యంచ యద్భవేత్."

అక్కడ దేవేంద్రుడు వగైరాలు వారందరు బ్రహ్మదగ్గరకుపోయి లోక పరిస్థితి ఎట్లా ఉంది అంటే 'గ్రామ్య ధర్మం' అంటే వైదిక ధర్మం కాకుండా సామాన్యముగా లౌకిక ధర్మంతో ఉంది. అక్కడ లోభ మోహ ఈర్ష్య క్రోధాది అరిషడ్వర్గములతో కూడుకొని ఉంది. సుఖము, దుఃఖము అక్కడ ఉన్నవి. ఇటువంటి వారికి అందరికి క్రీడనీయకమైన ఒక వినోదము (entertainment) కావలసి ఉన్నది. అటువంటి వినోదముగా ఉండాలంటే 'దృశ్యం', 'శ్రవ్యం', చూడదగినది, వినదగినది, అటువంటి క్రీడనీయకమైన ఒక వినోదం లోకానికి అనుగ్రహించ వలసినదిగా బ్రహ్మను ప్రార్థిస్తే ఆయన భరతశాస్త్రాన్ని నేర్పించినట్లు, అందులో సంగీతము సాహిత్యము నాట్యము యివన్నీ కలిగి సామాన్యముగా యిటువంటి లోభ, మోహ, ఈర్ష్య, క్రోధాది సమ్మూఢులమై సుఖ దుఃఖాలతో బాధపడే వారికి

ఒక వినోదం కల్పించడానికి ఇది ఏర్పడిందని ఉంది ఆ పరిస్థితి దేవేంద్రుల వారు దేవతలకే చెప్పినప్పుడు మనకు వేరే ప్రత్యేకించి చెప్పవనిలేదు ఇప్పటికీ ఆ పరిస్థితి ఉంది కాబట్టి గవర్నమెంటు యీ సత్యమును గమనించి అకాడమీలను ఏర్పాటు చేయడం చాలా ముఖ్యమైన విషయము. అయితే అకాడమీలు ఏర్పాటు అయిన తరువాత— మన రాష్ట్రం వరకు నేను చెబుతున్నాను— మన రాష్ట్రంలో సుమారు 600 వరకు యిటువంటి కళలకు ఏర్పడిన సంస్థలు ఉన్నవని అంచనా. అది సరియైన అంచనా కూడా కాదు ఇంకా అంచనా వేస్తే ఎన్ని ఉండునో ! బ్రిటిషు గవర్నమెంటు నుంచి మనదేశం స్వాధీనం అయిన తరువాత కళల అభివృద్ధికి ఏ మారుమూల చూచినా పదిమంది యువకులు కలిసి ఒక సంస్థగా ఏర్పడి సంగీతం, సాహిత్యం అభివృద్ధికి ప్రయత్నం చేయడం జరుగు తున్నది. అకాడమీని గవర్నమెంటు ఏర్పాటుచేసినది అనడంతోనే ప్రతిదినం వందలకొలది అప్లికేషనులు వస్తున్నాయి. మాకు సహాయం చేయండి, సంగీతం చెప్పడానికి పాఠశాలలు పెట్టుకున్నాం అని అనేకమైనవి వస్తున్నాయి. వీటికి అన్నిటికీ సహాయం చేయవలెనంటే గవర్నమెంటువారు చాలా తీవ్రంగా ఆలోచించవలసిన విషయముగా ఉంటుంది ఏదో అకాడమీ పెట్టి కొంత డబ్బు యిచ్చిన దానివల్లనే జరుగదుకదా! కళల అభివృద్ధికోసము కేంద్రప్రభుత్వములో **Ministry for Scientific Research and Cultural Affairs** అని ఒకటి ఉన్నది. వారికి ద్రవ్యంఇచ్చి యావద్భారతదేశంలో కళలు ఏ విధముగా ఉన్నవో చూచి అభివృద్ధిచేయాలని ఆ భాగం వారి అధీనంచేసి ప్రయత్నం చేస్తు న్నారు. అదేవిధముగా అంతస్థాయిలో కాకపోయినా కొంచెం చిన్నస్థాయిలో నైనా మన రాష్ట్రమునకు మంత్రివర్గములో కళలకు ప్రత్యేకమైన స్థానం ఉండవలెను అని నా అభిప్రాయమును యిదివరకు మంత్రివర్గమువారికి అనేక మారులు చెప్పి ఉన్నాను. గవర్నమెంటువారు శ్రద్ధతో దీనిని విచారించి దీని యొక్క సత్యాసత్యములు గమనించి చేస్తారని నేను విశ్వసిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : వారికి నృత్యంకూడా రావాలనా ?

శ్రీ ఆర్. బి రామకృష్ణరాజు : అన్నీ రావాలి. **Music, dance......**

మిస్టర్ స్పీకర్ . అటునుంచా ఇటునుంచా **dance** ?

శ్రీ ఆర్ బి రామకృష్ణరాజు : మీకు ఆక్షేపణ లేకపోతే నేను ఏర్పాటు చేస్తాను. అదీ కాకుండా ప్రత్యేక మంత్రిస్థానము ఏకారణముచేతనైనా చేయ డానికి సాధ్యము కాకపోతే విద్యామంత్రిగారిక్రింద ప్రత్యేకంగా ఒక **depart-ment** ఏర్పాటు చేయవచ్చును. ఆ డిపార్టుమెంటుకి కొంతధనం యిచ్చి అకాడ మీలు ఏవిధముగా పనిచేస్తున్నాయి. వాటికి ఏవిధముగా సహాయము చేయాలి

అనే పర్యవేక్షణ ఇచ్చి ఇంకా కొంచెం వృద్ధిచేస్తే బాగుంటుంది అని నా మనవి. కళలు వృద్ధికావాలంటే, మన రాష్ట్రంలోనే కాదు, యావద్భారత దేశంలోను సినీమాలు విపరీతముగా పెరిగిపోయి ఒక నాటకం వేస్తామంటే నాటకశాల దొరకడంలేదు నాటకములే చెడిపోయాయి. అంతా సినీమాలు అయిపోయాయి ప్రత్యక్షముగా మనుష్యులు వేదిక మీదకు వచ్చి పాటలు పాడి నృత్యముచేసి నటించగా చూచి మనము సంతోషించే భాగ్యము లేకపోయె. అధ్యక్షా, తమ యొక్క పట్టణమైన విజయవాడలోనే లేదని నేను చాలా బాధపడుతున్నాను అక్కడ ఏదైనా నాటకం వేయాలంటే సరియైన నాటకశాల లేదని ఆ ఊరు నుంచి వచ్చినవారే చెబుతున్నారు. కేంద్ర ప్రభుత్వము ముఖ్యపట్టణాలలోనైనా నాటకశాలలు ఏర్పాటుచేయడానికి ప్రయత్నంచేసినట్లు మన గవర్నమెంటు అందుకై 10 లక్షల రూపాయలు కేటాయించి హైదరాబాదులోనే మంచి, చక్కని, అన్ని అంగములు కలిగిన సుస్థిరమైన, మనోజ్ఞమైన నాటకశాల కట్టడానికి నిర్ణయించుకొనడం మెచ్చతగిన విషయము ఈ సందర్భంలో ఒక విషయం మాత్రం ఉన్నది. కేంద్ర ప్రభుత్వమువారి అధీనంలో ఉన్న స్థలం మనకు కావాలని కోరుతున్నట్లును, వారు సమ్మతించవలెనని **negotiations** జరుగుతున్నట్లును వింటున్నాము.

శ్రీ డి. సంజీవయ్య . సమ్మతించినట్లు శ్రీ గోపాలరెడ్డిగారి వద్ద నుంచి నిన్ననే జవాబువచ్చింది.

శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు సమ్మతించినట్లు జవాబు వచ్చిఉంటే చాల సంతోషము. **Plans and estimates** తయారుగా ఉన్నవి కనుక మన గవర్నమెంటువారు త్వరలో దానిని అమలుజరిపించే ప్రయత్నంచేసి బహుశః యీ సంవత్సరంలోనే పూర్తిఅయేటట్లు ప్రయత్నంచేయాలి. ఇంతవరకు మూడు అకాడమీలను అక్కడక్కడ పెట్టుకొంటున్నాం. అట్లాకాకుండా నాటకశాలలు నిర్మించిన చోటనే మూడు అకాడమీలు ఆఫీసులు ఏర్పాటు చేసుకోడానికి కూడా అనువైన స్థలం ఏర్పాటుచేసి యివన్నీ కనీసం ఒకరితో ఒకరు కలిసి మెలసి పనిచేసే అవకాశం కల్పిస్తారని ప్రభుత్వము వారిని ప్రార్థిస్తున్నాను. విద్యుచ్ఛక్తి, రోడ్లను గురించి నిన్న శలవిచ్చారు. విద్యుచ్ఛక్తి, రోడ్లు మన గ్రామముల అభివృద్ధికి చాలా అనుకూలమైనవి. మన గ్రామాదులకు ఏవిధమైన రాకపోకల సౌకర్యములులేని కారణముచేత మనముగాని అధికారులుగాని పోవటానికి కష్టముగా ఉంటున్నది అనేకచోట్ల చూస్తున్నాం. వారు మనుష్యప్రాయులుగా పరిగణించబడక చాలా బాధలకు లోను అవుతున్నారు. వైద్యం విషయంలో చాలా లోపాలు ఉన్నాయి. విద్య, త్రాగునీళ్ళు యిటువంటివి బాగుకావాలంటే రాకపోకలు చాలా ముఖ్యం. తరువాత వ్యవసాయము

వ్యక్తిగతంగా చేయవలెనన్నను సహకార పద్ధతిమీద చేయవలెనన్నను నీరు అవసరము. "నీరే ప్రాణాధారము" ప్రాణానికి నీరు ఎట్లా ఆధారమో వ్యవసాయమునకు కూడా నీరే ఆధారము. నీరు లేకుండా ఏమిచేయడానికి సాధ్యము కాదు. తమవంటి అదృష్టము చేసుకున్నవారి జిల్లాలలో నీరు కొల్లలుకొల్లలుగా వస్తుంది. మాబోటివారి జిల్లాలలో ఎంత తపస్సుచేసినా ఆ భగీరథుడే వచ్చినా కూడా నీరు రాదు. ఆ పరిస్థితులలో మేము ఉన్నాము. అటువంటిచోట్ల ఎక్కడెక్కడైతే బావులనుంచి నీరు తీసుకోడానికి సాధ్యం అవుతుందో అక్కడ ప్రజలు పడే బాధలు వర్ణనాతీతము. రైతులు ఎందుకు అప్పులుపాలు అవుతున్నారనే దానికి నాకు తెలిసినంత వరకు కారణం ఇది : బావులనుంచి నీరు తోడడానికి ఎద్దులను కొనడం, దానికి తెచ్చిన అప్పులు తీర్చలేకపోవడం. దీని వల్ల చాలమంది రైతులు చెడిపోతున్నారు. వారి బాధలు తొలగించడానికి 500 లేక వేయిరూపాయలు పెట్టి నీరుతోడే సౌకర్యాలు కలుగజేస్తే రైతులు బాగుపడతారు. నిన్న మంత్రిగారు మాటలాడుతూ ఎలక్ట్రిసిటీతో కొన్ని కార్యాలు చేస్తున్నామని చెప్పారు. చేస్తున్నారు. చేయడంలేదని చెప్పడానికి లేదు. నామనవి ఒకటే. మేము పోయి మంత్రిగారిని అడుగుకునే అవకాశము లేకుండా, ఎవరోపోయి అడుగగా ఆయనకు కావలసిన వారికి చేశాడు అనే అపవాదు రాకుండా ఒక Master plan తయారు చేయాలి. అన్ని జిల్లాలలో లేకపోయినా ఎక్కడైతే backward areas నీటి వనరులు లేకుండా ఉన్నవో అక్కడైనా ఒక separate department ఏర్పాటుచేసి investigate చేసి plans and estimates సిద్ధముగా పెట్టుకుంటే డబ్బు వచ్చినప్పుడు పనులు చేసుకోవచ్చు. లేకుంటే మనం అడిగి వారి అభిమానం బట్టి మంజూరు అయితే ఎస్టిమేట్సు తయారు కావడానికి రెండు సంవత్సరాలు ఆలస్యం జరుగుతుంది. అటువంటి ఆలస్యమునకు ఆకరము లేకుండా ఒక system గా master plan తయారు చేయించి రోడ్లకుగాని ఎలక్ట్రిసిటీకిగాని ఒక ప్రయత్నంచేసి estimate, plan ready గా పెట్టుకుంటే చాలా బాగుంటుందని నేను మనవిచేస్తున్నాను.

రోడ్లసంగతి వుండనుకోండి. వానినుంచి మనకు వరుంబడి రాదు. ఎలక్ట్రిసిటీ విషయములో వరుంబడి రాదని అనుకోడానికి ఏవిధముగాను అనుమానము వుండవలసిన అవసరము లేదు. ఇప్పుడు 10 పర్సెంటు కిట్టకపోవచ్చు. మా ప్రాంతములో సాతకుంట ఇలాకావుంది. అది అడవుల ప్రాంతము. అక్కడున్నవారంతా చిన్నరైతులే. ఇప్పుడు ఎలక్ట్రిసిటీలైను వేసి 4 ఏళ్ళు లేక 5 ఏళ్ళు పోయినతరువాత చూడండి. ఎంతమంది బయటకు వస్తారో, ఎంత ఆదాయము వస్తుందో చూడండి. ప్రస్తుతము వచ్చే వరుంబడిని దృష్టిలో పెట్టుకొని చూడకూడదు. ఇప్పుడే 10 పర్సెంటు రావాలని గమనించకుండా దీని ప్రసారానికి ప్రయత్నము చేయవలసినదని ప్రార్థిస్తున్నాను.

Corruption గురించి మంత్రిగారు చెప్పారు. చిన్నవారుచేస్తే స్వల్పమైన విషయాలు ఈ corruption వుండడమువల్ల ఎంత గొప్ప ఆఫీసరుఅయినా 'నేను సమీపించగలను, ఆయనవలన నేను పనిచేసుకోగలను' అనే అభిప్రాయము మాలో కలుగుతోంది. మాలోఅంటే ప్రజలలో అన్నమాట. ఎటువంటి గొప్ప అధికారి అయినాసరే, ఎంత పెద్ద న్యాయాధిపతి అయినాసరే 'ఆయన మనవాడేకదా, మనము ఏదోఒకటి చేసుకోవచ్చును' అనే అభిప్రాయము ప్రజలలో కలుగుతోంది. దానికి కారణమేమిటి ? మంత్రుల విషయములో ప్రత్యేకముగా ఒక Tribunal వుండాలని శ్రీ దేశముఖ్ గారు చెపుతున్నారు. అది కూడదని జవహర్ లాల్ నెహ్రూగారు చెపుతున్నారు. దానివిషయములో ఎవ్వరికి ఆక్షేపణ లేదు. ఉద్యోగస్థులమీద దురభిప్రాయము కలగడానికి కారణ మేమిటి ? దానికి కారణము ఈ లంచగొండితనమే. కావున ఒక Tribunal ను కనుక ఏర్పాటు చేసినట్లయితే "మనము తప్పుగా నడిచినట్లయితే మనలను దండించడానికి అక్కడ ఒకసంస్థ ఏర్పడివుంది" అనే అభిప్రాయాన్ని కలిగించ డానికి వీలుగా వుంటుంది. అందుచేత ఒక ప్రత్యేకమైన సంస్థను ఏర్పాటుచేసి, ఉద్యోగస్థులను జాగ్రత్తగా ప్రవర్తించమని బోధిస్తే చాల బాగుంటుంది. ఈ విషయమును ప్రభుత్వమువారు ఆలోచిస్తున్నారని అన్నారు. చాల సంతోషము.

Legislature Secretariat అధికారము తమబోటివారి చేతులలో వుంచడము చాల మంచిదని నేను Legislative Council అధికారస్థానములో వున్నప్పటినుంచి అనుకొంటున్నాను. అలాఅని గవర్నమెంటుతో మనకు సంబంధము లేదని కాదు. ఈ Secretariat లో పనిచేయువారిమీద disciplinary action తీసుకొనడానికి అధికారము స్పీకరుగారి చేతుల్లో వుండాలి. తమ బోటివారి చేతులలోవుంటే మిమ్ములను అనుసరించి వర్తించడానికి బాగుం టుందని నా ఉద్దేశము. మనము ఏదిచేసినా డబ్బు వారివద్దనుంచే కావలసినది. ఇప్పుడు ఏవిధముగా అయితే డిపార్టుమెంటువారు తమక్రిందఉన్న తాబేదార్లను ఏర్పాటు చేసుకొనడము, వారికి కావలసిన సౌకర్యములు ఏర్పాటు చేసు కొనడము, బడ్జెటును తయారుచేసి పంపడము, దానిని గవర్నమెంటు ఆమో దించి పంపించడము జరుగుతున్నదో అదేవిధముగా legislature ను తమ అధికారములో వుంచాలి. తమరే బడ్జెటును నిర్ధారణచేసి పంపించడము జరిగితే బాగుంటుంది. గవర్నమెంటు తమబోటివారినే నమ్మకపోతే ఇంక ఎవరిని నమ్ముతారు ? మీరేమీ దుబారా చేయడానికి ఇక్కడ కూర్చోలేదు. ఎంత అవసరమో అంతే తీర్మానము చేస్తారు. ఆ తీర్మానముచేసే అధికారము మీకు ఇచ్చినందువల్ల గవర్నమెంటువారికి ఏమీ లోపమురాదని నా దృఢనమ్మకము. మిమ్ములను గౌరవిస్తే గవర్నమెంటువారికికూడ గౌరవము అని నా దృఢ

నమ్మకము అతిత్వరలోనే legislature అధికారాన్ని తమకు అప్పగించి, తమద్వారా గవర్నమెంటువారు సహాయంపొంది, కావలసిన కార్యాలు చేసుకొంటారని నేను విశ్వసిస్తున్నాను. సాధారణముగా ఇక్కడ మంత్రులు చెప్పు జవాబులు ఇంగ్లీషులో డిపార్టుమెంటునుంచి వస్తూవుంటాయి. మంత్రులు ఇంగ్లీషులోనే చదవడము, చదివినతరువాత ఎవరోఒకరు లేచి 'అయ్యా తెలుగులో చెప్పమనండి' అనడము, అటుపైన తెలుగులో చెప్పడానికి ప్రయత్నము చేయడము, దానిమూలముగా చాల కాలయాపన అవడము జరుగుతోంది. మొదటినుంచి తెలుగులోచెపితే బాగుంటుందేమోనని తమరు శెలవిస్తున్నారు. శ్రీ కొండా వెంకటరంగారెడ్డిగారు తెలుగులో సమాధానము చెపుతున్నందుకు వారిని ప్రశంసించారు. వారు అలా చెప్పడముకూడ చాల బావుంది. అదేవిధముగా గౌరవమంత్రిగారు చంద్రమౌళిగారుకూడ మీరు చెప్పకనే, ఎవరు చెప్పకనే తెలుగులో సమాధానాలు తెప్పించుకొని చెప్పడము చూస్తూంటే నాకు సంతోషము వేసింది తమయొక్క సూచనలేకుండానే వారు తెలుగులో తెప్పించుకొని చెపుతున్నారనే విషయాన్ని తమదృష్టికి తేవడానికే వారిని నేను అడిగాను తెలుగులో జవాబులు తెచ్చుకొంటారా లేక ఇక్కడనే తర్జుమాచేసి చెపుతారా అని. అడిగితే నాదురదృష్ట వశాత్తు వారు నన్ను తప్పుగా అభిప్రాయపడ్డారు. నామీద కోపము చేసుకొన్నారు. వారు మంచిచేస్తున్నారని ప్రశంసించవలెననే చెప్పాను కాని మరొకటి కాదు వారికి తప్పుగాతోచింది కాబట్టి నాకు వారియందు ఏవిధమైన దురభిప్రాయాలు లేవని బహిరంగముగా చెప్పడానికిగాను తమ అనుజ్ఞతీసుకొని నేను ఇప్పుడు ఈవిషయాన్ని చెపుతున్నాను. ఇంతటితో శెలవు తీసుకొంటున్నాను.

*శ్రీమతి సి. అమ్మన్నరాజా (అత్తిలి): అధ్యక్షా, ఈ సంవత్సరము మనకు గర్వించతగ్గ మూడు విషయాలు జరిగాయి. (1) స్పీకరుగారికి పద్మభూషణ బిరుదురావడము (2) హరిజన సోదరుడు ముఖ్యమంత్రి కావడము (3) ప్రప్రథమముగా ladies నుంచి మంత్రికావడము. ఈమూడింటికి సంతోషించవలసినదే. ముఖ్యముగా స్పీకరుగారికి పద్మభూషణ బిరుదు రావడము అనేది చాల సంతోషమైన విషయము. వారు చాల గొప్పవారు. దేశసేవకులు. ఇది బహుశా గవర్నమెంటు recommendation మీద వారికి ఆబిరుదును ఇచ్చివుంటారు. దానికిగాను గవర్నమెంటునుకూడ అభినందించవలసిన అవసరముంది. నేను ఈరోజున అసెంబ్లీలోని సభ్యులకున్న కొరతలనుగురించి, వాటిని ఏవిధముగా సరిచేసుకోవాలనే దానిగురించి చెప్పాలని అనుకొన్నాను. శ్రీ రామకృష్ణరాజుగారు చెప్పినట్లు స్పీకరుగారు ఆలోచించి మనకు విశాలాంధ్ర వచ్చింది కాబట్టి అన్నిసంగతులు తెలుగులోనే జరగాలని, అలా జరిగి

నట్లయితే సరిగా అందరు తగుపాత్ర తీసుకొనడానికి వీలుగా వుంటుందని అపర్భాటు చేశారు చాల సంతోషముకాని ఒక్కొకసారి మెంబర్లయొక్క గౌరవము కాపాడుకొనే పద్ధతుల్లో అన్నీ జరగడములేదేమోనని విచారము వస్తూవుంటుంది. ఎవరైనాసరే ఒక పొరపాటుచేస్తే దానిని ఒప్పుకొనడములో చాల ఘనతవుంటుంది మన మెంబర్లు వాడేభాష అతిగౌరవముగా వున్నట్లయితే మనఅసెంబ్లీకి గౌరవ ముంటుంది. స్పీకరుయందు మెంబర్లకుగాని, మెంబర్ల యందు స్పీకరుకుగాని గౌరవముంటే మనసభ మొత్తమునకే గౌరముంటుంది. ఒక్కొకసారి discussions లో కాంగ్రెసు పార్టీవారు ప్రతిపక్షమువారిని, ప్రతిపక్షమువారు కాంగ్రెసువారిని కటువైన భాషను ఉపయోగించి అను కొనడము జరుగుతూ వుంటుంది అది మనసభకే పరిమితమై వుండదు ఎంత మందో చూస్తూవుంటారు పేపర్లలో చదువుతూవుంటారు. gallaries నిండా అనేకమందివుండి చూస్తూంటారు! ఏమిటి ఈవిధముగా తెలియనివారిలాగ మాట్లాడుకొంటారని అనుకొంటారు కాబట్టి మనము అలా ప్రవర్తించ కూడదు ఒక్కొకసారి స్పీకరుగారుకూడ...suggestion క్రింద మాత్రమే చెపు తున్నారు Criticism క్రింద కాదు ఎటువంటి గొప్పవ్యక్తులకైనా పొరపాట్లు జరగవచ్చు. ఆ పొరబాట్లను ఒప్పుకొనడమువలనగాని, దిద్దుకొనడమువలనగాని ఘనత హెచ్చుతుందేగాని తగ్గదు అనేకసారులు కొంచెము కష్టమైన విషయాలు జరుగుతూ వుంటాయి ముఖ్యముగా స్త్రీ సభ్యుల విషయములో కొంత restraint తో, కొంత జాగ్రత్తగా వుండవలసిన అవసరముంది.

*Mr. Speaker :* I do not think you refer to any personal matter.

**శ్రీమతి సి. అమ్మన్నరాజా** · పర్సనల్ విషయం కాదు. ఎసంబ్లీలోని విషయమే మాట్లాడుతున్నాను

**మిస్టర్ స్పీకర్ :** అటువంటివి వుంటే స్పీకర్ గారి ఛాంబర్ లో మాట్లాడు దాము. కాని ఇక్కడ discussion కు రావటం ఎలా!

**శ్రీమతి సి. అమ్మనరాజా :** House of Commons లో ఒకసారి స్పీకర్ చిరాకు వల్ల ఒక మెంబరు మనస్సు నొప్పించారు నొప్పించి, ఆ మెంబర్ కోరకుండానే మరువాడు వచ్చి 'నేను చేసింది పొరబాటు. (వారికి night sessions వుంటాయి కనుక) రాత్రి 4 గంటలకు విసుగులో అన్నాను. చాలా విచారకరమైనవిషయం. అందువల్ల unconditional apology చేస్తున్నాను' అని అన్నారు. మనలాంటివారం అక్కడ జరిగిన విషయాలను ఇక్కడ చెప్పు కొంటున్నాం, వారిలో ఘనత హెచ్చింది కాబట్టి—న్యూనతవల్ల కాదు.

At 4 o'clock in the morning - the question was put on 8th March. This is what the Speaker in the House of Commons said :

"*Mr. Speaker :* The Hon. Member is rather impertinent if I may say so. If Hon. Members can be angry, I could be angry too. I have listened for a long time to what I may describe as a great deal of nuisance. I was quite prepared to accept this closure, having heard all that. I have been in this House for a long time. I can understand obstruction and all that sort of thing at 4 o'clock in the morning. I do not mind but I am not going to stand any nonsense all the same. It is not very good for the House of Commons all this nonsense in the small hours of the morning."

On 9th March before the business of the House was taken up, the Speaker said :

"*Mr. Speaker :* Before I call the orders of the day, I should like to make an apology to the Hon. Member for Mid Bedfordshire (Mr. Lennox Boyd), who, I am sorry, is not at present here ; perhaps my remarks will be conveyed to him. Last night—or rather, this morning at about four o'clock—he asked me a question and I said that I thought it was impertinent. I regret exceedingly that I used those words. I should not have done so, and I should like hon. members to convey my apologies to the Hon. Member. We were rather heated and I dare say my temper was getting a bit short, but perhaps at four o'clock in the morning I may be excused.

May I add that I should not like to start to-day with this on my conscience, seeing that it is to-day that I enter into my ninth year as Speaker."

ఎసెంబ్లీ మెంబర్ల క్వార్టర్స్ గురించి నేను ఎన్నోసార్లు చెబుతున్నాను కాని ఏమీ జరగటంలేదు. ప్రత్యేకంగా సెక్రటరిగారు, స్పీకర్ గారు, దానికి సంబంధించిన మంత్రిగారు కలసి ఒక కమిటీగా form అయి ఈ విషయాలను ఆలోచించి కావలసిన మార్పులు చేయవలసివుంది. ఈమధ్య కొత్త క్వార్టర్స్ కట్టారు. అది చాలా బాగుంది. ఏవో కొన్నిలోపాలు ప్రతిదానికీ వుంటాయనుకోండి. కాని కేవలం అన్నీ లోపాలే వుంటే కష్టం. హిమాయత్‌నగర్ లోని క్వార్టర్స్ విషయం తీసికొందాము. దానికి కాంపౌండ్ వాల్ లేదు. ఏదో చిన్న పిట్టగోడ వున్నా అది లేనట్లే లెక్క. ఏదో Police lines మాదిరిగా వరసగా

ఇండ్లు వున్నాయి. దానిలో కొన్ని మార్పులు తీసుకువచ్చి సుఖంగా వుండేవిధంగా చేసుకొంటే చాలా బాగుంటుంది ఆ పిట్టగోడ ఎత్తుచేయించండి. ఇంటికి ఇంటికి మధ్య అడ్డగోడ కట్టించండి ఒక్కొక్కరికి Separate Compound వుంటుంది, ప్రైవసీ వుంటుంది. ఎండాకాలంలో (police lines గా వున్నాయి కాబట్టి వెంటిలేషన్ తక్కువగా వుంటుంది కాబట్టి) బైట కూర్చోటానికి, పడుకోటానికి వీలుఅవుతుంది అని నేను సెక్రటరిగారికి ఇదివరకు చెప్పాను. అదీగాక నల్లులు విపరీతంగా ఉన్నాయని మెంబర్లు కంప్లయింట్స్ చేస్తున్నారు. పక్కలు బైట వేసుకోవాలంటే అది పాసేజ్ అవుతుంది మంచాలు వేసుకొనటానికి వీలులేదు. ఎవరైనా ఎత్తుకుపోతారేమోనని భయం. పైన టెర్రస్ లేదు. ఉన్నా మెట్లు లేవు. కనీసం బట్టలు ఆరవేసుకొనటానికి కూడా వీలులేదు. బ్రహ్మానందరెడ్డిగారు చెప్పారు, 'యింకా చాలా కొత్త ఇండ్లు కట్ట దలచుకొన్నాము. కొత్తవి కట్టగానే ఇవి ఆఫీసర్లకు ఇస్తాము కనుక ఎక్కువ మార్పులు చేయవలసిన అవసరంలేదు' అని. ఎప్పటికి ఆ కొత్తవి వస్తాయో తెలియదు. ఒక వేళ ఆఫీసర్లకు ఇచ్చినా నేను చేసిన సూచనల ప్రకారం మార్పులు చేస్తే వారు సుఖంగా ఉండటానికి వీలుంటుంది కనుక అలా చేయాలి. ఇక, పొద్దునే compound అంతా ఊడుస్తారు. నీళ్ళు చల్లకుండా ఊడ్వటంవల్ల దుమ్ము ఇండ్లలోనికి, వంటింటిలోనికి కూడా వస్తున్నది. నేనీ విషయం అక్కడ ఉన్న staff తో చెప్పాను. నీళ్ల చల్లించి ఊడ్పిస్తే దుమ్ము రావటానికి వీలు లేదు. అందుచేత అలా చేయించాలని కోరుతున్నాను. స్వీపర్సును వేసేటప్పుడు అందరినీ మగవాళ్లనే వేస్తున్నారు. నాకు సెక్రటరీగారు చెప్పారు, అది నిజమో అబద్ధమో నాకు తెలియదు, women ను వేయవద్దని, men ను వేయమని స్పీకరుగారు అన్నారని. Women చాలా బాధపడుతూవుంటారు. వారికి పెద్ద పెద్ద ఉద్యోగాలు ఇవ్వలేకపోయినా కనీసం స్వీపర్సుగా వేస్తే ఏదో బిడ్డలకు భోజనం ఇబ్బందిలేకుండానైనా ఏదో సంపాదించుకొనే అవకాశం కల్పించినట్లు అవుతుంది. అందుచేత ఆడవారినే స్వీపర్సుగా appoint చేస్తే బాగుంటుందని నేను సూచిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : నేను అలా అనలేదు. నాకు తెలియదు.

*Srimathi C. Ammanna Raja* : I am sorry Sir, your Secretary told.

మిస్టర్ స్పీకర్ : నేను అననిదే చెప్పారు.

శ్రీమతి సి. అమ్మన్నరాజా : I am sorry about it. మగవారిని peons గా వేస్తే వారు సైకిళ్ళమీద పోగలరు. ఆ ఉద్యోగాలు స్త్రీలకు ఇవ్వ

టానికి వీలులేదు కనుక స్వీపర్స్‌గా వేస్తే ఒకచోటవుండి పనిచేయటానికి వీలుంటుంది. వారి financial position కొద్ది improve అవుతుంది కనుక ladies ను వేస్తే బాగుంటుంది ఎప్పుడూ beggars వస్తూవుంటారు. Protection లేదు, దొంగతనాలు జరుగుతూ ఉంటాయి అదేసంగతి. నిన్న కూడా ఒక గౌరవ సభ్యుడు చెప్పారు. కాబట్టి గేట్లదగ్గర గూర్ఖాలను పెడితే ఎవరు వస్తున్నారో, ఎవరు పోతున్నారో తెలుస్తుంది. కొంతవరకు protection ఉంటుంది. అందుచేత గేట్లవద్ద గూర్ఖాలను పెట్టి responsibility వారికి అప్పగించితే దొంగతనాలు తక్కువ అవుతాయని నా అభిప్రాయం కొత్తగా వచ్చిన మంత్రులు, కొత్తఉద్దేశాలను దృష్టిలో పెట్టుకొని వారివారి డిపార్టుమెంటులను అభివృద్ధిలోనికి తీసుకురావటానికి ప్రయత్నిస్తున్నారు అది నాకు చాలా సంతోషము. ముఖ్యంగా Health Minister గారు వారి హయాములో small-pox ను ఎరాడికేట్ చేయాలనే ఉద్దేశంతో సిరమ్స్ మన రాష్ట్రంలో దొరకకపోతే ఇతర రాష్ట్రాలనుండైనా తెప్పించి small-pox లేకుండా చేయాలని, డిఫ్తీరియా లేకుండా చేయాలని చెబుతున్నారు. అది చాలా అవసరమని మనవి చేస్తున్నాను. ప్రజలలో కొంతమంది బుద్ధితక్కువతనంవల్ల వాక్సినేషన్ వేయించుకోకుండా పారిపోతూ ఉంటారు. ఎంత తెలివితక్కువతనమో ఆలోచించండి.

మరొక విషయం. స్త్రీలు అనేక సందర్భాలలో confinement time లో Blood Bank నుంచి రక్తం సప్లయికాక చనిపోవుతున్నారు Blood Bank ను గురించి అందరు blood సప్లయి చేయడానికి తీవ్రమైన కృషి చేయాలని అంటున్నాను. వీలుగా ఉంటే, ఇక్కడ మెంబర్లమే చాలామంది ఉన్నాము గనుక, ఆ Blood Bank Director ను ఇక్కడికే పిలిపించి, మెంబర్లనుంచి వారికి వీలు అయినంత blood donation సేకరించేటట్లు చేస్తే చాలా సహాయము జరిగినట్లు అవుతుంది. ఈవిధముగ చేస్తే, ప్రజలలోకూడ ఉత్సాహాము పుట్టించినవార మవుతాము. దేశసేవ అని మనము ఎప్పుడు అంటూ ఉంటున్నాము. నిజముగ దేశసేవ చేయాలి అని అనుకున్నట్లయితే, ఇదిగూడ ఒక విధమైన దేశసేవ అనే అనుకోవాలి ఎప్పుడో స్వాతంత్ర్యము కోసము దేశసేవ చేసి suffer అయినామనికాదు, దేశ సేవలలో ఇదిగూడ ముఖ్యమైన సేవయే గనుక, ఈ Blood Bank విషయములో వారి వారికి తోచినంత blood ఈయడము చాలా ముఖ్యమని నా అభిప్రాయము. Sacrificing everything for self అనే విధముగా, కాకుండా, ఈ విధముగా కొంత blood sacrifice ను కూడ ప్రజలకోసము, ముఖ్యంగా స్త్రీల కోసము ముందుకువచ్చి donate చేస్తారని ఆశిస్తున్నాను. అలాంటి reputation మనము సంఫాదించడము అనేది exemplary గా ఉంటుంది. కాబట్టి ఈ సూచన అంగీకరిస్తారని ఆశిస్తున్నాను.

తరువాత **adulteration of foodstuffs** విషయమును గురించి నేను ముఖ్యముగ చెప్పవలసి ఉన్నది. ఈ రోజులలో ప్రతివారు వ్యాపారము అని చెప్పి అధిక లాభములు సంపాదించటానికి **foodstuffs** లో అనగా నూనె, నెయ్యి, వెన్న అనేవే కాకుండా ఈనాడు అమ్మకానికి వచ్చే ప్రతి వస్తువులనుకూడ **adulterate** చేసి అమ్ముతున్నారు. ఉదాహరణకు బియ్యము తీసుకోండి, క్రొత్తవి పాతవి కలుపుతున్నారు, నూనెలో అనేక రకములైన నూనెలు, నెయ్యిలో నూనె, వెన్నలో మైదా, ఈ విధముగ వాటికి సరి పోయేది, కనుక్కోటానికి వీలులేనివిధముగ కలిపి అమ్ముతున్నారు. పాలు అయినా అంతే. ఈ రోజులలో **adulterate** చేయని వస్తువే రావడము లేదు. అవి కొన్నవారు జబ్బుపడుతున్నారు ఆ జబ్బులు కుదరటానికి హాస్పిటల్ చుట్టూ తిరగాలి. కాబట్టి ఈ **adulteration** వల్ల ఎన్నో విధములైన జబ్బులు వస్తున్నవి గనుక దీనిని ఆపటానికి ప్రభుత్వము ఎక్కువ శ్రద్ధ వహించాలి ఈ **adulterations** జరగకుండా ప్రభుత్వము ప్రత్యేకంగా సిబ్బందిని వేసి, **adulteration** చేసినవారికి ఎక్కువగ **severe punishment** ఇస్తే, తక్కినవారికి కూడ పాఠముగఉంటుంది. సరే, **corruption** అన్నారు అది ఉంటూనేఉన్నది. **Officers corruption** కు లోబడి వాళ్లను వదలివేస్తే, సరే దానికి **punish** చేయవచ్చు, అది వదలివేయండి. తరువాత సంగతి. ముందు ఈ **adulteration** ను మాన్పించటానికి ప్రభుత్వము వెంటనే తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నాను.

తరువాత విద్యాశాఖకు సంబంధించిన విషయము ఒకటి ఉన్నది. ఈ రోజులలో **Hindi** ని **compulsory** చేశారు. సరే, తెలంగాణాలో చాలా మందికి హిందీ వచ్చిఉన్నది గనుక పరవాలేదు. కాని ఆంధ్ర ప్రాంతములో ఉన్నవారికి హిందీ వెంటనే రావాలంటే నేర్చుకోలేరు. 15% మార్కులు వస్తే ప్యాసుచేస్తామని అంటున్నారు. ఆంధ్ర ప్రాంతములోనివారికి 15% చాలు నన్నారు. ఇక్కడ 35% పెట్టారు. ఆంధ్రులు ఇక్కడ హైదరాబాదుకు వచ్చిన వారు చాలామంది ఉన్నారు. అలాంటివారు యింత ఎక్కువ **percentage of marks** సంపాదించాలంటే చాలా కష్టము, అలాంటివారికి ఈ రూలు **apply** చేస్తామంటే, ఇది చాలా అన్యాయముగ ఉంటుంది. వారు హిందీ నేర్చుకోటానికి కష్టపడుతున్నారు, అందువల్ల అలాంటి వారికి ఆంధ్రలో ఉన్న రూలును **extend** చేయకపోతే, వారు 35% సంపాదించలేరు. ఇది అలాంటి వారికి చాలా **hardship** గా ఉన్నది. కాబట్టి ఆ రూలును యిక్కడికి **extend** చేస్తే వారికి యిబ్బందిని తొలగించినట్లు అవుతుంది. ఈ సూచనను గురించి ఆలోచించవలసిందిగా ప్రభుత్వమును కోరుతున్నాను.

గ్రామాలన్నీ చాలామట్టుకు పూర్వము ఎట్లా ఉన్నవో యిప్పుడుకూడ అట్లాగే వెనుకబడిఉన్నవి గనుక, వాటిని అభివృద్ధి చేయాలని చెబుతున్నాము. గ్రామాలలో వసతులులేక చాలమంది పట్టణములకు వచ్చి, ఇళ్లు కట్టుకొని నివసిస్తున్నారు. వారు పట్టణములకు వచ్చి business పెట్టుకోవడమో, మరే విధముగానో జీవిస్తున్నారు. గ్రామాలకు పోవటానికి మంచినీటిసప్లయి లేకనో, సరైన రోడ్లు లేకనో, అధికార్లను అక్కడికి వేస్తే వారు పోవడములేదు. ఈ సంగతి మనము సాధారణముగ చూస్తున్నాము. మనకు స్వరాజ్యము వచ్చి సుమారు 13 సంవత్సరములు అయినను, గ్రామాలలో protected water supply లేక, రోడ్లు లేక, ఆదేవిధముగ ఉంచడము అనేది శోచనీయముగ నున్నది. దానికి కారణము "It is an irony of fate" అనే చెప్పగలను కొన్ని గ్రామాలలో వానాకాలములో చుట్టూ నీళ్లు ఉంటాయి. కాని వేసవి కాలము వచ్చేసరికి ఒక్క చుక్క కూడ నీరు ఉండదు. మంచినీరు త్రాగాలంటే ఎక్కడికో పోయి తెచ్చుకోవాలి. దూరము పోయి తెచ్చుకోలేనివారు అక్కడ ఉన్న మురికినీటినే త్రాగుతూఉంటారు ఇప్పుడు మనకు జిల్లా పరిషత్తులు, సమితులు ఏర్పాటుఅవుతున్నవి. ఈ protected water supply వారిద్వారా గ్రామములకు అందించే ఏర్పాటు చేయాలని అంటున్నాను కొన్నికొన్ని towns లోనే వేసవికాలములో నీరు ఉండడములేదు ఇక్కడ హైదరాబాదులో 24 గంటలు నీరు సప్లయి అవుతున్నది విజయవాడలో, రాజమండ్రిలో వేసవికాలములో ఏ రెండుమూడు గంటలో సప్లయిఅవుతుంది. ఏలూరులో బొత్తుగా నీరు ఉండదు. సప్లయి లేదు. కాబట్టి బాగా నీరు అందే చోట్లు అటుఉంచి, నీరు దొరకని చోట్లలో protected water supply చేయిస్తే మంచిది ప్రభుత్వము తగుచర్య తీసుకోవాలని అంటున్నాను. తరువాత డిపార్టుమెంట్లలో promotion యిచ్చే విషయములో చాలా అన్యాయములు జరుగుతున్నట్లు తెలిసింది. కొన్ని కేసులలో వారికి confidential sheet సరిగాలేదని ఇవ్వడములేదు. కాని influence లేనివారికి, కారణములు వేరే ఉన్నా, ఈ confidential sheet బాగాలేదని వంకపెట్టి యివ్వక పోవడము అన్యాయము వారికి నిజముగ ప్రమోషను దొరికే సందర్భాలు ఉన్నప్పటికినీ, ఏదో విధముగ వారిని overlook చేసి promotions యివ్వక పోవడము న్యాయముకాదు ఒకొక్కక్క ఆఫీసరు తన subordinate మీద prejudice అయి ఉండవచ్చు. ఆ కారణముచేత ఆ subordinate ను overlook చేసి promotion యివ్వకపోవడము, అతని జీవితమును ruin చేసినట్లే అవుతుంది గనుక, పై అధికార్లు అయినా దీని నిజానిజములు గ్రహించి న్యాయము కలుగజేయటానికి check ఉండాలని అంటున్నాము. తగిన కారణములు ఉండాలని అంటున్నాను. తగిన కారణములు లేకుండా, prejudice

అయినంతమాత్రాన promotion ఇవ్వకపోవడము సరికాదు. అతనికి promotion విషయములో overlook ఎందుకు చేశారు అనేది పై అధికార్లు ముందు satisfy కావాలి They must first of all satisfy themselves. Condemn చేయతగినంత కారణములు ఉంటే తప్ప, prejudice అనేది దృష్టిలో పెట్టుకోకుండా, వాళ్ళకు న్యాయముగ promotion రావలసి ఉంటే, ఇచ్చితీరాలని నా అభిప్రాయము. కొంత మంది అమాయకులు, influence లేనివారు, పైన backing తక్కువగ ఉన్నవారు కూడ ఉంటారు. వాళ్ళను కూడ సరిగా చూడవలెనని అంటున్నాను. ఏదో కంటెయే చేను మేసిన విధముగ చేయకూడదు. వాళ్ళమీద prejudice అయి వాళ్ళకు promotion యివ్వక పోతే, యిక వాళ్లు పోయి ఎవరితో చెప్పుకోవాలి ? కాబట్టి ఆఫీసర్సులో అలాంటివి allow చేస్తే, చాలా frustration ఉంటుంది గనుక అలాంటివి జరగకుండా చూడమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. పేదవారైనా, influence లేనివారికి కూడ promotions విషయములో న్యాయము జరుగుతుంది, అన్యాయముగ overlook చేయరు అనే పేరు ఈ ప్రభుత్వము సంపాదిస్తే, ఇక అంతకంటె ఏమి కావాలి అని అంటున్నాను.

తరువాత మరొక ముఖ్యమైన విషయము ఉన్నది. ప్రభుత్వము ఎన్నో కమిటీలు వేస్తున్నది. Business Advisory Committee అని, అలాంటివి ఉంటున్నవి. ఈ కమిటీలలో స్త్రీలు లేనటువంటివి చాలా ఉన్నవి. కాబట్టి స్త్రీలకు కూడ ప్రతి కమిటీలోను ప్రాతినిధ్యము ఇవ్వాలని అంటున్నాను సరే elections విషయములో అటుంచండి. అట్లాకాకుండా స్పీకర్స్ నామినేషనో, ప్రభుత్వము నామినేషనో, ఏది అయినను ప్రతి కమిటీలోను lady members లేకుండా ఉండకూడదు అని చెబుతూ ఇంతటితో విరమిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : మొన్న ఒక question విషయములో cocks ను గురించి జవాబులు చెప్పేటప్పుడు మెంబర్లు చేసిన remarks ను, proceedings లో నుంచి expunge చేయమని ఆర్డరుఇచ్చాను అందులో ఏదో desi-cocks అని, అలాంటివి వచ్చినవి. అందువల్ల అవి తీసివేయమని ఉత్తరువుచేశాను.

అసలు ఇలాంటి విషయములతో నాకు సంబంధములేదు. నాకు అధికారము లేనివాటి విషయములో నేను interfere కాను. తరువాత ఎసెంబ్లీ యొక్క భవనము విషయములోనే నేను అడగను. అడిగితే, అది నా self-respect కు లోపము. Appointments విషయము నాది కాదు. అవి అన్నీ ప్రభుత్వానివి. M.L.A. quarters కు improvements అవి అన్నీ G. A. D. వారిది. Deputation పోవడం, ప్రభుత్వాన్ని అడగడము. ఆ పని నేను చేయను.

*శ్రీ బి రామకృష్ణారెడ్డి (కావలి) అధ్యక్షా, ఇక్కడ మన legislature ను గురించి మీ దృష్టికి తేవలసినది ఒక్క విషయముఉన్నది. ప్రభుత్వ కార్యకలాపములను గురించి మనము ఈ legislature కు వచ్చి ఇక్కడ చర్చిస్తున్నాము కాని కొన్ని విషయములలో చూస్తే, అసలు ప్రజాస్వామ్యము అనేది ఉన్నదా అనే అనుమానము కనబడుతున్నది ఏదో ఇక్కడ legislature కు వస్తూన్నాము. D. A 16 రూపాయలు తీసుకుంటున్నాము T. A లు తీసుకుంటున్నాము. అంతవరకే కనబడుతున్నది కాని, కొన్నికొన్ని వాస్తవమైన విషయములే ప్రతిపక్షము ద్వారా వస్తే, వాటిని గురించి ప్రభుత్వము నిర్లక్ష్యము చేయడముగ కనబడుతున్నది ఇది అంతయు చూస్తూంటే, మాకు చాలా నిరుత్సాహకరముగ నున్నది. ప్రతిపక్షమువారు గాని, మరేపక్షమువారైనా, opposition side ఉన్నవారు ఏ నిజమైన విషయము ప్రభుత్వము దృష్టికి తెచ్చినను, అందుకుగురించి నిర్లక్ష్యభావముచూపక, అందులోని నిజానిజములు ఆలోచించవలసిన బాధ్యత ప్రభుత్వము పైన ఉన్నదనుకుంటాను ప్రభుత్వము ప్రతిపక్షసభ్యులు చేస్తున్న విమర్శలు, సూచనల యందు నిర్లక్ష్యభావము చూపించి, మాకు మెజారిటీ ఉన్నది, మమ్ములను వీరు ఏమి చేయగలరు? అనే భావము ప్రభుత్వానికి ఉండడము చాలా పొరబాటు, తప్పు అనికూడ అంటున్నాను. ఈ విధముగ ప్రభుత్వము అనుసరించడము చాలా దుర్మార్గమనే చెప్పవలసివస్తున్నది.

మిస్టర్ స్పీకర్ : దుర్మార్గము అనేటంత పెద్దమాట ఎందుకు లెండి? ఏదో సామాన్యపు మాట ఉపయోగించండి.

శ్రీ బి రామకృష్ణారెడ్డి : అంత దుర్మార్గముగ అవలంబిస్తున్నారు గనుకనే నేను ఆ మాటను వాడవలసివచ్చింది అందువల్ల నేను ఈ విషయాలు మీ దృష్టికి తెచ్చాను. అది తప్పుఅని అంటే, సరే ఊరకుంటాను.

మిస్టర్ స్పీకర్ : తప్పు అని అంటే చాలులెండి

శ్రీ బి. రామకృష్ణారెడ్డి : మనకు రాజ్యం వచ్చి సుమారు పదేళ్లుఅయింది. మన ప్రభుత్వం వచ్చికూడా అంతే అయిందనుకోండి. కాని ఇప్పుడు సామాన్య ప్రజానీకం యొక్క స్థితి ఏ విధంగా ఉందని ఆలోచిస్తే ప్రతిసామాన్యుని యొక్క స్థితి మొట్టమొదట ఏవిధంగా ఉన్నదో ఇప్పుడు కూడా అదేవిధంగా ఉన్నది. వరుంబడి పెంచుకోనేపరిస్థితి కన్పడుతున్నదే గాని మరేమీ లేదు. ఎంతసేపటికి వరుంబడి, ఖర్చు ఈ రెండే కనిపిస్తున్నది. సామాన్యుడికి ఏమైనా మేలుచేశామా అని ఆలోచిస్తే అటువంటిది ఏమీ కన్పడడంలేదు, ఏ గ్రామానికి పోయి అక్కడి పరిస్థితి చూచినప్పటికినీ, మొట్టమొదట ఏవిధంగా

ఉన్నదో, ఇప్పుడు కూడా అట్లాగే ఉన్నది Plans మీద plans వేస్తున్నాము, Taxation కూడా విశేషంగా పెరిగిపోయింది కాని మన రైతాంగము యొక్క స్థితిమాత్రం కేవలం నిరుత్సాహంగా ఉంటున్నదని చెప్పవలసియున్నది. పుట్టిధాన్యం ధర 320/- రూపాయలు ఆ ప్రకారంగా ఉన్నప్పటికినీ కూడా రైతులేమీ సుఖంగా లేరు. వాళ్ల వ్యవసాయానికి కావలసిన పనిముట్లు వగైరాలు అన్నీ కూడా black market లో కొనవలసిన పరిస్థితి ఏర్పడింది రైతాంగానికి చాలా ముఖ్యమైనటువంటి పనులు నెరవేరుస్తున్నామని అంటున్నారే గాని. ప్రధానమైన పనులు ఏమీ చేసినట్లు కన్పడడంలేదు కాకపోతే, పన్ను మాత్రం రెండింతలు, మూడింతలు పెరిగింది. మరి వారి స్థితి ఏమిటి అని విచారించేటటువంటి పరిస్థితి ఏమీ కన్పడడంలేదు కూలివాళ్ల స్థితికూడా అట్లాగే ఉన్నది వాళ్లకు ఈనాడు 1½ రూపాయి, 2 రూపాయలు ఇస్తున్నప్పటికినీ, అది వారికి ఏమిటికీ చాలదు. పుట్టి ఒకటింటికి 80 రూపాయలు ఉన్నప్పుడే నిజంగా కొంత బాగున్నాము గాని ఈనాడు మా పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉన్నదని అంటున్నారు మనం ఈరోజు స్వరాజ్యం వచ్చిందని అనుకొంటూ ఈ Legislatureలో వచ్చి, ఇదిగో మేము అది చేస్తున్నాము, ఇది చేస్తున్నాము, ఈ ప్రణాళికలు ఏర్పాటుచేస్తున్నాము అంటే అందులో ఏమీ నిజం కన్పడడం లేదు, రైతులకు ఏమీ మేలు జరగడంలేదు

అంతేకాకుండా corruption ఒకప్రక్క లెక్క లేకుండా పెరిగిపోయింది. ముందు రాజ్యంలోనే corruption చాలా తక్కువ అనిపిస్తుంది ఈనాడు corruption అనేది ఒక చెల్లాటంగా కనిపిస్తున్నది. ఏ ఆఫీసుకు పోయినా, పలానిది ఇక్కడ ఉన్నదని చెప్పడం కూడా డబ్బు పెడితేనే గాని సాధ్యంకాదు. తాశీల్దార్లు, కలెక్టర్లు మొదలుకొని అందరూ లంచాలు మరిగారు. ముందు సామాన్యంగా ఒక ఆఫీసులో ఉండేవాడు ఏదో రెండు రూపాయలు తీసుకొని పనులు నెరవేరుస్తూ ఉండేవాడు. ఇప్పుడు అదికాదు. ప్రతి stage లోను, ప్రతి ఉద్యోగస్తుడు, ప్రతి ఆఫీసరు లంచము కావాలంటాడు. ప్రజాస్వామ్యంలో ఇదంతా వాడికొరకేనా అనిపిస్తుంది. ఈ ప్రజాస్వామ్యం నిజంగా సామాన్యుడికి ఏమైనా సహాయంచేసిందా అని చూస్తే, ఇంతవరకు ఏమి కన్పడడంలేదు. Corruption లేకుండాచేయడానికి మేము ఏదేదో చేస్తున్నామని, ఏవేవో schemes వేస్తున్నామని అంటున్నామే గాని, ఏదికూడా practical గా జరిగినట్లు కన్పడడంలేదు.

(*Smt. T. Lakshmikanthamma in the Chair*)

Plans వేస్తున్నాము, plans కొరకు డబ్బు allot చేస్తున్నాము గాని, ఆ plans కొరకు వేసిన డబ్బు చాలావరకు ఈర్ధకంగా corruption క్రింద

పోతున్నది. ఈ విధంగా జరిగితే, plans మీద plans పెరగవచ్చునే గాని, సామాన్యుని యొక్క స్థితి బాగుపడడానికి అవకాశ ముండదు ముఖ్యంగా సామాన్య ప్రజలయొక్క స్థితి ఏమిటి, వారు ఏ విధంగా ఉన్నారు అనేది ప్రభుత్వము తెలుసుకోవలెను. మేము ప్రభుత్వములో కూర్చొని పరిపాలన చేస్తున్నాము, ఇది మా రాజ్యం, మాకు majority ఉన్నదని ఇతరులు చెప్పే విషయాలు నిర్లక్ష్యం చేస్తేమటుకు, దేశం గాని, ప్రజలు గాని బాగుపడడానికి ఏ మాత్రం వీలులేదు. ప్రభుత్వములో ఎవరు ఉన్నాకూడా, పరిపాలనలో ప్రతి వాడికి, ప్రతి పార్టీకి కూడా న్యాయము కలుగజేయవలసి యున్నది. ఆ విధంగా అందరికీ న్యాయంగా నడుచుకోకపోతే, ఈ Legislature, ప్రభుత్వము, ఈ రాజ్యం నిజంగా పార్టీకొరకే ఉన్నదా అనిపిస్తుంది గాని సామాన్యుడికొరకని కన్పించదు. ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితిలో, నేను ఈ నాడు ఈ Legislature లో ఉన్నప్పటికినీ, నా ప్రదేశానికి నేనేమైనా పని నెరవేర్చానా అని ప్రశ్న వేసుకొంటే, అటువంటిదేమీ నాకు కనుపించడంలేదు. ఇక్కడ Legislature కు వచ్చి 150 రూపాయలు, ఇంకా allowances తీసుకోవడమే గాని, నిజంగా మా ప్రాంతానికి ఒక నిజమైన పని నెరవేర్చానా అంటే అటువంటిది బొత్తిగా కన్పడడంలేదు. ఈ Legislature, ఈ వ్యవహారమంతా పార్టీకొరకే ఉన్నదా అనిపిస్తుంది. Legislature లో ప్రతికూలమైనటువంటివాళ్లు ఉన్నారు అనుకోండి కాని వాళ్లు చెప్పేది కొంతవరకైనా గుర్తించి, వారు చెప్పేది న్యాయంగాఉంటే, అది నెరవేరుస్తామనేటటువంటిది మాత్రం లేదు. ఇదంతా చూచి నేను ఈ Legislature కు resignation ఇస్తామా అనికూడా అనిపిస్తుంది. ఇక్కడ కూర్చొని ఏమీ నెరవేర్చలేనప్పుడు, ఇక్కడఉండికూడా ఏమిప్రయోజనమో అర్థంకావడంలేదు. ఇక్కడికివచ్చి, ఏదో చర్చించడం మాత్రమే జరుగుతున్నదిగాని, గ్రామాలలో ఉన్న ప్రజలకు ఒక ఉపయోగకరమైనపనికూడా నిజంగా సాధించినట్లు నాకేమీ కన్పడడంలేదు. ఇటువంటిపరిస్థితిలో మనకు స్వరాజ్యం ఏర్పడింది, రామరాజ్యం వచ్చిందని అంటే అది కలలోనిమాటే గాని నిజంగా అటువంటిది ఏర్పడలేదని చెప్పవలసియుంటుంది. డబ్బు పెంపకం జరుగుతున్నదే గాని ఆ డబ్బును ప్రతి గ్రామంయొక్క సౌకర్యంకొరకు ఖర్చుపెట్టడంలేదు. ఏదో ఇది pass చేశాము, అది pass చేశాము, ఈ పరిశ్రమలు పెట్టాము అనేటటువంటిదే గాని ప్రతి జిల్లాకు, ప్రతి తాలూకాకు కొద్దిపాటైనా relief కలిగించినట్లు కన్పడడంలేదు. అటువంటప్పుడు మనం ఇక్కడకూర్చొని చేసిందేమో నాకు అర్థంకావడంలేదు. పంచాయితీ రాజ్యం ఉండాలనుకొంటున్నప్పుడు వాటికొరకు డబ్బు కొంత ఎక్కువగా ఇచ్చి ఇదిగో దీనితో ఈ పనులు నెరవేర్చుకోండి అని చెప్పితే బాగుంటుంది. ఆ విధంగా ఒక పదికోట్ల రూపాయలు పోతేపోయిందని, గ్రామాలన్నింటికీ ఖర్చుపెట్టి, నిజమైనటువంటి స్వరాజ్యం నెలకొల్పడం అనేటటు

వంటిది మొట్టమొదట వేయవలసియున్నది. కాని దాన్నిగురించి బొత్తిగా ఆలోచించడంలేదు ఇప్పుడేదో పరిషత్తులని, బ్లాకులని ఏర్పాటుచేశామని అంటున్నారుగాని అటువంటివి ఏమిచేసినా కూడా గ్రామాల యొక్క పరిస్థితి అట్లే ఉన్నదనే విషయము ప్రభుత్వము గుర్తించుకొనవలెను. ముఖ్యంగా corruption తొలగించవలెను. ఇప్పుడు ఉన్న స్థితే గనుక ఇకముందు కూడా ఉన్నట్లయితే, 2, 3 ఏళ్ళకు గాని, లేక వచ్చే elections కు గాని మన పరిస్థితి పాకిస్తాన్ స్థితి మాదిరి ఏర్పడుతుందనే విషయంమాత్రం ప్రభుత్వం గుర్తించుకోవలెనని చెప్పుతున్నాను ఈ విధంగానే ఉన్నట్లయితే మన పరిపాలన, మన రాజ్యం అంతా కూడా అరాజకమయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. కనుక ఏదో majority తో ఉన్నాము అని నిరంకుశంగా పరిపాలిస్తే సరిపోదు. ప్రజల స్థితిగతులు తెలుసుకొని పరిపాలన చేయవలెననే విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకొనివస్తున్నాను.

ఇదంతా ఏదో చెబుతున్నానని అనుకోవద్దు. నేడు గ్రామాల స్థితి అట్లా ఉన్నది. మినిస్టర్సు అక్కడకు వెళ్ళినప్పుడు పూలమాలలు వేసి ఆహ్వానిస్తారు, అది చూచి అక్కడ అంతా బాగున్నదని అనుకోకూడదు. అక్కడ పరిస్థితి చాల worst గా ఉన్నది. గ్రామ ప్రజల స్థాయి పెరగలేదు. ప్రజలలో ఆందోళన స్థితి ఉన్నది. అది ప్రభుత్వము గుర్తించాలి. ఇక్కడ తమ పార్టీ బలపడుతోందని అనుకొని లాభంలేదు. గ్రామముల స్థితి తెలుసుకోవాలి గాని ఇక్కడ లెజిస్లేచరులో వచ్చిన మెజారిటీ చూసుకొంటూ కూర్చోనకూడదు. ఇదంతా ఎలెక్షన్సుకు, పార్టీలకు సంబంధించినది. పరిస్థితి ఎట్లా మారుతూ ఉంటుందో తెలియదు. అక్కడ గ్రామములలోని పరిస్థితి మాత్రం ఎట్లా బాగుపరుస్తాము అనేది తెలుసుకొని వారి అభివృద్ధికి ప్రయత్నంచేయాలని మనవిచేస్తున్నాను. గ్రామాల స్థాయి పెరిగితేనే గాని లాభము లేదు. ప్రస్తుతానికి ఇందులో కొత్త పన్నులు గురించి ఏమీ లేకపోయినా, వెనక వేసిన పన్నుల గురించి ఎంతో హృదయ ఆవేదనచెందుతున్నారు. రైతులు అంటున్నారు—"వెనకటి తెల్లవారి ప్రభుత్వమే బాగున్నది. ఈ ప్రభుత్వం ఎప్పుడూ 'పన్నులు' 'పన్నులు' అంటారు. ఏమి పన్నులు ? ఏమి పనులు చేస్తున్నారు ? లెజిస్లేచరుకు పోతున్నామని అంటారు, అక్కడ ఏమిచేస్తున్నారు ?" అని వారు అడుగుతున్నారు. చాల నిర్జీవ స్థితిలో, నిస్సారస్థితిలో ఉన్నారు. అందువల్ల గ్రామాలస్థాయిని పెంచుటకు ప్రభుత్వము ప్రయత్నించవలెనని కోరుతూ విరమిస్తున్నాను.

***Sri Gopal Rao Ekbote (High Court) :** Madam Chairman, I have had the privilege of hearing the discussions for the last few days. One or two topics which figured prominently this year relate to General Admini-

stration. We talked, and some times I have a feeling that we talked too much about corruption, without actually realising the causes which give rise to this problem of corruption. Even when the Hyderabad Government was there, they had appointed a Committee to investigate into the causes of corruption. That Commission went into the whole matter and produced a very valuable document. The Government also took several steps, but nobody can claim that as a result of the Commission, the corruption was completely eliminated. As far as the question of corruption is concerned, it has to be tackled on several fronts. Some times, I feel that too much of attack on administration has its own detrimental effects on the administration. Unfortunately, those who are in the administration to-day cannot, in the circumstances in which they are placed, tell us what they feel about the external elements, but let us not be under the impression that the administration has no story to tell. We have, therefore, to take an objective view not only with regard to corruption, but also with regard to efficiency and economy in administration. These three matters are connected with each other so much that it would be impossible to tackle the problem in an isolated manner - either the problem of corruption or efficiency or economy. I would therefore plead with the House that instead of discussing this question of corruption in an isolated manner we may approach the question in an objective manner without affecting in general the morale of our administration. For the last 12 years, we have been watching that practically in all the states and even in the Centre there has been very virulent attacks, some times justified and many times unjustified which has to a great extent, in my view, brought down the morale of our administration. In fact, instead of removing the corruption, we have added many problems by our unreasonably virulent attacks on the Administration as a whole. If individual cases are there and reported to the Government, I have yet to come across a case where Government has not taken any action. If such cases are there and can be easily detected and brought to the notice of the Government, Government has to take action in such individual matters, but to talk broadly of corruption and bring under fire the entire administrative machinery only results in bringing down their morale which is

absolutely necessary to carry on the Government After all, the Ministers, M.L.A.s and Public Servants are the three essential partners in this eternal art governance and my own view is if these three partners confine their own activities within the limited and legitimate spheres of their own there is very little opportunity for any friction. If we point out the defects, the Administration alleges that some times the decision follows a different course because of external influences and, therefore, this mutual recrimination can hardly solve the problem. I, therefore, view the whole problem in an integrated manner and would suggest to the Government to consider one suggetion sympathetically.

I am glad that the hon. Finance Minister in his winding-up speech recognised the necessity of taking some steps to eradicate corruption in whatever form it exists and wherever it exists, but he also gave expression to the feelings that efficieney has to be improved and economy has to be effected. What I would like to suggest, apart from what I have observed, is the establishment of a Division of Organisation and Methods. We are all aware that the Central Government very recently—to be exact, in 1954—established the O & M Division in the Centre and I find from their periodical reports that in Andhra also a sort of unit exists. If that unit is expanded embracing all the departments under the Home Ministry, if it works on a scientific basis and if it finds out and improves the methods which are employed to dispose of the various cases, things will become much better; if some rules and regulations are found defective which give rise not only to delay, but also are susceptible of corruption, then that method has to be radically changed. If the organisation of a Department or section of a Department causes delay or affects efficiency or encourages corruption, then that organisation has got to be improved. Not only that, but a continuous, constant and vigilant watch on the circulation of files has to be maintained in an objective manner, and that can only be done if we have a unit of O & M. That unit has very successfully worked not only in the Centre, but even in foreign countries. Those who have had the occasion to study the Public Administration of America and England would have heard many stories of corruption and in-

efficiency even in those countries, but one thing which we find from their administrative reports and which strikes any one who is interested in improving the administration is that the O & M Division there - they call it Organisation and Management has its own impact not only in the quick disposal of several cases but also in improving the morale of the administration. I would therefore request our Chief Minister to consider this suggestion and expand the unit if it already exists and if it does not establish a Division, spread its tentacles to all the departments and work out that unit in an efficient manner and I am confident that within a year or two not only efficiency will be improved, not only economy will be effected, but the much talked corruption will also get eliminated to a very great extent.

The second thing which I wish to bring to the notice of the hon. Chief Minister is with regard to Judicial Administration. My own view with regard to Judicial Administration is that to-day it is prohibitively costly; may be on account of the legal charges or the several costs involved in it, but after going into the whole question more deeply, I find that the Court Fees Act which we have and which we have recently modified to some extent and extended to Telengana area is the root cause of the enormous increase in the Court Expenses In fact, the word 'fee' is inappropriate. It has become a tax, and for that matter, a very heavy tax. The Court Fees Act has a very chequered history. Even during the ancient periods, justice was not sold; whether it was during the Hindu Sovereignty or prior to the Moghul period or even subsequent to that. It is only in 1782 for the first time that the Madras Regulation in regard to Court Fees was promulgated, followed by another Regulation in Bengal and subsequently in Bombay. One thing which I would like to bring to the notice of the House is the comment which Lord Macaulay made as long back as 1835 in his Minutes with regard to the Preamble of this Court Fees, a Preamble which we have been following since the 18th century to the 20th century. The main cause for levying this Court Fee which we always propagate is that frivolous and vexatious litigation has to be brought down, but the history of last 200 years has proved what Lord Macaulay said, that the Preamble is a worst commen-

tary on the Judicial Administration. It is not that Government thinks that by increasing the Court Fees vexatious or frivolous litigation can be reduced. In fact, it shuts up its door for the poor plaintiffs. Rich do not mind in gambling litigation and therefore they can afford to pay increased Court Fee, but the poor find it difficult. The poor people have either to drop altogether seeking remedy in a Court of Law or take the law in to their own hands and I will not be surprised if as a result of a probe made into the causes of increase in crime it is found out that one of the major causes for the increase in crime is due to the enormous increase in Court Fee and practically shutting up all remedies for the poor litigants as a result of which they are driven to a corner from where they think that the only way of defending their property or defending their personal right is to take law into their own hands and have recourse to violence. I will not be surprised if these results are shown as a consequence of a little probe. If I bring to the notice of the House the figures for two years as far as Andhra is concerned, they will reveal what I have just now stated, that the Court Fee has ceased to be a fee; it has become a heavy tax. In fact, the Government feels that this is a very big source of getting income for the Exchecquer. I may recall that Gandhiji has always been inisting that justice should not only be made cheap, but expeditious also. We have implemented many of Gandhiji's desires and I would, therefore, request the Government to give its sober thought to this aspect of administration of justice and see that this Act which still stands on the Statute Book is improved or modified in order to achieve the objectives constantly laid before us by the Father of the Nation. For example, in 1953-54, in Andhra for six months only—I am referring to the period 1953-54 after the constitution of Andhra State—the receipts out of this Court Fees and other fees leviable as far as the judicial administration is concerned, come to Rs. 40,91,782, but the actual expenditure on the Administration of Justice which the State incurred for this six months come only to Rs. 25,43,471 and therefore the State Government during this period saved as much as Rs. 15,48,311. I don't think we should make the trouble of others a source of income even for the State. I am glad that the hon. Finance Minister called his Budget 'a prosperity

Budget'. If we have a Prosperity Budget now, then why not apply our mind to give justice, so as not to make it as a deterrent for those who cannot afford to go to the Court of Law for getting redress as far as violation of their personal or property rights are concerned. Similarly, in 1954-55, for the whole year, the receipt was Rs. 86,97,434 while the actual expenditure on the Courts came to Rs 65,23,325 thus leaving a surplus of Rs. 21,74,109. Therefore, my request to the Government is that, first of all, the Administration of Criminal Justice should not be charged to the civil litigants; they should not be called upon to pay for what is an elementary function of the State Government viz., to maintain law and order. The Judicial Administration is an essential adjunct to the maintenance of law and order for which the Government ought to spend With regard to Civil Administration of Justice, even if the litigants are made to pay, we should follow the practice prevalent in England and America according to which the salaries of all the Judges are paid by the State Government and miscellaneous expenses are recovered in the form of fees, which is only a nominal fees. But here, as I said, we find that there is enormous surplus and I will not be surprised that if figures are made available after 1955 uptill now there will be enough surplus. I would therefore request the Govt. to take this basic approach into consideration and bring forth a legislation to bring down the Court Fees. Incidentally, so far as the Court Fees is concerned. in Andhra, there is a higher start and as far as maximum is concerned there is no ceiling fixed. In Madras, the initial start is less than Andhra. For example, we charge Rs. 11/—while Madras charges Rs. 7/8/. As we go higher up, Madras has no ceiling or limit and Andhra also goes in a limitless way.

This Act has acted in a detrimental manner, so far as the administration of justice is concerned, and is the root cause not only for depriving many poor litigants of their just right of seeking redressal, but is also incidentally the reason for the increase in crime. If it is talked on the right lines, I am quite sure that the poor litigants will certainly get redressed, which is the elementary function of the courts.

One minute more, and I have finished. I want to refer to two matters. I do not want to give any

reasons for them : I would just refer to them. The first is with regard to the City Courts' buildings. I am talking of the City Courts of Hyderabad and Secunderabad. Those who have seen the city courts, whether they are Rent Controller's Court, or the City Civil Courts or the City Criminal Courts, or the Small Causes Court working in rented buildings, will agree with me when I say that it is not the atmosphere where justice should be administered. It is high time that Government should take up the construction work and the buildings should be constructed at a central place between Hyderabad and Secunderabad and have all the courts as one unit so that the administration of justice could be effected in a nice manner.

The second thing I want to place for the Chief Minister's consideration is the expansion of the High Court Press I find that the High Court Press which was established several years ago requires a lot of remodelling ; and naturally it requires more money. In this Budget, not much has been provided for the expanssion of the High Court Press In the present state, the printing of files is greatly handicapped, and printing has also become more costly. The cost of printing can be reduced if the High Court Press is suitably expanded, and this will bring down the cost of litigation also.

These are the few suggestions that I wanted to make.

Thank you.

*డాక్టర్ యం రంగయ్య (దెందులూరు) : అధ్యక్షమహాశయా ప్రప్రథమముగా వయోవృద్ధులు, విజ్ఞానఖనులు, త్యాగమూర్తులు అయిన మన స్పీకరు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు 'పద్మభూషణ' గౌరవమును పొందినందుకు వారికి నా హృదయపూర్వకమైన అభినందనలు తెలుపుచున్నాను.

తరువాత : నిన్న మొన్నటివరకు మనకు ముఖ్యమంత్రిగా నుండి ఎంతో 'సమర్థుడైన పరిపాలకుడు'గా పేరుగాంచిన, ప్రస్తుత అఖిలభారత కాంగ్రెసు సంస్థ అధ్యక్ష స్థానమలంకరించిన శ్రీ సంజీవరెడ్డిగారిని అభినందించుచున్నాను.

మూడవది : మన సోదరుడు సంజీవయ్యగారు మనకు ముఖ్యమంత్రిగా రావడం చాలా ముదావహమైన విషయము. శ్రీ సంజీవయ్యగారు హరిజనుడు. 'హరిజను'డను నామమును సార్థకము చేస్తూ ఆయన వ్యవహరిస్తున్నారు. దైవాంశ భావమును ప్రదర్శిస్తూ వారు పరిపాలనను సక్రమముగా చేస్తారని

నేను ఆశిస్తున్నాను. ఈ సంవత్సరపు బడ్జెటును ప్రతిపాదించిన ఆర్థికశాఖా మాత్యులు, శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు అభినందనీయులు. బడ్జెటునందు లోటు లేకుండా, సక్రమంగా, సంతృప్తికరముగా వారాబడ్జెటును రూపొందించినారు పన్నులు లేవీ అదనంగా వేయకుండా, ముఖ్యంగా రైతులమీద ఏ విధమైన పన్నులు వేయకుండా చేయడం ముఖ్యమైన విషయం అంతేగాక, Commercial crops కు సంబంధించి రైతులకు కొంత relief కూడా కలుగజేయుటకు ఆలోచించుట సంతోషదాయకమైన విషయం. అందుకు నేను వారిని అభినందిస్తున్నాను.

నేటి డిమాండును నేను సంపూర్ణముగా బలపరుస్తున్నాను. ఈ సందర్భములో నేను కొన్ని విషయములు చెప్పదలచుకున్నాను.

పశ్చిమగోదావరి, కృష్ణాజిల్లాలకు నడుమ కొల్లేటిసరస్సు వున్నది. పశ్చిమ గోదావరిజిల్లాలోని ముఖ్యపట్టణం ఏలూరు నుండి కృష్ణాజిల్లాలోని కైకలూరుకు 60 మైళ్ల దూరము వున్నది. ఈ రెండు పట్టణాలను కలుపుతూ, కొల్లేటి మీదుగా ఒక రోడ్డు పెద ఎడ్లగాడి, చిన ఎడ్లగాడి వద్ద వంతెన నిర్మించినట్లయితే యిప్పుడున్న 60 మైళ్ళ దూరము 20 మైళ్ళకు లోగా తగ్గడానికి అవకాశ మున్నది. దీనివలన ఆ ప్రాంతములోని లంకలలో వుండే అనేకమంది బీద హరి జనులకు, యితరులకు పట్టణాలకు పోయి తమకు కావలసిన వస్తువులను తేలికగా తెచ్చుకొనుటకు అవకాశ మేర్పడుతుంది. తత్ఫలితముగా వ్యాపారము కూడ అభివృద్ధి అవుతుంది. రహదార్లశాఖామంత్రిగారు ఈ విషయమును గురించి ఆలోచిస్తారని నేను ఆశిస్తున్నాను.

ఈనాడు మనము శ్రేయోరాజ్యస్థాపన కొరకు కృషిచేయుచున్నాము. వ్యవసాయ రంగములో కో-ఆపరేటివ్ ఫార్మింగ్ పద్ధతిని ఆచరణలోనికి తీసు కొనిరావలసిన అవసర మెంతయోయున్నది ఈ కొల్లేటిసరస్సుక్రింద దాదాపు 48 వేల ఎకరముల సేద్యయోగ్యమైన భూమి వున్నదని దివంగతులు కళా వెంకట్రావుగారు పదేపదే చెబుతుండేవారు. 48 వేల ఎకరముల సేద్యయోగ్యమైన భూమివున్నప్పుడు ప్రభుత్వం ఎందువలన అక్కడ కో-ఆపరేటివ్ ఫార్మింగ్ ను అమలుజరుపలేదు ? ఆ ప్రాంతములో పేద జనులు, హరిజనములు, వడ్డీలు, యితర వెనుకబడిన తరగతులవారు అనేకమంది వున్నారు. వారు సేద్యం చేయడానికి సిద్ధంగా వున్నారు. కాని, ప్రస్తుతం అక్కడేమి జరుగుతున్నదంటే— భాగ్య వంతులు, కొన్నివేల ఎకరాలకు ఆసాములు, తెరవెనక వుండి తెరపైకి యీ పేదవారిని ఎక్కించి, వారు సేద్యంచేస్తున్నారని నాటకం ఆడుతూ, వారికి కావలసిన నీరు పబ్లిక్ వర్క్సు శాఖనుండి సరఫరా చేయిస్తామని, యితర సౌక ర్యములు కలుగజేస్తామని చెబుతూ పండిన పంటలో ఎకరానికి 3 బస్తాలు, 4 బస్తాలు వారినుండి వసూలుచేస్తున్నారు. దీనిని అరికట్టడానికి ప్రభుత్వంవారు

వెంటనే చర్యలుతీసుకొనాలి. కో-అపరేటివ్ ఫార్మింగ్‌ను అమలుజేయుటకు యిది ఎంతయో అనువగు ప్రదేశము. ధనాఢ్యు లా విధముగా బీద ప్రజలనుండి అన్యాయముగా వసూలుచేస్తుంటే, ఆ 48 వేల ఎకరముల భూమిని వదిలిపెట్టి ప్రభుత్వమెందుకు ఊరకే కూర్చున్నదో నాకు అర్థమగుటలేదు. మీ ద్వారా యీ విషయమును P. W. D. మంత్రిగారి నోటీసుకు, వ్యవసాయశాఖా మంత్రిగారి నోటీసుకు, ముఖ్యమంత్రిగారి నోటీసుకు మరొకసారి తీసుకువస్తున్నాను. వెనువెంటనే అక్కడ కో-అపరేటివ్ ఫార్మింగ్‌ను అమలులోనికి తీసుకు రావలసిందిగా కోరుతున్నాను.

పరిపాలనలో జరుగుతున్న అవినీతిని గురించి అనేకమంది సభ్యులు మాట్లాడారు దీనిని అరికట్టుటకు నూతన పంథాను అవలంభిస్తున్నామని ఆర్థిక శాఖామంత్రిగారుచెప్పారు. అది చాలా సంతోషించవలసినవిషయము. అందరికీ ఒక విషయములో ఏకాభిప్రాయమున్నది. అది ప్రొహిబిషన్‌ను పోలీసువారికి అప్పగించడమువలన అవినీతి బహుముఖాల పెరుగుతున్నదనునది. మామూలుగా 60, 70 రూపాయల జీతముతెచ్చుకొనే పోలీసు కానిస్టేబుల్ రమారమి నెలకు వంద రూపాయల వరకు దీనివలన సంపాదించుకుంటున్నాడు పల్లెటూళ్ళలో వుండే సబ్-యిన్‌స్పెక్టర్లు మూడు, నాలుగు వందల వరకు దీనివలన సంపాదించుకుంటున్నారు.

ఒక్క పోలీసు డిపార్టుమెంటులోనే కాక, దానిద్వారా ఇతర డిపార్టుమెంటులలోనికి కూడ **corruption** ప్రాకుతున్నది. దీనిని అరికట్టవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. కాని ఏ విధంగా అరికట్టాలో ఆలోచించవలసిన పని **Cabinet** కే వదలిపెడుతున్నాను. అవినీతి అనేది **creeping paralysis** వలె క్రమక్రమంగా అన్ని డిపార్టుమెంటులలోనికి ప్రాకుతున్నది. మెడికల్ డిపార్టుమెంటు ఎల్లలలోనికి కూడ అవినీతి ప్రాకుతున్నదని చెప్పడానికి చాల విచారంగా ఉన్నది. పెద్దపెద్ద హాస్పిటల్స్ ఉన్నాయి హాస్పిటల్స్‌లోని రోగులకు పాలు, వెన్న, రొట్టె మున్నగు ఆహారపదార్థాలన్నీ కూడ **supply** చేయాలి. ఈ సప్లయిచేసే విషయంలో కూడ అవినీతి ఉన్నది. రోగులకు సరైన ఆహారపదార్థాలు ఇవ్వబడడంలేదు. ఆస్పత్రిలో **admission** దొరకడం కూడ కష్టమైపోతున్నది. తిరుపతి వెంకటేశ్వరులుకు మొక్కుకున్నట్లుగా హాస్పటల్సులోని **staff** కు మొక్కుబడి చెల్లిస్తే గాని రోగులకు **admissions** దొరకడం లేదు. చాల కష్టంగా ఉన్నది. మెడికల్ శాఖామంత్రి శ్రీ పి. వి. జి. రాజుగారు యీ విషయాన్ని గమనించి అరికట్టుటకు మార్గాలను వారే ఆలోచిస్తారని ఆశిస్తున్నాను.

మన ఆంధ్రప్రదేశ్ స్టేట్‌లో 8 **medical colleges** ఉన్నాయి. చాల సంతోషం. నూతనంగా మెడికల్ కాలేజీలను స్థాపించడానికి సావకాశం

ఉన్నట్లయితే పశ్చిమ గోదావరి జిల్లాకు ముఖ్య పట్టణమైన ఏలూరులో ఒక కాలేజీని స్థాపించాలని మనవి చేస్తున్నాను. ఇప్పుడు ఏలూరులోని hospital లో bed strength 200 మాత్రమే. Beds కు మధ్య నేలమీద in-patients గా 400 మంది వరకు ఉంటున్నారు Out-patients యొక్క daily attendance వేయి వరకు ఉంటుంది. కాబట్టి, తప్పకుండా ఏలూరు హాస్పిటల్ లో bed strength ను 400 కు increase చేసి, ఒక Medical College స్థాపించాలని కోరుతున్నాను Medical college ఏలూరులో కావాలని కోరడంలో ఇంకా కొన్ని కారణాలు ఉన్నాయి మా పశ్చిమ గోదావరి జిల్లాలో మూడు Arts Colleges - affiliated colleges ఉన్నాయి. (1) Sir C R. Reddy College అనేది, ఇది ఏలూరులో ఉన్నది. (2) భీమవరం కాలేజి (3) నర్సాపురంలోని కాలేజి. ఈ మూడు కూడ ప్రయివేటు కాలేజీలే ప్రభుత్వానికి వీటితో ఏమి సంబంధం లేదు. పశ్చిమ గోదావరి జిల్లాలోని ప్రజలు ఉత్సాహంతో ముందుకు వచ్చి private colleges స్థాపించుకొని, Affiliated Colleges గా తయారుచేశారు. ఇవిగాక ఏలూరులో మిషనరీ వారి St. Theresa College for Women అని ఒక first grade college ఉన్నది అందులో P. U. C, 3 year degree course ఉన్నాయి. పశ్చిమ గోదావరి జిల్లాలో education facilities విషయమై ఏ విధమైన ప్రభుత్వ సహాయం కూడ లేదు. తణుకులో Poly-technic ఉన్నది. అది కూడ ప్రయివేటు సంస్థ స్థాపించినదే. కాని ప్రభుత్వ సహాయం లేదు. పైగా ప్రత్యేకించి ఏలూరులో పెద్ద hospital ఉన్నది ఆ హాస్పిటల్ లోని bed strength increase చేయడమే కాక వెంటనే ఒక Medical College స్థాపించాలని కోరుతున్నాను. ఆ కాలేజీలో స్త్రీలకు ఎక్కువ ప్రాధాన్యమిచ్చి, boys కు కూడ ప్రాధాన్యం ఇవ్వవచ్చును.

ఇక ఆరోగ్యానికి సంబంధించి : Protected water-supply చాల అవసరం. మన రాష్ట్రంలో ఉన్నటువంటి మేజర్ పంచాయతీలన్నిటికి కూడ Protected Water Supply అయ్యేవిధంగా ఒక పథకం వేసి, అమలులో పెట్టాలని మెడికల్ శాఖ మంత్రిగారిని కోరుతున్నాను.

రాజకీయ బాధితుల భూమి విషయం ఉన్నది. రాష్ట్రంలో వారు చేసిన సేవను గుర్తించి ప్రభుత్వం కొన్ని భూములను రాజకీయ బాధితులకు బహూకరిస్తున్నారు. మా పశ్చిమ గోదావరి జిల్లాలో ; అట్లాగే ఏలూరులోని వారికి కూడ కొన్ని భూములను బహూకరించారు. కొంతమంది రాజకీయ బాధితులకు మెట్ట ప్రాంతాలలోని భూములు ఇవ్వబడినాయి. ఆ భూములను సాగుచేసుకోవాలంటే, నీటి ప్రవాహం లేదు. అందువల్ల వారు బావులను త్రవ్వుకొని, విద్యుచ్ఛక్తి సహాయంతో నీరు పెట్టుకొనవలసియుంటుంది. ఏలూరు తాలూ

కాలో కుప్పలవారిగూడెం, రామసంగవరం అనే గ్రామాలలో రాజకీయ బాధితులకు కొన్ని భూములు ఇచ్చారు. వారు బావులను త్రవ్వి, మోటార్లను కొని తోటల మీదికి నీటిని ప్రవహింపజేసికొని పంటలు పండించుకోడానికి సిద్ధంగా ఉన్నారు. కాబట్టి కుప్పలవారి గూడెం, రామసంగవరం అనే గ్రామాలలోని రాజకీయ బాధితులకు విద్యుచ్ఛక్తి వెంటనే సరఫరా చేయాలని కోరుతున్నాను. ప్రభుత్వం చేత భూములు ఇవ్వబడిన రాజకీయ బాధితులు electricity కావాలని కోరినప్పుడు వారికి top priority ఇవ్వాలని కోరుతూ నేను సెలవుపుచ్చుకొంటున్నాను.

*శ్రీ నాగినేని వెంకయ్య (అద్దంకి) : అధ్యక్షా, ఈ రాష్ట్రంలో తాలూకా పాలన తెలుగుభాషలో జరపడానికి అవకాశం కల్పించినందుకు చాల సంతోషంగా యున్నది. అందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను కాని, మొత్తం రాష్ట్రమంతటిలోనూ పాలన తెలుగుభాషలోనే జరిపించడానికి ప్రభుత్వం చురుకుగా ఎందుకు ప్రయత్నించడంలేదో నాకు అర్థంకావడంలేదు అయితే, ప్రభుత్వం చెప్పే కారణాలు కొన్ని ఉన్నాయి. తెలుగుటైపు మెషీనులు తగినన్ని లేవని, అందువల్ల కష్టం వస్తోందనీ ఒక కారణం చెబుతారు. మనం ఒక లిపి సంస్కరణ కమిటీని ఏర్పాటుచేసుకున్నాము అ కమిటీ రిపోర్టు ప్రభుత్వానికి అందిఉంటుందనుకొంటాను. మన తెలుగు లిపిని టైపురైటర్లను తయారుచేసుకోడానికి అనుకూలంగా సంస్కరించుకోడానికి ఎంతో అవకాశం ఉన్నది. Type-machines ను తయారుచేయించవచ్చును. Type-machines లేనందువల్ల తెలుగును పాలనా భాషగా చేయలేకపోతున్నామనే కారణం బలమైనది కాదు. ప్రభుత్వంవారు చురుకుగా ప్రయత్నాలుచేస్తే త్వరలోనే type-machines విరివిగా తయారవడానికి అవకాశాలున్నాయి.

ప్రభుత్వంలోని అనేకమంది ఉద్యోగులు తెలుగురానివారున్నారు అనేది మరొక కారణంగా చెబుతుంటారు. కాని, తెలుగును రెండవ భాషగా తీసుకున్న వారినే యీ రాష్ట్రంలో ఎక్కువగా వేయడం జరుగుతోంది. ఒకవేళ, అలా లేకపోతే, కేంద్రప్రభుత్వానికి తెలియజేస్తే తెలుగు రానివారిని ఇతర రాష్ట్రాలకు వేసి, తెలుగు వచ్చినవారినే మన రాష్ట్రంలో ఉద్యోగులుగా నియమించడంలో వారికి అభ్యంతరం ఉండదు. కాబట్టి ఇదికూడ తగిన కారణం కాదని మనవిచేస్తున్నాను.

మామూలు జనానికి తెలిసిన భాషలో పాలన సాగుతూంటే ప్రజలకు ప్రభుత్వంతో సన్నిహితసంబంధాలు ఏర్పడి అవసరమైన ఉత్తరప్రత్యుత్తరాలు జరుపుకోడానికి వీలుంటుంది. ప్రజలకు న్యాయం జరుగుతుంది. రాష్ట్రాలను విభజించడంలో ప్రధానోద్దేశం భాషకు ప్రాధాన్యమివ్వడమే. భాషాప్రయుక్తంగానే రాష్ట్రాల ఏర్పాటు జరిగింది. పాలన రాష్ట్రాల భాషలలో జరపకుండా

నామమాత్రం భాషాప్రయుక్తరాష్ట్రాలు ఉన్నా కూడ ఉపయోగంలేదు. అందువల్ల మన రాష్ట్రంలో తెలుగును పాలనాభాషగా చేయడానికి ప్రభుత్వం చురుకుగా చర్యలు తీసుకొంటుందని ఆశిస్తున్నాను.

దినదినానికి ప్రభుత్వ ఖర్చు పెరిగిపోతున్నది. 1955-56 లో ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలకు కలిపి ఆదాయం 40,44,00,000 రూపాయలు వున్నది. ఈ సంవత్సరం 82,18,00,000 రూపాయలకు పెరిగింది. దానిని బట్టి ఆదాయం రెట్టింపు అభివృద్ధిచెందింది.

ప్రభుత్వనిర్వహణ ఖర్చు రెండింతలైనప్పటికి పెట్టుబడి ఖాతాలో మాత్రం ఖర్చు తగినంత పెరగడంలేదు. పెట్టుబడి ఖాతా మొత్తం 24 కోట్ల రూపాయలనుంచి 32 కోట్ల రూపాయలకు మాత్రమే పెరిగింది. మొత్తం వ్యయం 72 కోట్లకు పైగా ఉన్నప్పటికి నాలుగు సంవత్సరాలలో పెట్టుబడి ఖాతాలో 15 కోట్ల రూపాయలు మాత్రమే పెరగడం జరిగింది. దేశంలో నిరుద్యోగాన్ని తగ్గించాలంటే పరిశ్రమలను పెంచాలి ఇనపరాళ్లను మొదలుకుని అభ్రకంవరకు జనుము, వేరుశనగ మొదలైన వ్యాపారపు పంటలతో సహా, అన్ని పరిశ్రమలు పెంచి, ఉపయోగించు వస్తువులుగ మార్చినపుడే ప్రజలకు మేలుకలుగుతుంది ఈవిషయమై ప్రభుత్వం శ్రద్ధతీసుకోకుండా మామూలు పరిపాలనానిర్వహణకే ఆదాయం అంతా వినియోగిస్తున్నారనేది స్పష్టం 5 సంవత్సరాలలో ప్రభుత్వ ఋణం 87 కోట్ల రూపాయలు పెరిగింది 1956-57 వ సంవత్సర ప్రారంభంలో ముగింపు మిగులు రు. 15,87,00,000 లు ఉన్నది. ఈ సంవత్సరం ముగింపు లోటు రు 8,60,00,000 వరకు తేలిపోతున్నది. ఈ మొత్తాలను కలిపితే పెట్టుబడి కార్యాలకు ప్రభుత్వం వినియోగించినమొత్తానికి సరిపోతుంది. దీనినిబట్టిచూస్తే, అదనపుపన్నులను వేయడంమూలంగా వచ్చినఆదాయం అంతా ప్రభుత్వ నిర్వహణ ఖర్చులక్రిందనే దుబారా అవుతున్నదని మనవి చేస్తున్నాను. ఈ రకమైన ఆదాయం పెంపుదల కాని. పరిపాలనావ్యవస్థానిర్వహణ కాని, ప్రజాసంపద అభివృద్ధికి మార్గమైనది కాదని మనవి చేస్తున్నాను. ప్రభుత్వ నిర్వహణ ఖర్చులలో పొదుపుచేసుకుని దుబారాను తగ్గించుకొన్నట్లయితే నాగార్జునసాగర్ వంటి ప్రాజెక్టుకు గాని, లేక, ఇతర పరిశ్రమల స్థాపనకు గాని, విద్యుచ్ఛక్తి విస్తరణకు గాని మరికొంత డబ్బును కేటాయించడానికి అవకాశం ఉండి ఉండేది. ప్రభుత్వంవారిచ్చిన లెక్కలను చూచుకున్నపుడే పరిపాలనా వ్యయం పెరిగిపోయి పెట్టుబడిపై ఖర్చు అంతగా పెరగనట్లు స్పష్టపడుతుంది. నిరుద్యోగ నివారణకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. ఎవరికో కొందరికి ఉద్యోగాలను చూపించినంత మాత్రాన ప్రయోజనం అంతగా ఉండదు. దేశవ్యాప్తంగా పరిశ్రమలను పెంచినపుడే నిరుద్యోగులను అందులోనికి తీసుకోవడానికి వీలుంటుంది. దేశసంపద కూడా పెరుగుతుంది. నాగార్జునసాగర్ వంటి ప్రాజెక్టు

లను త్వరగా నిర్మించడంవల్ల కూడా నిరుద్యోగ సమస్య కొంత తీరుతుంది, ఆహారఉత్పత్తి పెరుగుతుంది. కేవలం ఉద్యోగులను పెంచడంవల్ల ప్రయోజనం లేదు.

సచివాలయ సిబ్బందికి రెండు సంవత్సరాలలోనే రు 24,63,000 ఖర్చు పెరిగింది 1958-59 లో రు 89,93,000 లు అయితే 1960-61 లో రు 1,14,26,000 లు అవుతున్నది. ప్రతి శాఖలోను ఖర్చు పెరుగుతున్నది. ఖర్చు పెరుగుతున్నదే కాని అందుకు తగినట్లుగా దేశసంపద పెరగడంలేదని ముందే మనవిచేసాను. అందుచేత ప్రజలకు తృప్తి కలగడంలేదు. ఈ సంగతి అనేక మంది సోదరులు చెప్పినదానినిబట్టి తెలుతున్నది పోనీ, ప్రభుత్వ నిర్వహణ లోనైనా అన్ని శాఖలు సరిగా తమ బాధ్యతలను నిర్వర్తిస్తున్నాయా అంటే ప్రతి పనిలోను ఆలస్యమే సిబ్బంది వున్నా పనులు చురుకుగా జరుగుతాయని ఆశించడానికి వీలులేకుండాఉంది. ఇంతఖర్చు అవుతున్నా ప్రభుత్వం ఏ కార్యాన్ని చురుకుగా వేగంగా నడుపలేకపోతున్నది. పొదుపు సంఘం అనేది ఒకటి ఉన్నది; దానివల్ల 40 లక్షల రూపాయిల పొదుపు సాధించామని చెప్పారు. అయినా ప్రతిశాఖలోను ఖర్చు పెరుగుదల కన్పిస్తున్నదే కాని తరుగుదల కనబడడంలేదు. ప్రభుత్వ నిర్వహణలో సంస్కరణలను సూచించడానికై ఒక కమిటీని వేస్తామని అన్నారు ముందు ప్రభుత్వ శాఖలలో దుబారా వ్యయం లేకుండా ప్రయత్నం చేస్తారని ఆశిస్తున్నాను.

ప్రభుత్వ లెవెలులో కార్యదర్శులను, కమీషనర్లను మార్చి డైరక్టర్ల వంటి అధికారులను తగ్గించే అవకాశం ఉంది జిల్లా లెవెలులోను, జిల్లాకు రాష్ట్రానికి మధ్య అనేక ఆఫీసులను తగ్గించడానికి అవకాశంఉంది సౌష్టవమైన పరిపాలన జరుగుటకు వీలుగా సంస్కరణల సంఘంవారు విచారించి సూచనలను అందజేస్తారని ఆశిస్తాను. లంచగొండితనం పెరిగింది, మంత్రులు కూడా ఈ విషయం గ్రహించినట్లే తమ మాటలలో వెల్లడించారు. ప్రత్యేక శాఖను ఏర్పాటుచేసి లంచగొండితనం నిర్మూలనకు కృషిచేస్తామని చెప్పారు. ఇది ఎంత త్వరగా నిర్మూలనమయితే అంతమంచిది. ఇదివరలో లక్ష్మణ్ బాపూజీగారు ప్రభుత్వ శాఖలలో బంధుప్రీతి పెరుగుతున్నదని అన్నారు. ఎ. సి. సుబ్బారెడ్డిగారు విద్యుచ్ఛక్తి శాఖలో వున్న లోటుపాట్లను, లంచగొండితనాన్ని ఇదివరలో వివరంగా చెప్పిఉన్నారు. వారిప్పుడు మంత్రివర్గంలో బాధ్యతగల పదవులలో వున్నారు. "మీ ఆర్డర్లు అమలులోనికి రావడములేదో" అని ఎలుగెత్తి చాటిన మంతెన వెంకటరాజుగారు కాంగ్రెసు పార్టీ ప్రధాన కార్యదర్శిగా ప్రస్తుతం వున్నారు. వీరందరు కలిసి విపరీతంగా ఉన్న లంచగొండితనాన్ని తొలగించి తమ ప్రతిష్ఠను బలాన్ని పెంచుకోవలసిందిగా కోరుతూ విరమిస్తున్నాను.

*శ్రీ జె. ఆనందరావు (మెట్పల్లి): అధ్యక్షా, గత కొద్దిరోజులుగా బడ్జెటు ప్రతిపాదనలపై చర్చలు జరుగుతున్నాయి. నేను కొన్ని విషయాలు మాత్రమే చెప్పదలచినాను. లంచగొండితనం పెరిగిపోయిందనే విషయం చాలామంది సభ్యులు చెప్పారు. ఈ విషయంలో ఎవరికి భేదాభిప్రాయంలేదు. అది వాస్తవమైన విషయం. గ్రామం లెవెలునుంచి పైన రాష్ట్రస్థాయీ వరకు, ఇంకా పైవరకు లంచగొండితనం వ్యాపించిఉన్నది. దీనికి సంపూర్ణమైన బాధ్యత అధికారులపైననే వేయడం సమంజసమైనదికాదని గౌరవనీయులైన ఎక్బోటే గారు మాట్లాడుతూ చెప్పారు. నేనుకూడా వారు చెప్పినదానితో ఏకీభవిస్తున్నాను. ఏ వ్యక్తికైనా, సద్భావాలు, దుర్భావాలు సంగతి ఎలా వున్నా, అవకాశం వున్నప్పుడు ఆస్థిని పెంపుచేసుకోవాలని, డబ్బును ఎక్కువ చేసుకోవాలని వుంటుంది. అటువంటి అవకాశాలు ఎక్కువగా ఉన్నప్పుడు వాటిని ఎక్కువగా ఉపయోగించుకొని సమాజానికి నష్టంగా తయారవుతారు. మన ప్రవర్తన ఏ విధంగా ఉన్నది, దానికి మనం ఎంతవరకు బాధ్యులము అనే ఆత్మవిమర్శ కూడా మనం చేసుకోవలసిఉంది. బైట పెట్టడానికి కష్టంగా ఉన్నప్పటికి, జిల్లా స్థాయాలో నాలుగుపార్టీలవారము కలుసుకున్నపుడు కాంగ్రెసువారమని కమ్యూనిస్టులమని కాకుండా frank గా మాట్లాడుకోవడం ఉంటూఉంటుంది. అధికారపార్టీకి చెందినవారు కూడా డెమాక్రసీ fail అయిపోయింది అంటూంటారు.

ఎందుకంటే, డెమోక్రసీలో యింతకు పూర్వం సాధించిన విజయాలు కూడా సాధించ లేకుండా పోతున్నాం మామూలు చిన్న వ్యవహారములలో కూడా తహసీల్ కచేరీకి వెళ్లినా, కోర్టులకు వెళ్ళినా, రివిన్యూబోర్డుకి వెళ్లినా ఏ అంతస్థులో వెళ్లినా పైసలు ఖర్చుపెట్టనిదే పనికాదు. పైసలు ఇచ్చినప్పటికీ పనికాదు. డబ్బు పోగొట్టుకున్నప్పటికీ పనిజరగడం లేదు. ఈ విధముగా ఎందుకు జరుగుతున్నది? ఇదంతా డెమోక్రసీ ప్రభావం. అందుచేత డెమోక్రసీ వద్దు. పంచాయతీ కమిటీలు, తాలూకా సమితులు జిల్లాపరిషత్తులు యివన్ని ఏర్పరచుకుంటే పనిలేనితనం అవుతుంది. అసమర్థత ఎక్కువ పెరుగుతుంది. కరప్షన్ ఎక్కువ పెరుగుతుంది కాబట్టి డెమోక్రసీ వద్దు అనే అభిప్రాయమునకు వస్తారు. మరి అది వాస్తవమా? కాదు. ఎందుకంటే జరిగే వ్యవహారముల వలన విసిగి ఆ అభిప్రాయమునకు రావడం జరుగుతున్నది. అధికార వికేంద్రీకరణవల్ల పల్లెటూర్లలో చర్చించడానికి కష్టనిష్టురాలు మాట్లాడుకొనడానికి చెడ్డలుంటే దూరం చేసుకోడానికి సదవకాశం కాబట్టి ఆ విధముగా ఉండాలని అధికార పార్టీతో మేమే దానిని defend చేసుకుంటూ మాటలాడే సందర్భాలు వస్తున్నాయి. ఎందుకంటే వాస్తవ స్థితిగతులను పరిశీలన చేసినప్పుడు ఆ విధముగా చెప్పవలసి వస్తున్నది. అనేకమైన కమిటీలను పెట్టుకుని ప్రజలకు అధికారం

యివ్వాలి, పరిపాలన సక్రమంగా నడవాలి. ఈ రెండూ simultaneous గా నడవాలి. అవి సుస్థిరంగా నడవవలసిన అవసరం ఉండగా యిలా చెడిపోతున్నవి కాబట్టి ప్రజాస్వామ్యం వద్దు, డిక్టేటర్ షిప్ కావాలనే వాదన బాగా ప్రబలిపోయింది అది ఇక్కడనే కాదు. ఇతర రాష్ట్రాలలో కూడా ప్రతి పార్టీవారు ఆ విధంగా వాదిస్తున్నారు. ఈ పరిస్థితి ఎందుకు వచ్చింది? బయటఉన్న అవినీతిని లంచగొండి తనమును నిర్మూలించడంలో సఫలం కావడం లేదు. అయితే దీనికి చాలవరకు మనమే బాధ్యులము. ప్రభుత్వములో ఉన్న ఆఫీసర్లకు, క్రిందిస్థాయిలో ఉన్న పటేల్ పట్వారీలకు ఒక morale ఉంది, అది ఒకస్థాయిలో ఉంది. వారు నిష్పక్షపాతముగా రాజకీయ పార్టీలకు అతీతముగా ఉండి కేసులను merits పైననే నిర్ణయం చేసుకుంటూ వెళ్ళవలెననే convention ఉంది. దానిని మనము పోషించవలెను కదా! దానిని పెంపుచేయవలెను కదా, ఆవిధముగా పనిచేసే ఆఫీసర్లను ప్రోత్సహించి వారిని ముందుకు తీసుకుపోతే వారి సద్భావము పెంపు అయి ముందుకు వస్తారు కాని మనంతట మనం ఏమి చేస్తున్నాము? అనవసరముగా రోజువారీ కార్యకలాపములలో జోక్యం చేసుకుంటున్నాము. పనులు న్యాయంగా జరుగకుండా గుసగుసలు ఆడడము ఒత్తిడిచేయడము జరుగుతున్నది. అందుచేత వారు న్యాయముగా పనిచేయుటకు బదులు ప్రభుత్వపక్షమా, ప్రతిపక్షమా, ఏ గ్రూపువారు అనే అంశములను మనస్సులో పెట్టుకుని పనిచేస్తున్నారు. అట్లా చేయకపోతే వారికి ట్రాన్స్‌ఫరు ఆర్డర్లు తెప్పించే శక్తి మనకుంది. ఆ విధముగా అధికారమును దుర్వినియోగం చేస్తున్నాము. అధికారంలో ఉన్న పార్టీవారు యీ విధముగా చేయడం వలన వారికి భయోత్పాతములు కలిగి కేసులను merits పైన చూడకుండా తమ పబ్బం గడుపుకునే ధోరణిలోనే చేస్తున్నారు. మా జిల్లాలో అనేకమంది తహశీల్దారులు, కలెక్టర్లు మారినారు. అందరూ చెడ్డవారేనా? కాదు చాలా సక్రమంగా, నిజాయతీతో impartial గా ఉన్నారు. వారందరు అభినందనీయులు. పని చేసినవారందరు ఆ విధముగా పని చేసినందువల్లనే ఇప్పటికీ ప్రభుత్వ యంత్రాంగం నిలచిఉన్నది. వారు కొందరు అవినీతిపరులపైన action తీసుకోనడం జరిగింది. ఎందుకు వారిపైన చర్యతీసుకున్నారని, కలెక్టరును మందలించడం, మంత్రిగారిని కలుసుకుని పైస్థాయి నుండి కలెక్టరు ఆర్డర్లను రద్దుచేయించిన ఘటనలున్నాయి. ఆవిధముగా చేస్తే పై అధికారి ఏవిధముగా పనిచేస్తాడు? ఏది తప్పులుచేసిన తరువాత చిన్న ఉద్యోగిపై transfer order గాని, suspension order గాని యిస్తే దానిలో మనం జోక్యం కలిగించుకుని పై స్థాయిలో దానిని మార్పిస్తే ఆ కలెక్టరు గాని మరియొక పై అధికారి గాని ఏవిధముగా పనిచేస్తాడు? ఫలానా కలెక్టరు ఫలానా తహశీల్దారు అని పేరుచెప్పడం వల్ల వారికి పోనిక జరుగుతుందని చెప్పడం

లేదు. ధైర్యంగా నిష్పక్షపాతంగా పనిచేసిన కలెక్టర్లను మందలించడం వల్ల వారు "మేము లంచగొండి ఉద్యోగులను దండించగా మా ఉత్తరవులను పై నుండి రద్దుచేయిస్తే మేము కలెక్టర్లుగా ఉండి ఎందుకు పనికివస్తుంది" అని తప్పించుకుని తిరిగే పరిస్థితులలో కలెక్టర్లు పడిపోయారంటే దానికి బాధ్యులు ఎవరు ? మనమే. Administration పూర్తిగా independent గా ఉండాలి. Legislature ఏవిధముగా పనిచేయాలో, judiciary ఏవిధముగా పనిచేయాలో మనకు సాంప్రదాయాలున్నాయి. ఇతరదేశముల సాంప్రదాయములున్నాయి వాటిని అనుసరించకపోవడం వలన ఇబ్బందులకు గురిఅగుచున్నాము అంతే కాదు. అటవీశాఖ ఉన్నది, చెట్లు కొట్టుకవెళ్ళితే, దొంగకట్టె తీసుకపోతే కిమ్మనకుండా కూర్చుంటారు. "నాకేమి, నాలుగు, పదివేల రూపాయలు దొరుకుతుంది. నేను పట్టుకున్నా మంత్రులదగ్గరకు పోయి నాపైన action తీసుకుంటారు. ఊరకుంటేనే మంచిది" అని తలంచి తనపబ్బంగడుపుకొంటాడు, పైసలు సంపాదించుకుంటాడు. అటవీశాఖలోను Excise శాఖలోను corruption ఎక్కువ అవడానికి కారణం మనమే. కాబట్టి అటువంటి పద్ధతిని సవరించు కుంటే మన పరిపాలనా వ్యవహారములు చక్కగా ఉంటాయి. లేకపోతే లేదు. మనకు ధైర్యంఉంటే ఇక్కడనుంచి ఆఫీసర్లకు ఒక సర్క్యులరు పంపాలి. "మీరందరు కేసులను merits పైన నిర్ణయించండి. న్యాయ బద్ధముగా నడవండి, భయములేదు, transfers కావు, ప్రమోషనులువస్తాయి" అని సర్క్యులరు పంపించండి. దానిప్రకారము నడుచుకున్నవారికి ప్రొమోషనులు ఇవ్వండి. ఆ విధముగా చేయనివాడు పరిపాలనను సంస్కరించడానికి ఎన్ని Reform Committees వేసినా Senior-most Judicial Officer కూర్చున్నప్పటికీ అతడు ఏమిచేయగలుగుతాడు ? దీనికి 80% మనమే బాధ్యులమని నా నమ్మకము. మంత్రులు గ్రామాలకు పోయినప్పుడు ఒక గ్రూపువారు తమ ప్రయోజనాల కొరకు మంత్రులకు సన్మానాలు చేస్తూఉంటారు ; అప్పుడు వ్యతిరేక గ్రూపువారు, వ్యతిరేక పార్టీవారు ఏమి చెబుతారో వినడానికి ఎక్కువ టైము వినియోగించి ఒక judicial officer గా పనిచేయవలసిన బాధ్యత మంత్రులపై ఉంది. ఆ విధముగాచేసినప్పుడే వారి efficiency ఎక్కువఅవుతుంది, న్యాయంగా పనిచేస్తారనే పలుకుబడి పెరుగుతుంది. ఆ విధముగా చేయాలి. ఇంక ఒక విషయం చెప్పి ముగిస్తాను. ప్రజాస్వామ్యమును సరిగా వర్ధిల్లచేయాలంటే గ్రామస్థాయిలో పంచాయతీకమిటీలను తాలూకాసమితులను, జిల్లాపరిషత్తులను ఏర్పాటుచేశాము. కాని గ్రామస్థాయిలో పటేల్, పట్వారీల వంశపారంపర్యంగా వచ్చే నిరంకుశ అధికారాన్ని తొలగించలేదు. వారిని తొలగించాలంటే వారికి compensation యివ్వవలెనని ఇంతకుముందు హైదరాబాదు ప్రభుత్వములో ఒక 'నియమము' ఉంది. Reasonable అనే దానికి nominal compensation యిచ్చి వారి

గొడవనుండి remove చేసుకోవచ్చునని సుప్రీంకోర్టువారు ఇటీవలనే అవకాశం యిచ్చారు. వారికి nominal compensation యిచ్చి తొలగించి గుమాస్తాలను వేయాలి. వారికి transfers ఉండాలి. ఆ విధముగాచేస్తే క్రిందిస్థాయిలో అవినీతి తగ్గుతుంది. గ్రామాలలోని కూలీలు రైతులు యిచ్చే small saving శిస్తుల వసూళ్ళు సక్రమంగా జరిగి లంచగొండితనం ఉండదు పై స్థాయిలో జమీందారులను జాగీర్దారులను తీసివేస్తూ గ్రామస్థాయిలో పటేల్ పట్వారీలను తీసివేయనందువల్ల ప్రజాస్వామ్యమునకు ప్రయోజనంలేదు. మొట్టమొదట వంశపారంపర్య హక్కు కలిగిన పటేల్-పట్వారీల పద్ధతిని తీసివేసి గుమాస్తాలను నియమించి వారికి ట్రాన్స్‌ఫర్లు ఉండేటట్లు చేస్తే పంచాయతీ కమిటీలు సక్రమంగా పని చేస్తాయి. ప్రజాస్వామ్యం అభివృద్ధి చెందుతుంది. విద్యార్థుల సంఘాలు, మహిళా సంఘాలు వర్ధిల్లుతాయి. సూచనలను శ్రద్ధతో ఆచరణలో పెట్టాలని యీ సమయంలో మనవిచేస్తూ ఇంతటితో ముగిస్తున్నాను.

*شری مادھو راؤ (حوکل) — محترم صدر — آنریبل چیف منسٹر صاحب نے جو ڈیمانڈ پیش فرمائے ہیں میں اون کی تائید کرتا ہوں اور ساتھہ ہی ساتھہ حسب ہدایت صدر صاحب نہ صرف ان ڈیمانڈس پر بلکہ عام حالات کے سلسلہ میں بھی اپنے خیالات کا اظہار کرونگا۔ سال گذشتہ اور سال حال میں جب ہم اپنے ملک کی ترقی کے متعلق غور کرتے ہیں تو معلوم ہوتا ہے کہ ہمارا ملک ترقی کی راہ پر گامزن ہے۔ سال حال ہمارے ملک میں اگر کوئی بڑا انقلابی کام انجام پایا ہے تو ہمارے دیش میں پنچایت سمیتی اور ضلع پریشد کا قیام ہے۔ ان کے قیام سے رام راج کی بنیاد پڑچکی ہے۔ میں اس لئے حکومت کو مبارکباد دیتا ہوں۔ خاص طور پر متعلقہ منسٹر صاحب شری بوھماسد ریڈی کو مبارکباد دیتا ہوں۔

بجٹ اسپیچ کے سلسلہ میں میں یہہ عرض کرونگا کہ اس میں شك نہیں ہمارے ملك میں بڑے بڑے پراجکٹس اور بڑے بڑے تعمیری کام انجام پا رہے ہیں۔ یہہ ضروری کام ہیں۔ بجٹ اسپیچ میں فینانس منسٹر صاحب نے یہہ کہا ہے کہ سکریٹریٹ بلڈنگس اور اسمبلی کوارٹرس کی تعمیر کی جائیگی اور فتح میدان میں بھی کچھہ تعمیری کام انجام پائیگا۔ اس پر خرچہ کرنے کے متعلق منسٹر صاحب نے اپنی تقریر میں ذکر فرمایا ہے۔ اسکے متعلق میں یہہ عرض کرونگا کہ ساری ضروریات ملك کے لئے اہم ہیں۔ لیکن ہمیں یہہ دیکھنا چاہئیے کہ کونسی ضرورت زیادہ اہم ہے اور کونسی نہیں ہے۔ تعمیری کاموں کے سلسلہ میں جو غیر ضروری کام ہیں اون کی تعمیر اس وقت نہیں کرنی چاہئیے۔ کیونکہ ہم بڑے بڑے پلانس تیار کر رہے ہیں اگر ضروری کاموں کی بجائے غیر ضروری کاموں پر خرچہ کرینگے تو مشکلات پیدا ہونگی۔ منسٹر صاحب نے یہہ فرمایا ہے

کہ اسمبلی کوارٹرس کو عہدہ داروں کے مکانات میں تبدیل کیا جائیگا میں سمجھتا ہوں کہ ایسا کرنے کی بجائے موجودہ کوارٹرس کو ہی درست کرنا چاہئیے۔ اس کے علاوہ منسٹر صاحبان بڑے بڑے مکانات اور حویلیوں میں رہتے ہیں۔ بہتر تو یہہ ہوگا کہ دو دو منسٹر صاحبان ایک ایک مکان میں رہیں اس طرح جو مکانات بچ جائینگے وہ دفتری اغراض کے لئے استعمال ہو سکینگے۔ اور ہمارے پاس فاضل پیسہ رہ سکیگا جس سے مزید بلڈنگس کی تعمیر کر سکتے ہیں۔

ٹیکس کے متعلق میں پہلے بھی عرض کرچکا ہوں اور اب بھی عرض کرتا ہوں کہ ہمیں ٹیکسس کے ادا کرنے میں کوئی عذر نہیں ہے لیکن کہنا یہہ ہے کہ ہم جو بھی اخراجات کرتے ہیں وہ کفایت شعاری اور ایمانداری کے ساتھہ ہوں۔ ہم دیکھتے ہیں کہ غیر ذمہ دارانہ طریقہ پر خرچہ کیا جاتا ہے۔ اس سلسلہ میں سرپرائز چیکنگ اور نگرانی کی سخت ضرورت ہے۔ میں جب جنرل اڈمنسٹریشن پر اور ڈسٹرکٹ اڈمنسٹریشن پر غور کرتا ہوں تو بھیانک پرستھتی نظر آتی ہے۔ رشوت ستانی، بلیک مارکیٹنگ، اقرباءنوازی کو روکنے کی سخت ضرورت ہے۔ اس کے لئے سخت سے سخت قانون نافذ کرنے اور سخت نگرانی رکھنے کی ضرورت ہے۔ چونکہ یہہ کہا جا سکتا ہے کہ جنرل طور پر اس طرح کہنے سے کوئی فائدہ نہیں ہے اس لئے میں ایک دو نظریں پیش کرنا چاہتا ہوں۔ اس کا تعلق پولس کے محکمہ سے ہے۔ پٹن تھانہ کے پیچھے ایک موضع "حسا" واقع ہے۔ وہاں دن دھاڑے، پولس کے دستہ کی موجودگی میں چار آدمیوں کا قتل ہوتا ہے۔ وہ لوگ آکر کہتے ہیں کہ ہمارے قتل کا اندیشہ ہے۔ ہماری جان خطرے میں ہے۔ اور پولس سے حفاظت کی خواہش کرتے ہیں۔ اون کو لانے کیلئے پولس کا ایک دستہ بھیجا جاتا ہے تاکہ اون کو تھانہ لایا جائے۔ وہ لوگ کہتے ہیں کہ ہمارے پاس اپنی حفاظت کے لئے کوئی سامان نہیں ہے پولس کے پاس بھی کوئی سامان نہیں ہے اس لئے ہم کو گھروں سے نہ نکالا جائے۔ لیکن اس کے باوجود پولس کا دستہ اون کو باہر نکالتا ہے۔ جب گاؤں کے قریب آتے ہیں تو پولس کی موجودگی میں دن دھاڑے چاروں آدمیوں کا قتل ہو جاتا ہے۔ جب عدالت سشن میں یہہ مقدمہ پیش ہوتا ہے تو پورے ملزمین باعزت بری ہو جاتے ہیں۔ اس سلسلہ میں خامی عدالت میں ہے یا پولس میں ہے حکومت کا کام ہے کہ اسکی جانچ کرے اور اوسکو درست کرے۔ اگر ملک میں امن و امان بحال نہ رہے تو ہمارا کوئی پلان کامیاب نہیں ہو سکتا۔

چاول کی منتقلی کے سلسلہ میں جو بدعنوانیاں ہوتی ہیں اون کا ذکر بھی میں کرنا چاہتا ہوں۔ چاول کی منتقلی کے سلسلہ میں بارڈر پر باضابطہ طریقہ پر بارڈر فیس لی جاتی ہے۔ جو بارڈر فیس دیتے ہیں اون کو چاول منتقل کرنے کی اجازت دی جاتی ہے۔ جو لوگ فیس نہیں دیتے ہیں اون کو روک دیا

جاتا ہے۔ کبھی عدالت میں چالان بھی ہوتا ہے وہاں وہ لوگ گڑبڑ کرکے ضبط شدہ مال واپس حاصل کرلیتے ہیں اور بری بھی ہوجاتے ہیں۔ اس وجہہ سے میری خاص طور پر اپیل ہے کہ ان چیزوں پر سخت نگرانی رکھیں۔ اور ایسی بدعوانیاں نہ ہونے کا انتظام کریں۔

شری سورا مایا ــ کون لوگ یہہ فیس وصول کرتے ہیں؟

شری مادھو راؤ ــ پولس والے یہہ فیس وصول کرتے ہیں۔ یہی حال محکمہ تعمیرات کا بھی ہے۔ سڑکوں کی تعمیر کے لئے کافی رقوم منظور کی جاتی ہیں۔ لیکن تعمیر کرنے کے تھوڑے دنوں کے بعد ہی سڑکیں خراب ہو جاتی ہیں۔ انتظامی معاملوں کے متعلق مین یہہ عرض کرونگا کہ جب منسٹر صاحب یا سکریٹری صاحب کوئی احکام تحت کو جاری کرتے ہیں تو انکی تعمیل نہیں کیجاتی ہے۔ مین مشورہ دونگا کہ اس قسم کی دفتریت کو ختم کیا جائے۔ محکمہ زراعت کا تعلق ہمارے کاشتکاروں سے ہوتا ہے۔ لیکن اس محکمہ کی بھی وہی حالت ہے۔ سنہ ۱۹۴۸ء میں ہمارے پاس کھلی کا بھاؤ فی تھیلہ ٦ روپیہ ۴ آنے تھا۔ اب فی تھیلہ ۲۷ روپیہ ۸ آنے ہے۔ آپ اندازہ کرسکتے ہیں کہ بھاؤ میں کسقدر تیزی ہو گئی ہے اس کی وجہہ یہہ ہے کہ کھلی باہر بھیجی جا رہی ہے۔ اس وجہہ سے ریٹ زیادہ ہو رہے ہیں۔ کھلی زمین کی طاقت کےلئے نہایت اہم ہے۔ ہمارے پاس کمیکل کھاد زیادہ استعمال نہیں کیجاتی۔ اس وجہہ سے اس امر کی ضرورت ہے کہ اسکو باہر جانے سے روکا جائے۔ اس کے متعلق حکومت ہند کو سفارش فرمائی جا کر اسکو باہر جانے سے روکنے کا انتظام فرمایا جائے۔ اموینم سلفیٹ کے سلسلہ میں میں یہہ عرض کرونگا کہ سال گذشتہ ہمارے لئے کوٹا زیادہ تھا اسلئے سال گذشتہ کوئی شکایت نہیں تھی۔ لیکن سال حال اس سلسلہ میں بدانتظامی ہو رہی ہے۔ اموینم سلفیٹ کی بلیک مارکٹنگ ہو رہی ہے۔ کاشتکاروں کو وقت پر اموینیم سلفیٹ نہیں مل رہا ہے۔ اور کھلی کی قیمت بھی زیادہ ہو گئی اس لئے اس طرف توجہہ کرنے کی ضرورت ہے۔

رشوت ستانی اور اقرباء نوازی کے سلسلے میں ایک مشورہ حکومت کو دونگا۔ ہماری سابقہ حکومت میں سر مرزا اسمعیل کے زمانے میں جسطرح کا نظم و نسق تھا اوس قسم کا نظم و نسق چلانا چاہئیے۔ پہلے زمانے کے فائلس دیکھیں تو معلوم ہوگا کہ سر مرزا اسمعیل سکریٹریز اور کلکٹرس کے دفاتر کی سرپرائز چکنگ کیا کرتے تھے۔ منسٹر صاحبان اگر قبل از قبل اطلاع دیکر جانا چاہیں تو جاسکتے ہیں لیکن کبھی کبھی سرپرائز چکنگ اور نگرانی کی ضرورت ہے۔ گذشتہ بجٹ سشن میں مین نے عرض کیا تھا کہ تلنگانے میں جو وطنداری سسٹم رائج ہے اوس کو برخاست کیا جائے۔ کیونکہ جب ساری چیزیں جمہوری طریقہ پر چل رہی ہیں تو پھر اسکو بھی جمہوری بنانا چاہئیے۔

شری کے- وی- رنگا ریڈی صاحب نے فرمایا تھا کہ اس پر غور کیا جائیگا۔ لیکن اب تک اس پر غور نہیں کیا گیا۔ میری حکومت سے اپیل ہے کہ اس کے متعلق جلد از جلد قانون نافذ کیا جائے تو مناسب ہے۔ محکمہ آبکاری کے متعلق سے میں یہہ عرض کرونگا کہ آبکاری کو برخاست کرنے کے متعلق مدراس منسٹر صاحب نے یہہ فرمایا تھا کہ یہہ تلنگانہ کا مسلہ ہے۔ میں حکومت سے یہہ عرض کرونگا کہ اس مسلہ کو تلنگانہ ریجنل کمیٹی کے پاس بھیجا جائے تا کہ وہ اس پر غور کرسکے۔ ان خیالات کے اظہار کے بعد میں اپنی تقریر ختم کرتا ہوں۔

*శ్రీ కె. వెంకటరెడ్డి (నందిపాడు) అధ్యక్షా! మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ డిమాండును నేను బలపరుస్తూ కొన్ని విషయాలను మీ ద్వారా వారి దృష్టికి తీసుకురాదలచుకున్నాను. మన ప్రభుత్వము మన రాష్ట్రములో చాల అభివృద్ధి కార్యక్రమములను అమలుజరుపుతున్నది. ఇర్రిగేషన్‌లో కాని, విద్యలో కాని, యింకా ఇతర రంగాలలో కూడ అనేక అభివృద్ధి కార్యక్రమములను అమలుజరిపిస్తున్నది. కాని ఆఫీసర్లలోను ఏమీ మార్పులు రానందుకు మాత్రం చాల విచారంగా వుంది. రెండు మంత్రివర్గాలు మారినప్పటికీ వారిలో ఎంత మాత్రం మార్పురాలేదు. ఇప్పుడు వచ్చిన మంత్రివర్గంలో అంతా యువకులు, మంచి హుషారైన వారు వున్నారు కాబట్టి ఆఫీసర్లలో లంచగొండితనం, ఆఫీసులలో జరిగే జాప్యం కొంతవరకు తగ్గుతాయేమోనని అనుకొన్నాము. కాని మంత్రివర్గములు మారినకొలదీ లంచగొండితనం, ఆఫీసులలో జాప్యం యింకా ఎక్కువవుతున్నాయి కాని ఏ మంత్రివర్గము వాటిని మాన్పించటానికి ప్రయత్నించటంలేదు. పాపం, మంత్రులు విరామంలేకుండా పర్యటన చేస్తూ వుంటారు. పర్యటన చేయవలసినదే కాని ఆ పర్యటనలో స్వయంగా ప్రజల కష్ట సుఖాలను తెలుసుకోవాలి. కాని వారు ఏదో జిల్లా హెడ్ క్వార్టర్స్‌కు పోవటం, అక్కడి ఆఫీసర్లు చెప్పిన మాటలను వినటం తప్పితే ప్రజల వద్దకు స్వయంగా వెళ్ళి వారి కష్టాలను వినటంలేదు. ఈ ప్రజాప్రభుత్వములో ప్రజలచేత ఎన్నుకోబడినప్పుడు వారి కష్టసుఖాలను స్వయంగా తెలుసుకోవలసిన బాధ్యత మంత్రులపై వుంది. వారే స్వయంగా ప్రతిచోటకు వెళ్ళి ప్రతి case ను స్వయంగా విచారించమని నేను చెప్పటంలేదు. ఒక్క case ను officers ను దగ్గరపెట్టుకొని deal చేస్తే లంచగొండితనం పోతుందని నా నమ్మకం. ఒకటి రెండు చోట్ల ఆ విధంగా చేస్తే 'మంత్రి వచ్చి స్వయంగా చూస్తాడేమో' అనే భయం ఆ ఆఫీసర్లలో కల్గుతుంది.

*(Mr. Speaker in the Chair)*

ఈ వాడు forest లో పర్మిషన్ లేకుండా తెగ్గొట్టిన plots ఎన్నో వున్నాయి. అక్కడి officers ఏమి తెగ్గొట్టబడలేదని చెప్పినా అక్కడకు వెళ్ళి

చూస్తే కొట్టిన మొదళ్ళు ఎన్నో కన్పిస్తాయి. మంత్రిగారు నాతో వస్తే స్వయంగా వాటిని చూపిస్తాను. అప్పుడు ఆఫీసర్లమీద ఏమి చర్యతీసికొంటారో చూస్తాము పుస్తకాలలో ఇన్ని ఎకరాల forest అని వ్రాసి వుంటుంది కాని నాశనంకాని forest లు ఎక్కడా లేవు ఉదయగిరి తాలూకాలో నాశనమైన forests ను నేను చూపిస్తాను ఒకసారి మంత్రిగారు స్వయంగా వచ్చి చూస్తే వారికే అన్ని విషయాలు తెలుస్తాయని మనవిచేస్తున్నాను ప్రజాప్రతినిధులైన మంత్రులు ప్రజల కష్టాలను విన్పించుకోవాలి

ఇక **Police Department** గురించి కొన్ని విషయాలు చెబుతాను. పోలీసు డిపార్టుమెంటులో లంచగొండితనం విపరీతంగా వుంది. అవినీతి పరులైన ఆఫీసర్లను మెట్టప్రాంతాలలో—ఉదాహరణకు నెల్లూరు జిల్లాలోని కోవూరు మొదలైన ప్రాంతాలలో—వేస్తే చాలా ప్రమాదకరము. అటువంటి చోట్ల అవినీతిపరులైన ఆఫీసర్లను వేస్తే లంచగొండితనం యింకా ఎక్కువ అవుతుంది. వారిని ముందుపడిన ప్రాంతాలలో వేస్తే అక్కడ చదువుకొన్నవారు, పెద్దవారు వుంటారు. కనుక అక్కడ లంచం తీసుకొనటానికి ఆ ఆఫీసర్లు భయపడతారు. ఎవరైన ఒక అవినీతి పరుడైన ఆఫీసరుగురించి మేము D. S. P. తో చెప్పుకొంటే 'మాకు ఆయనకు సరిపడటంలేదు కనుక transfer చేయమంటున్నామని' ఆయన అనుకొంటారు. మేము చెప్పినపుడు దానిని విచారణ చేయాలి మేము మా స్వలాభానికి, ఊరికే ఏ కారణములేక transfer చేయవలసినదని చెప్పము. ఉదయగిరిలో సర్కిల్ ఇన్స్పెక్టర్ వున్నాడు. ఆయన ఎంత లంచం తీసికొంటున్నాడో చెప్పటం కష్టం. ఎవరిని అడిగినా నిజం చెప్పరు. ఎందుకంటే ఇచ్చినవాడికి కూడా శిక్షపడుతుందనే భయంవల్ల ఎవరూ చెప్పరు. ఒక పెద్ద ఆఫీసరు (అతను ఆఫీసరని తెలియకూడదు) నా వెంట వస్తే ఎవరెవరు ఎంత ఇచ్చారనేది చెప్పించి రుజువుచేయిస్తాను. అటువంటి వారిని పెద్దపెద్ద రెడ్లు, చదువుకొన్నవారు గల ప్రాంతాలలో వేయటం చాలా అవసరమని భావిస్తున్నాను. ఉదయగిరి తాలూకాలో ఇర్రిగేషన్‌కు సంబంధించిన గండిపాలెం ప్రాజెక్టు వుంది. అది కృష్ణదేవరాయల కాలంలో నిర్మించబడింది. ఈ మధ్య నరశింగరావుగారు దానిని స్వయంగా చూశారు. దానిని పూర్తిచేయాలని ఎన్ని సార్లు చెప్పినా ఇంతవరకు investigation కూడా జరపలేదు. ఉదయగిరి తాలూకా చాలా వెనుకబడిన ప్రాంతం. కావలి-కనుపూరు కాలువ అనే పెద్ద స్కీము వుంది. దానిని 'కావలి-కనుపూరు' అన్నారు కాని 'కనుపూరు-కావలి' అని అనలేదు. కాని కనుపూరు స్కీము sanction అయినట్లు కావలి స్కీము sanction కానట్లు తెలుస్తోంది. ముందు కావలి ఆ తరువాత కనుపూరు కనుక కావలిని కూడా అమలు జరిపించాలని నేను కోరుతున్నాను.

కల్లు, సారాయి ఈ నాడు మెట్టప్రాంతాలలో విపరీతంగా వాడబడుతున్నాయి. మెట్టప్రాంతాలలో బట్టీలను ఎక్కువగా పెట్టడం జరుగుతోంది. ఆ నిషేధాన్ని గట్టిగా అమలుజరుపాలని మనవిచేస్తున్నాను. గ్రామాలలో ఒక ఇంటిలో కాస్తుంటే ప్రక్కింటి ఆయన చెప్పడు. చెప్పితే కాచిన వ్యక్తి త్రాగిన వ్యక్తి వచ్చి చెప్పిన వ్యక్తిని తిడతారు అందుచేత ఒకటి, రెండు గ్రామాలలో నేరం జరిగినపుడు సాముదాయక జరిమానాలు వేస్తే అసలు వూరిలో ఇటువంటివి జరుగకుండా పోతాయి. బ్రిటిష్‌వారి ప్రభుత్వం వున్నప్పుడు తెనాలి స్టేషన్‌ను తగులబెట్టారు. అప్పుడు ఆ ప్రభుత్వం తగులబెట్టిన వారికి, పెట్టని వారికి అందరికీ సాముదాయక జరిమానాలు విధించింది. అదేవిధంగా కల్లు, సారాయి లేకుండా చేయాలంటే సాముదాయకమైన జరిమానాలు వేయటానికి వీలుంటేదేమో చూడవలసినదిగా ప్రార్థిస్తూ ఇంతటితో సెలవుతీసికొంటున్నాను.

*శ్రీ ఎస్. వి. కె ప్రసాద్ (చెన్నూర్) అధ్యక్షా, నిన్నటి దినము ఆర్థిక మంత్రిగారు మాట్లాడుతూ ప్రభుత్వ విధానములో చాలా అవినీతి ప్రబలిందన్న సంగతి నిజమేనని...

మిష్టర్ స్పీకర్ : ఇకముందు ప్రతిదినము ఉదయము 8-30 నుంచి మధ్యాహ్నము 1-30 నిమిషములదాకా ఉంటుంది. ఈ దినము కూడ 1-30 నిమిషముల దాకా ఉంటుంది. కాబట్టి ఈ విషయము సభ్యులకు తెలియ జేస్తున్నాను.

శ్రీ ఎస్. వి. కె. ప్రసాద్: దానికి ఉదాహరణ చెప్పాలంటే, ముందు **Police department** తీసుకుందాము **Prohibition** అనేది పోలీసు డిపార్టుమెంటుకు **handover** చేసిన తరువాత, ముఖ్యంగా ఆంధ్రప్రాంతములో జరిగే విషయములు చూస్తే, పోలీసు ఉద్యోగస్థుల **morale** చాలామటుకు పతనము అయిపోయే పరిస్థితి వచ్చింది గనుక, మరల ఆ శాఖను పోలీసువారి వద్దనుంచి తీసి ఇతరులకు ఒప్పగించాలని ప్రభుత్వము నిర్ణయించినట్లు మంత్రిగారు చెప్పారు. ఈ **Prohibition** అనేది **police** శాఖక్రింద ఉండడమువల్ల **morale** తగ్గిపోవడమే కాకుండా, అసలు పోలీసు విధానాలను గురించి ప్రభుత్వము ఆలోచించిందా అంటే, ఆ విషయమును గురించి మంత్రిగారు చెప్పలేదు. నాకు తెలిసినంత వరకు పోలీసు విధానము ఎప్పటి మాదిరిగానే నడుస్తున్నది. **Improvement** ఏమీ లేదని తెలుస్తున్నది. ఈ విషయమును గురించి ఆలోచిస్తే, ప్రతి నిత్యము ప్రతి చిన్న విషయములోను అవినీతి సమస్యలు వస్తూనేఉన్నవి. పోలీసు డిపార్టుమెంటులో జిల్లా అధికార్ల దగ్గరనుంచి క్రింది **category** వరకూ వారు జరిపే కార్యకలాపాలలో అవినీతి లేనటువంటి విషయమే లేదు. ఎక్కడ చూచినా న్యాయాన్యాయములు విచారించకుండా

పెద్దపెద్దవారికి, కాంగ్రెసు తరపున ఉన్నవారికి అనుకూలముగ, వారియొక్క ప్రాబల్యమే దృష్టిలోపెట్టుకునో, లేకపోతే పై అధికార్లకు పార్టీ దృక్పథముతో వచ్చిన వత్తిడినేత, అందుకు లోబడవలసివచ్చినందువల్లనో అన్యాయముగ ప్రవర్తించడముజరుగుతున్నది ఇలాంటివిధానములు అరికట్టటానికి ప్రభుత్వము ఎలాంటి పక్రమచర్య కూడ తీసుకోవడములేదు. ఈ అక్రమాదులను గురించి ప్రభుత్వానికి ఎన్నిసార్లు తెలియజేసినను, వాటిని విచారించకుండా కాలయాపనము చెయుట జరుగుతున్నది కాలయాపనము కూడ పరిమితి లేకుండా నెలల తరబడి జరుగుతున్నది ఉదాహరణలు చెప్పాలంటే చాలా ఉన్నవి ఒక విషయమును గురించి ముగ్గురు M.L.A. లు Home Minister గారి వద్దకు వెళ్ళి represent చేసినప్పటికినీ, ఇంతవరకు విచారణయే జరిపించలేదు. విచారణ జరపకపోగా, విచారణకు ఆస్కారము ఉన్నది, లేదు అనేదికూడ తెలియజేయ లేదు ఒక్క ఉదాహరణ ఈ దినము మీ దృష్టికి తెస్తున్నాను ములుగ్ తాలూకాలో Circle Inspector చేసిన పనులను గురించి చెబుతున్నాను. రాజకీయ కార్యకర్తలను బహిరంగముగ బేడీలువేసి తప్పు ఉన్నదా, లేదా అనేది విచారించకుండా, వారిని అగౌరవపరచాలనే ఉద్దేశ్యముతో, వారియొక్క ఎదురు కక్షిదార్ల ఎదుట వారి వీధులలోకుండా త్రిప్పి తీసుకొని పోయినారు. ఆ ఘటనను గురించి ఈ దినము మీ ద్వారా మరల మంత్రిగారికి తెలియజేస్తున్నాను. ఈ ఘటనను గురించి ఆనాడే మంత్రిగారికి represent చేశాము. దాని మీద వారు చర్యకూడ తీసుకోలేదు. కనీసము విచారణ అయినా జరిపించలేదు. అక్కడఉన్న Sub-Inspector ఒకపక్షము వైపుకుచేరి వీరిమీద కక్ష సాధించుచున్నారని పై అధికార్లకు కూడ తెలియజేశాము. కాని ప్రయోజనము లేకపోయింది. ఫలానా Sub Inspector ఫలానాతప్పు చేస్తున్నాడని represent చేసినప్పుడు, పై అధికార్లు అయినా విచారించి మందలించడము జరిగితే బాగా ఉండేది. అలాంటిది ఏదీ చేయకుండా పోవడమువల్ల, మీరు మమ్ములను చేసేది ఏమిటిఅనే ధీమాతో ఆయన మరింత అక్రమ చర్యలకు దిగనారంభించాడు. M. L. A. లు వంటివారు వెళ్ళి ఫిర్యాదు చేసినప్పుడు దానిమీద కొంత చర్య గాని, విచారించి ఉంటే మందలించడము గాని జరిగితే, పరిస్థితి కొంచెము మెరుగుగా ఉండేది. అలాంటిది ఏమీలేదు. పై అధికార్ల సంగతి ఎట్లాఉన్నా Last grade పోలీసులు కూడ M. L. A. లు అంటే భయముగాని, గౌరవము కాని చూపించరు. దీనివల్ల ఆయాచోట్లలో ఎలాంటి వాతావరణము ఉంటుందో మీరే అర్థము చేసుకోవచ్చు. ఇంతేకాదు. మరొక ముఖ్యమైన ఉదాహరణ మీ దృష్టికి తెస్తున్నాను. ఎక్కడైనా పంచాయతీ బోర్డు ఎన్నికలు జరుగుతూన్నపుడు పోలీసువారు, వారి అధికార్లు, గ్రామ పెత్తనందార్ల వైపు, కాంగ్రెసు కార్యకర్తల వైపు, ప్రభుత్వముతో influence ఉన్నవారివైపు

తప్ప న్యాయముగ వారి duty వారు చేయరు. ములుగ్ తాలూకా వెంకటాపురం అనే గ్రామములో ఎన్నికలు జరిగినప్పుడు అధికారపక్షము తరపున candidates అన్ని రంగములలోను ఎన్నికలలో ఓడిపోయారు Cooperative Society విషయములో ఓడిపోయారు. Grain Bank విషయములో ఓడిపోయారు. పంచాయతీబోర్డు ఎన్నికలలో ఓడిపోయారు. దీనియొక్క పర్యవసానము ఏమిటంటే, వారు గెలిచిన పార్టీ వారిమీద ఏదో ఒక ఆరోపణ కల్పించి పోలీసువారిని పంపడము జరిగింది. ఇట్లా కొన్నాళ్ళు జరిగిన తరువాత పోలీసువారు ఆ దరఖాస్తులు అన్నీ జమచేసి, ఒక్కసారిగా 33 గురి మీద security cases మానుకోట డిప్యూటీ కలెక్టరు ముందు Sub-Inspector పెట్టారు. మానుకోటకు ములుగుతాలూకా వెంకటాపురముకు చాలదూరము. పోయిరావాలంటే చాలా ఖర్చులు అవుతాయి. ఈ security cases పెట్టినందువల్ల కోర్టువారు వేసే వాయిదాలకు పోవడము, రావడము మరల వాయిదాపడడము జరిగితే. చివరికి ఆ ఖర్చులు భరించలేక పార్టీలు పోయి ఆ Sub Inspector కాళ్ళమీద పడి, తమమీద కేసు లేకుండా చేయండి అని లొంగిపోయారు. కాబట్టి ఈవిధముగ ఆ Sub Inspector ఎదురు కక్షిదార్లను బాధిస్తూ కక్ష తీర్చుకుంటున్నాడు. ఈ విషయము అంతా I. G P. గారి నోటీసుకుకూడ తెచ్చాను. నారాయణరెడ్డిగారు ఇంకా కొందరు వెళ్ళి స్వయముగ పోలీసు అధికార్లుచే అక్రమచర్యలు జరిపించుతున్నారని, రెండు మూడు కేసులను I. G. P. గారికి విన్నవించినను వారిమీద ఏలాంటి చర్యకూడ తీసుకోలేదు పై అధికార్లతో చెప్పారని మరింత కక్షవహించి, చెప్పినవారిని, వారి తరపున ఉన్నవారిని కేసులు పెట్టి బాధిస్తున్నారు. ఏదైనా నగ్నసత్యము ఉన్న కేసులగతి ఇక్కడ శాసనసభ ఎదుట మంత్రిగారి నోటీసుకు తెస్తే, న్యాయము జరుగుతుంది అని ఇక్కడ చెప్పడము జరుగుతున్నది. ఇలాంటివి సర్వసాధారణముగ ప్రతినిత్యము జరుగుచున్నవి. మంత్రిగారి దృష్టికి తెచ్చిన కేసులలోనైనా, విచారణ జరిపించి, తప్పుచేస్తున్న ఆ అధికార్లమీద చర్యతీసుకుంటే, అక్కడ గ్రామాలలోని పరిస్థితులు కొంత బాగుపడగలవు. పోలీసు administration లో కొంత మార్పువచ్చే అవకాశము ఉండగలదు. మరొక ఉదాహరణ చెబుతున్నాను. చంద్రశేఖరరావుగారు అని ఒక సర్కిల్ ఇన్స్పెక్టరు ఉండేవారు. ఆయన కరీమ్‌నగర్ జిల్లాలో పనిచేసినప్పుడు, ఆయనమీద ఏవేవో ఆరోపణలు వచ్చి, చివరికి విచారణ చేయడము మూలంగా ఆయన dismiss అయినారు. ఇది జరిగి ఇప్పటికి నాలుగు, అయిదు సంవత్సరములు అయినది. కాంగ్రెసు ప్రభుత్వమువల్ల dismiss అయిన ఆ సర్కిల్ ఇన్స్పెక్టరు ఈ రోజులలో ఖద్దరు వస్త్రములు ధరించి, నేను కాంగ్రెసు నాయకుడను, కాంగ్రెసు వాదిని అని ప్రజలలో ప్రచారము సాగిస్తున్నాడు. కాంగ్రెసు ప్రభుత్వము చేత dismiss

అయిన ఆయన ఈనాడు కాంగ్రెసువాది. కాంగ్రెసు నాయకుడు ఏ విధముగ అయినాడో, ఆయనకు ఆ బిరుదు ఎట్లా వచ్చిందో గుర్తించాలి. తను పోలీసు డిపార్టుమెంటులో చేసిన అవినీతి పనులకు dismiss అయినమాట మరచిపోయి బజార్ల వెంట తిరగడము శోచనీయము. ఆ రోజున M.L.A. గారు ఎవరో ఆయన మీద complaint చేశారట. ఇలాంటి వ్యక్తులను ప్రభుత్వము ఏ విధముగ సమర్థిస్తున్నదో అర్థము కావడములేదు. కాబట్టి పోలీసు administration లో మార్పులు తేవాలని కోరుతున్నాను. ఇలాంటి కేసులలో Ante-Corruption Tribunal వేసి, చాలా గట్టిగా చర్యలుతీసుకుంటామని మంత్రి గారు చెప్పారే కాని, క్రియలో శూన్యముగ కనబడుతున్నది. మార్పులు తెచ్చినప్పుడే, మార్పులు ప్రభుత్వము చేసింది అని అనుకోవడానికి వీలు అవుతుంది. లేకపోతే లేనట్లే. ప్రభుత్వము ఇకముందు అయినను పోలీసు డిపార్టుమెంటులో జరుగుతున్న అవినీతి చర్యలు అరికట్టించడానికి ప్రభుత్వం వెంటనే చర్య తీసుకుంటుందని ఆశిస్తూ విరమిస్తున్నాను.

*శ్రీ సి పి. తిమ్మారెడ్డి (సిర్వేల్) అధ్యక్షా, ఆర్థికమంత్రిగారు 1960-61 సంవత్సరమునకు ప్రవేశపెట్టిన బడ్జటును, గౌ॥ సభ్యులు చాలామంది మెచ్చుకున్నారు. ఇది, చాలా మంచి బడ్జటు అని చెప్పి వారియొక్క ఆహ్లాదము చూపించారు. సంతోషమే. ఇందులో గత సంవత్సరము కొన్ని పనులు చేయకపోవడమువల్ల కొంత అసంతృప్తిని కూడ వెలిబుచ్చారు. ఈ బడ్జటులో చూస్తే ప్రభుత్వము యొక్క ఆదాయము 85 కోట్లకు పెరిగిందని తెలుస్తున్నది. అంతేకాదు. పెట్టుబడి విధానము ఎట్లా ఉన్నదో పరిశీలిస్తే, అదికూడ పెరిగింది. ఎక్కువ పనులు జరిపించకపోయినప్పటికినీ, మొత్తముమీద అభివృద్ధి బాగానే ఉన్నది. కాని అసంతృప్తి కూడ ప్రజలలో లేకపోలేదు. పెద్దపెద్ద ప్రాజెక్టులు కట్టించడము ప్రభుత్వము తలపెట్టింది. పనులు సాగుతున్నవి. పోచంపాడు ప్రాజెక్టు అనండి, శ్రీశైలం హైడ్రో ఎలెక్ట్రిక్ ప్రాజెక్టు అనండి, లేకపోతే ఎరువుల ఫ్యాక్టరీ అనండి, కళాశాలలు అనండి—వీటిమీద ప్రభుత్వము ధనము వ్యయముచేస్తున్నది. చూస్తున్నాము, రోడ్లు వేస్తున్నారు, రోడ్లు వేస్తున్నారే కాని అవి మారుమూల గ్రామాలకు అందుబాటులో లేవు. కాని అక్కడఉన్న పరిస్థితులు చూస్తే ప్రజలలో అసంతృప్తికి కారణము లేకపోలేదు. తృప్తిపడటానికి ఆయా ప్రాంతీయ ప్రజలు ప్రాంతీయ అవసరమును బట్టి ఏది ఆశిస్తారో అది జరగకపోతే వారు అసంతృప్తిపడక మానరు. అవి జరిగితేనే తృప్తిపడినట్లు, లేకపోతే లేదు.

ముఖ్యంగా నేను మారుమూలల్లో ఉన్నటువంటి పల్లెలను గురించి సవిస్తరంగా చెప్పడానికి ప్రయత్నం చేస్తాను. పల్లెల్లో ఉన్నటువంటి వాళ్ళ

యొక్క అవసరాలేమిటో, వాళ్ళ యొక్క ఇబ్బంది లేమిటో తెలుసుకొని, వాళ్ళ యొక్క అవసరాలు మొట్టమొదట తీర్చాలి. తప్పకుండా వాళ్ళను దృష్టిలో పెట్టుకోవలసి యుంటుంది. వారి యొక్క అవసరములను గురించి విన్నవించుకొనుటకు, వారు ఎక్కడో దూరంగా ఉండే towns కు గాని, cities కు గాని, పెద్ద ఉద్యోగస్తుల దగ్గరకు గాని వెళ్లడానికి వారికి వీలుకాదు. కనుక వాళ్లకు అన్ని ఉండేటట్లు, కావలసిన అవసరాలు, పనులు జరుగునట్లు పథకాలు కావాలి. అదే decentralisation. వాళ్లకు ఉన్నటువంటి అవసరాలేమిటో వాళ్ళ పరిస్థితి ఏమిటో ఆయా ప్రాంతాలకు ఉద్యోగస్థులు వెళ్ళి వాళ్లకు ఎలాంటి ఇబ్బందులున్నాయో తెలుసుకుని అక్కడి పనులు జరిపించే విధానం అమలులో పెడితే తప్ప, లేకపోతే decentralisation అనిపించుకోదు. కాబట్టి గ్రామాలను ముఖ్యంగా ప్రభుత్వము దృష్టిలో పెట్టుకోవాలి. ఇపుడు వచ్చినటువంటి నూతన మంత్రివర్గం అవలంబిస్తున్న పంథాను బట్టి చూస్తే నాకు చాలా సంతోషమౌతుంది. Planning Minister శ్రీ పి. రంగారెడ్డిగారు మొన్న ఒక ప్రాంతానికి వెళ్ళినపుడు, ఆ ప్రాంతములో ఉన్నటువంటి ప్రజలనందరిని పిలిపించి, ఎక్కడెక్కడ ఏ అవసరాలు ఉన్నాయి, ఏ ఏ ఊర్లకు ఏమేమి కావాలి, బావులు కావాలా, నీటి వనరులు కావాలా, రోడ్లు ఎక్కడెక్కడ కావాలి, వారి అవసరా లేమిటి, వారి ఇబ్బందు లేమిటి అని అక్కడ అందరిని కూర్చోపెట్టి విచారించి, అక్కడ ఉండేటటువంటి departmental వారిని కూడా అక్కడకే పిలిపించి, ఈ పనులు చేయకపోవడానికి కారణ మేమిటి, అందులో ఉన్నటువంటి అడ్డంకులు ఏమిటి చెప్పండి అని విచారించి వున్న పరిస్థితి ప్రజలకు తెల్పుతున్నారు అనేటటువంటి విధానం చాలా బాగుంది కాని చెప్పిన పనులు తప్పక జరగడానికి చూడాలి. అట్లాగే మన Health Minister గారు కూడా జిల్లా conferences పెడుతున్నారు. Health కు సంబంధించినంతవరకు ఆ యా జిల్లాల్లో ఏమేమి కావాలి, ఎక్కడేమి defects ఉన్నాయి, వాటికి ఏమి చేస్తే బాగుంటుంది అని ఆ conferences లో అభిప్రాయాలు తీసుకొని ఆ విధంగా రూపొందిస్తున్నారు. అట్లాగే ఇతర మంత్రులు కూడా ఆ యా ప్రాంతాలకు వెళ్లినపుడు అక్కడ సందర్భానుసారంగా, ఆ పరిస్థితులకు అనుగుణ్యమైనటువంటివి చేయించాలని కోరుతున్నాను.

అన్నిటికంటె ప్రధానంగా చెప్పవలసింది, మా ప్రాంతానికి సంబంధించినంతవరకు. కొన్ని విషయములు తెలుపవలసి యున్నది. ఎన్నో రోజులనుంచి agitate చేస్తున్నాము. మా ప్రాంతములో మరంవారి చెరువు అని ఒకటి ఉన్నది. దానికి జర్మనీదేశంవాండ్లు అయిదు లక్షల రూపాయలు ఇస్తా

మన్నారు. దానికి **estimate** 16 లక్షల రూపాయలు ఉన్నది. కాని, దానికి జర్మనీ గవర్నమెంటువాళ్ళు ఏదో ఉచితార్థంగా 5 లక్షల రూపాయలు ఇస్తామన్నప్పటికి కూడా దానిని తొందరగా **take up** చేయలేదు. **Plans** వగైరా తయారుచేసేదానికి కూడ పూనుకోకుండా ఉన్నారు. ఎందుకో అర్థం గావడంలేదు. అట్లాగే అక్కడ మహాదేవపురంనుంచి బాగాలమర్తికి ఒక రోడ్డు ఉండే విషయం గురించి చాలాకాలంనుంచి **agitate** చేస్తున్నప్పటికినీ, ఇంత వరకు దానిని విచారించేవారు లేరు ఆ విధంగా చాలా జాప్యమగుతున్నాయి అందువల్ల యీ **House** లో **general** గా ఉద్యోగస్థుల గురించి చాలా **complaints** చేస్తున్నారు. ఇప్పుడుఉద్యోగస్థులలో చాలామార్పు రావాలని ప్రతి వారు కోరుతున్నారు. ఏ కారణంచేతనైతే నేమి, ఆఫీసులలో వ్యవహారాలు చాలా ఆలస్యంగా జరుగుతున్నాయి అంతేకాదు, అవినీతి ప్రబలిపోతున్నది. ఈ అవినీతికి కారణం ఏమిటి? కేంద్రములో ఉన్నవారు మొదలుకొని రాష్ట్ర ప్రభుత్వం వరకు యోచిస్తున్నారు దీనిని అందరు బాగా ఆలోచించి పరిష్కరిస్తే తప్ప దేశం బాగుపడడానికి వీలులేదు. ఇప్పుడు నీతి నిజాయితి ప్రజలలో తగ్గిపోయింది. నీతి నిజాయితీ పెరగాలి. ఒక వనము బాగుండాలి, ఆనంద కరంగా ఉండాలి, ఆహ్లాదకరంగా ఉండాలి అనుకొంటే అందులోని ప్రతి చెట్టును కూడా మనం సక్రమమైనమార్గంలో పోషించి ఆహ్లాదకరంగా రూపొందించితేనే తప్ప, ఆ వనము ఎట్లయితే బాగుండందో, అట్లాగే ప్రతి వ్యక్తిలో కూడా, ఒక విధమైనటువంటి మార్పు వస్తేనే తప్ప దేశం బాగుపడడానికి వీలులేదు. ప్రతివాడు కూడా ఈ ప్రపంచములోకి నేను ఎందుకు వచ్చాను అని అనుకోవాలి. "జన్మ మృత్యు జరా వ్యాధి దుఃఖ దోషాది దర్శనం" అన్నారు. అంటే ఏమిటి? "నేను ఒకప్పుడు పుట్టాను, ఒకప్పుడు మరణిస్తాను, నాకు ఇక్కడ ఉన్నటువంటి కాలము చాలా తక్కువ, ఎంతోమంది పెద్దపెద్ద దేశనాయకులు, దేశ సేవకులు దినమొకరు పోతున్నారని వింటున్నామే! అట్లాగే మనం కూడా ఉండము, చక్రవర్తులు వెళ్లారు, రాజాధిరాజులు వెళ్లారు కాబట్టి మనం కూడా ఒకప్పుడు వెళ్లుతాము. అంతేకాకుండా మనకు వృద్ధాప్యము అనేది వస్తుంది, రోగాలు వస్తాయి, స్థిరమైనటువంటిది కాదు ఈ ప్రపంచము, దీంట్లో ఏదో కొన్నాళ్ళు ఉండవలసిందే, తరువాత వెళ్ళవలసిందే" నని అనుకొన్నప్పుడు, ఒక విధమైన వైరాగ్యం కలుగుతుంది. వైరాగ్యం కలిగితేనే తప్ప నీతినిజాయితీ, పెరగడానికి వీలులేదు. అందుకనే "వివేకము, వైరాగ్యము, షట్కసంపత్తి ముముక్షుత్వము" అన్నారు. కనుక ఇప్పుడేమి కావాలి? దైవభీతి అయినా కావాలి లేదా ప్రభుత్వ భీతి అయినా కావాలి, పెద్దల భీతి అయినా కావాలి, లేదా ఎవరైనా చూస్తే ఏమనుకొంటారో అనే ప్రజా భీతి అయినా కావాలి. ఇప్పుడు దైవభీతి అనేది పోయింది. దాన్నిగురించి అనుకొనేవాడు లేడు. ఏకే,

ప్రభుత్వ భీతి అంటే, ఏదో influence చేసో లేక ఏదో లంచాలు ఇస్తే సరిపోతుందిలే, 15 వేల ఆదాయం వచ్చేటట్లుంటే, ఒక వెయ్యిరూపాయలు ఇస్తే సరిపోతుందని అనుకొంటున్నారు. ఈవిధంగా ఈ నీతినిజాయితీ దిగజారిపోవడం బట్టి ఎవరు ఏమిచేస్తున్నారో అర్థంకాకుండా ఏదో దొర్లిపోతున్నామన్నమాట. పై పెచ్చు, ఇటువంటిమాటలు చెప్పేవాళ్ళనుకూడా ఇదేదో వేదాంతం మాట్లాడుతున్నాడని లేక పిచ్చిభాష మాట్లాడుతున్నారని అనుకుంటారు. అంటే, మనము ఎంతదుర్గతిలోపడినామో ఆలోచించండి ఒక offence చేసేవాడు మొట్టమొదట తను చేసేది తప్పు అని అనుకొంటే తప్ప అది rule కు, ధర్మానికి వ్యతిరేకం అని అనుకొంటేతప్ప, దానిని వదలడు. అదిచేయడం తప్పుకాదని అనుకొన్నప్పుడే ప్రతివాడుచేస్తాడు. అది అజ్ఞానియొక్కపంథా అటువంటిపద్ధతి Departmental Heads ఐనటువంటి వారిలో, గవర్నమెంటులో ముఖ్యమైనటువంటి అధికారులలో ప్రతివ్యక్తిలోను అగుపడుతున్నదంటే, అది చెప్పుకోడానికి కూడా చాలా చిన్నతనమైన విషయము అని చెప్పటకు ఏ మాత్రం సందేహంలేదు ఇది నేను చెప్పడమేకాదు. ఇది నగ్నసత్యము, ప్రతివారు ఒప్పుకొంటున్నారు ప్రతివారు చెప్పుతున్నారు కాని దానిని ఎట్లా రూపొందించేది అనేది సమస్య కాబట్టి ముఖ్యంగా ఈ Departmental Heads ఎక్కడైనా ఏదైనా పొరబాటు ఉంటే, అంతకంటే offence లేనే లేదన్నమాట. ముందు ప్రభుత్వములో ఉన్నటువంటి మంత్రులు, అంతే కాకుండా Departmental Heads సక్రమమైన మార్గాలలో ఉండవలెను. వారిలో ఎవరిదగ్గరైనా ఏదైనా లోటుపాటు జరుగుతున్నదంటే, దానిపైన గట్టిచర్య తీసుకొని వారిని ఆ స్థానం నుంచి తప్పిస్తేతప్ప గత్యంతరం లేదు అధికారులు సక్రమంగా ఉంటేనే వారిక్రింద ఉన్నటువంటి ఉద్యోగస్తులు కూడ సక్రమంగా ఉండేదానికి అవకాశం ఉంటుంది కాబట్టి, మొట్టమొదట, ఈ Departmental Heads ఏ విధంగా ఉన్నారు, వాళ్ళయొక్క policy ఏమిటి అని తెలిసికొని, అవసరమైతే వారిమీద C. I. D. లను వేసి వాళ్ళ స్థితిగతులు, వాళ్ళకథ అంతా ఏమిటో తెలుసుకొని ఆలోచిస్తేనే తప్ప లేకుంటే ప్రయోజనంలేదు. అదేవిధంగా ఆ అధికారులు వాళ్ళ క్రింద ఉండేటటువంటి ఉద్యోగస్తులమీద కూడా అజ్మాయిషీ చేస్తేతప్ప సాధ్యంకాదు. కేవలం కష్టపడి ఆర్జించేటటువంటి రైతుల నుంచి పన్నులరూపకంగా వసూలు చేసేటటువంటి డబ్బును ప్రభుత్వములోని ఉద్యోగస్తులకు వినియోగిస్తూ, వారివల్ల ప్రజలకు ఏమీ ప్రయోజనం లేకుండా, వారు ఆ డబ్బుతో బాగా తిరుగులాడుతూ వినోదాలకు ఖర్చుపెడుతూ సంతోషాన్ని అనుభవిస్తున్నారంటే అది చాలా అసహ్యమైనటువంటి విషయం అని చెప్పడానికి సందేహంలేదు. కాబట్టి వీటన్నింటిని దృష్టిలో పెట్టుకోవాలి. ముఖ్యంగా prohibition లో కూడా పొరబాట్లు లేకపోలేదు. పోలీసు డిపార్టుమెంటులో కూడా పొరబాట్లు

లేకపోలేదు. అట్లాగే అగ్నిమాపక డిపార్టుమెంట్లలో పొరబాట్లు లేకపోలేదు. కాబట్టి ప్రభుత్వము మొట్టమొదట ఈ విధంగా పరిస్థితి ఎందుకని ఆలోచించి నీతినిజాయితికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి. నేటి రోజులలో ఇంకో దోషము కూడా ఉన్నది ఎక్కడ జూచినా టక్కరి, టమారాలు, అబద్ధాలకు కేవలం అవకాశం ఇస్తున్నామే గాని నిజంగా నీతినిజాయితీ అనేదానికి అవకాశం ఇవ్వడంలేదు. నీతినిజాయితీ గలవాడు గౌరవింపబడటంలేదు. అయ్యో ఇది పాపమే అనుకొంటాడు, ఇది చేస్తే తప్పు ఇది చేస్తే పుణ్యము అని అనుకొంటే వాటిని ఆచరించగలుగుతాము కనుక అన్నింటికంటె ముఖ్యంగా మన విద్యా విధానంలోకూడ మార్పు రావాలి మంచిసంస్కారం కలిగే వ్యక్తులను తయారు చేయుటకు అవకాశం ఇచ్చే విధానం రూపొందించాలి బాల్యంనుండే మంచి అలవాట్లు, మంచి సంస్కారం అలవాటు కావాలి. ఆ విధంగా మన విద్యను రూపొందించాలని విద్యామంత్రిగారికి మనవిచేసుకొంటున్నాను. మనం కంప చెట్టు నాటి బేనిషా మామిడిపండు రమ్మంటె రాదు. బేనిషా చెట్టే నాటాలి. కనుక విద్యావిధానాన్ని బాగుగా రూపొందించాలని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : గౌరవసభ్యులకు ఇచ్చిన పదినిమిషాలలోను మంచి మాటలు చెప్పండి. అంతేగాని వేదాంతం చెబుతున్నారు గదా అని ఎక్కువ టైముఇచ్చి హరికథలు చెప్పించడానికి నేను ఇక్కడ కూర్చొనలేదు.

*శ్రీమతి వై. సీతాకుమారి (బాన్స్వాడా): అధ్యక్షా, మన ముఖ్యమంత్రిగారు ప్రతిపాదించిన ఈ డిమాండ్సును నేను బలపరుస్తున్నాను. ఈ సంవత్సరం బడ్జెటు ఏ కొద్ది మిగులుతో అయినప్పటికీ, లోటులేకుండ సమర్పించబడినది. చాల రంగాలలో అభివృద్ధి జరుగుతున్నది. మన పరిపాలనా విధానాలను వెనకటి మధ్యయుగమువాటి రోజులతో పోల్చుకుంటే, మనం ఇప్పుడు ఎంత అభివృద్ధిలోకి వస్తున్నామో తెలుస్తుంది. కాని కొందరు గౌరవసభ్యులు చాల చురుకైన విమర్శలు చేశారు. మంత్రిగారిని అభినందిస్తూ నేను ఒకటి రెండు సూచనలు చేస్తాను. మన పరిపాలనాయంత్రములో, ఆఫీసులలో పనులు జరుగుటలోను, కాగితములను నడిపించుటలోను చాల ఆలస్యం జరుగుతున్నదని గౌ సభ్యులు చెప్పారు. ఇది చాల నిజం. పూర్వంకంటె ఇప్పుడు ప్రజలలో రాజకీయచైతన్యం ఎక్కువైనది. ప్రజలలో అనేక విధాల కోర్కెలు, అభిలాషలు, ఎక్కువైనవి. ఎన్నోవిధాల వారు బయటకు వచ్చి పరిపాలనా విధానములో పాత్ర తీసు కుంటున్నారు. కాని ఈ పరిపాలనావిధానములోని జాప్యమువలన ప్రజలు చాల నష్టపడుతున్నారు. ఆ విధంగా యీ పరిపాలనా యంత్రంలో జరిగే లోపాలలో కాంగ్రెసు సంస్థకు లోపమువచ్చేట్లు ఉన్నదని అందరూ చెబుతున్నారు. వారు కూడ ఒప్పుకుంటున్నారు. దీనికి ఒక పథకము ఆలోచించి పరిపాలనా వ్యవస్థను

పటిష్టం చేయుటకు, ఇంతకంటె శీఘ్రతరంగా, సులభతరంగా పనులు అయ్యేట్లు, ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు చేయవలెనని మనవిచేస్తున్నాను. ఆఫీసర్సు యొక్క ప్రకృతిలో, పెద్ద ఉద్యోగస్థులము అని అనుకునే వారి స్వభావంలో మార్పులు తేవాలి. వారి వద్దకు ప్రజానీకము వెళ్ళినప్పుడు వారు ప్రజల యొక్క కష్టసుఖాలను విని వారి అవసరాలను తీర్చుటకు ఉన్నామనే భావంతో ప్రవర్తించి, ప్రజలతో సానుభూతితో మాట్లాడేటట్లు, సంజీవయ్యగారు ఎక్కువ అనుభవజ్ఞులు కనుక, ఆ విధంగా ఏర్పాట్లు చేయవలెనని కోరుతున్నాను. పోలీసు పరిపాలనలోకూడ చాల భాగము అవినీతి తగ్గింది ఇంకా కొంచెము హెచ్చరిక చేసి అప్పుడప్పుడు జరిగే సంఘటనలలో తమంత తామే పాల్గొని అల్లరులు జరగనీయకుండా చేసిసక్రమమైన పంథాలో నడుచుకునేట్లు చేయాలని మనవి చేస్తున్నాను.

నానాటికి నిరుద్యోగ సమస్య ఎక్కువై పోతున్నది. ఈ విషయం చాల మంది సభ్యులు చెప్పినారు. మంత్రులు అంగీకరించినారు కూడ. ఈ నిరుద్యోగమును తొలగించుటకు క్రొత్తగా ఏమి విధానాలు అనుసరించబోతున్నారు అనే విషయములో నేనొక సూచన చేస్తాను. పెద్దపెద్ద పెట్టుబడిదారుల పిల్లలకు అధికంగా వ్యవసాయ భూమి ఉన్నవారి పిల్లలకు ఉద్యోగాలు యివ్వడం తక్కువచేస్తే ఏమీ ఆస్తిలేనటువంటి వారికి ఉద్యోగాలు దొరికే అవకాశము ఉంటుందని నా చిన్న మనవి విన్నవించుకొంటున్నాను.

లంచగొండితనము, అవినీతి గురించి చాల మంది సభ్యులు చెప్పారు మంత్రిగారు కూడ విచారిస్తామన్నారు. విచారణచేసి కనీసం ఒకటి రెండు కేసులలోనైనా కఠినశిక్ష యిస్తే అటువంటి అవినీతి పనులు మానివేస్తారు; చాలవరకు తగ్గిపోతాయని మనవిచేస్తున్నాను

మన నగరంలో ప్రయాణ సౌకర్యాలు గురించి అనేకమంది సభ్యులు చెప్పారు. బస్సుల సౌకర్యము తక్కువగా ఉన్నది. పెద్దపెద్ద రూట్లలో కూడ సరిగాలేవు. కనుక అవన్నీ పరిశీలించి ఇప్పుడున్న ప్రయాణ సౌకర్యాలకంటె ఎక్కువ కలుగచేయాలని కోరుతున్నాను.

ఇంకొక ముఖ్యవిషయము, మంత్రులు తమ పర్యవేక్షణక్రింద ఉన్న శాఖలకు అప్పుడప్పుడు ఆకస్మికముగా పోయి తనిఖీచేస్తే ఎన్నో విషయాలు, ఇక్కడ సభ్యులు చెప్పకుండ, బయట ప్రజలు చెప్పకుండ, తామే స్వయముగా తెలుసుకోగలుగుతారు. పోలీసుశాఖ మంత్రిగారు గాని, ఆరోగ్యశాఖ మంత్రిగారు గాని, విద్యాశాఖ మంత్రిగారు గాని తదితర శాఖల మంత్రులు గాని తమక్రింద ఉన్న డిపార్టుమెంట్సుకువెళ్లి **surprise visits** చేస్తే అక్కడ జరిగే లోపాలు తెలుస్తాయి. పాఠశాలలకు, హాస్పిటల్సుకు వెళ్ళి చూచినప్పుడు

అక్కడ పరిస్థితులు, లోటుపాట్లు స్వయముగా అవగాహనచేసుకొని సక్రమ పద్ధతిలో పెట్టుటకు తగు చర్యలు తీసుకొనే వీలుంటుంది. ఏమైనప్పటికి పూర్వంకంటె ఇప్పుడు మనము ఎన్నియో విధముల ముందుకు పోతున్నాము. ఈ ప్రజాప్రభుత్వములో ఈ నాడు ప్రజలు తలఎత్తుకొని సగౌరవముగా తిరగ గలుగుచున్నందుకు గర్వపడుతున్నాను. అందుకు మంత్రిగారిని అభినందిస్తూ వేరే డమాండ్సులో కూడ నాకు అధ్యక్షులవారు అవకాశము యిప్పించవలెనని కోరుచూ సెలవుతీసుకొంటున్నాను

మిస్టర్ స్పీకర్ : అది ఇప్పుడు చెప్పలేను.

*శ్రీ అనంతరెడ్డి (దొమ్మట్) : అధ్యక్షా, ఆర్థికమంత్రిగారు ఈ సంవత్సరము బడ్జెటు రు 90 కోట్లకు ప్రవేశపెట్టారు ఈ ఆదాయం ప్రజలనుంచి ఎన్నో పన్నుల రూపముగా వస్తోందని మనము అనుకోవలసియున్నది రెండవ వైపు ప్రభుత్వ ఋణం రేపటి మార్చి వరకు రు. 210 కోట్లు అవుతుందని కూడ మంత్రిగారు చెప్పారు దీనికి వడ్డీ దాదాపు సంవత్సరానికి 8 కోట్లు యిచ్చుకోవలసి వస్తోందని కూడ చెప్పారు మన ఆదాయము పెంచవద్దని నేను అనడములేదు. కాని ఈ ఆదాయము దేని విషయములో ఖర్చుపెట్టుచున్నారు ? ఖర్చు సక్రమంగా జరుగుతోందా అంటే, జరుగుటలేదని తెలుస్తోంది. ప్రణాళికలు వేశామన్నారు అవి జయప్రదమవుతున్నాయా అంటే, లేదు వ్యవసాయం సంగతి చూస్తే తెలుస్తుంది అమ్మోనియాసల్ఫేటుకు రు. 160 లక్షలు కేటాయించారు. విత్తనాలకు రు 16 లక్షలు కేటాయించారు. ఈ అమ్మోనియా సల్ఫేటు రైతులకు అందుతోందా అంటే అందుటలేదు కావాలంటే రు 40లు ఉన్నది బజారులో రు 80లకు దొరుకుతోంది. కాని బజారులోకి ఎక్కడనుంచి వస్తోంది ? మేము పై ఆఫీసర్సుకు ఎవరికి చెప్పుకొన్నా అదిమాత్రం మాకు తెలియదు అంటారు ఎక్కడనుంచో రావడములేదు. అదే గోదాములలోనుంచి బ్లాక్ మార్కెట్ చేయడంవల్ల వస్తోంది.

విత్తనాలు ఎప్పుడు యిస్తున్నారు ? విత్తనాలు ఎప్పుడు అలుకుతారో అప్పుడు యివ్వడంలేదు సంవత్సరానికి పన్నెండు నెలలూ గోదాము నుంచి ఇస్తూనే ఉంటారు. అయితే అవి విత్తనాలకు వాడుటలేదు. బ్లాక్ మార్కెటుగా తీసుకుపోయి భోజనానికి వాడుతుంటారు. గ్రామాలలోని ఏ భూస్వాములో, పెద్దపెద్ద నాయకులో తక్కావీతఖ్తులు మంజూరు చేయించుకొని అట్లాంటివి తీసుకొనుట జరుగుతోంది.

సహకారసంఘాలు, వీవర్సు సొసైటీలు, చేనేత సంఘాలు ఉన్నవి, ఒక్కొక్క సంఘానికి లోను ఎంత యిచ్చారు ? తిరిగి ఆలోను వాపసుయిచ్చారా

లేదా, అనేది కో ఆపరేటివ్ డిపార్టుమెంట్ ఏమీ చెకింగ్ చేయుటలేదు. వారి కమిటీలలో పాల్సి చేసినప్పటికి కూడ పట్టింపు చేసుకొనుటలేదు. ఇప్పుడు వాటి కొరకు పనులు ఎక్కువ అయినవని పూర్వం జిల్లాకు ఒక డిప్యూటీ రిజిస్ట్రారు ఉంటే, ఇప్పుడు ఇద్దరిని వేస్తున్నారు. అయినా పనులు జరుగుటలేదు.

లెజిస్లేచరును గురించి రెండుమాటలు చెప్పాలను కొంటున్నాను. ఇక్కడ అపోజిషన్‌పార్టీ ఉన్నది. అపోజిషన్‌వారు ప్రభుత్వానికి ఎటువంటి మంచి సలహాలు యిచ్చినా మంత్రివర్గం ఎవరూ చెవిని పెట్టుటలేదు ప్రజాస్వామ్యములో మెజారిటీ అనిచెప్పి, అది చచ్చిపోయినప్పటికైనా చావలేదని అనడం, మెజారిటీతో ప్యాసయిందనడం మన లెజిస్లేచరులో జరుగుతోంది.

చేతివృత్తుల విషయం చెప్పినారు. వడ్రంగి సహకారసంఘాలు అని పెట్టినారు దంపుడు బియ్యం సహకారసంఘాలు అని పెట్టినారు. దంపుడు బియ్యం సహకారసంఘం అంటే ఏమిటి? అవి ఎవరికి యివ్వాలి? కూలి దొరకాలి అనుకున్నటువంటివాళ్ళకు ఏదైన loan యిచ్చి చేసినట్లయితే బాగుంటుంది. కాని అటువంటివాళ్ళకు యివ్వడంలేదు. కొంతమంది మధ్య దళారీలకు యివ్వడము జరుగుతున్నది. ఈ సొసైటీలు ఏవి ఉన్నప్పటికీ అవి ఆ వృత్తి వాళ్ళకు యివ్వడం జరగడంలేదు. వాళ్ళ పేరు పెట్టుకుని ఎవరోవచ్చి ఆ loan తీసుకుని ఆ మొత్తం వాళ్ళు కాజేస్తున్నారు. ఇటువంటివాటిని ఎవరూ పట్టించుకోవడం లేదు. డిపార్టుమెంటులలో చూచినట్లయితే ప్రతి డిపార్టుమెంటులో కావలసినంత లంచగొండితనం ఉన్నది. స్వాతంత్ర్యం రాకముందు యింత అన్యాయం జరిగేదికాదు. అప్పుడుకూడ మేము చూచినాము. ఒక పనిమీద ఒక clerk దగ్గరకు పోతే ఆ clerk పని చేయకపోతే తహశీల్దారు దగ్గరకు పోయి చెప్పితే వెంటనే action తీసుకుంటూ ఉండేవారు. దానినుంచి ఏమైన పని జరుగుతూ ఉండేది. అటువంటిది యిప్పుడు ఎంత high level లోకి పోయినా Collector దగ్గరకు పోయినప్పటికి కూడ విచారించే దిక్కులేదు. ఇది ఎందువల్ల ఇట్లా జరుగుతున్నదని వాండ్లను అడుగుతే "మా నౌకరి ఉంచుకోవాలనా, వద్దా, ఏదో కొన్నిరోజులు మా నౌకరి మాకు ఉంటే చాలు" అని అంటున్నారు. క్రింది తరగతి క్లర్క్ దగ్గరనుంచి high level వరకు ఉన్న లంచగొండితనం వల్ల ఎంతోమందికి నష్టం జరుగుతున్నది. బీదలకుమాత్రం రక్షణలేకుండా పోతున్నది. గ్రామాలలోఉన్న పెత్తందారులు వాళ్లమీద ఒత్తిడి తీసుకొచ్చి వాళ్లమీద ఎన్నో కేసులుపెట్టి పరేషాన్ చేస్తున్నారు. ఆ పరేషాన్‌కు వాళ్ళు లొంగిపోవలసి వస్తున్నది. వాళ్ళకు రక్షణలేకుండా ఉన్నది. కనుక ప్రభుత్వం దానికి తగినచర్య తీసుకోవాలని మీ ద్వారా మనవిచేస్తున్నాను.

రాష్ట్రంలో 18 కోట్ల బకాయిఉన్నదని చెప్పారు నిన్ననే మంత్రిగారు చెప్పారు 3, 4 కోట్లరూపాయలు వసూలు అయినాయని. ఈ 3, 4 కోట్ల రూపాయలు ఎవరిదగ్గర వసూలుచేసినారు ? కూటికిలేని వాళ్లదగ్గర, బర్రెదూడ మొదలైనవాటిని పట్టుకొని వేలంవేసి వసూలుచేయడం జరిగింది. ఒక్కొక్కరు లక్షల రూపాయలు బాకీఉన్నప్పటికీ వాళ్లను అడిగే దిక్కులేదు లక్షరూపాయలు ఎవరైతే ఆబ్కారీగాని, రెవెన్యూగాని తక్కావిగాని బాకీఉన్నారో, వారు వాళ్ళ ఆస్తులను పిల్లలపేర భార్యలపేర మార్చడం జరిగింది అటువంటి వాళ్ళమీద ప్రభుత్వం తగుచర్య తీసుకోవాలని నేను మీ ద్వారా కోరుతున్నాను.

మనదేశంలో ఇక పంటలు ఎక్కువలేవని కొన్ని సబ్సిడీలు ఏర్పాటుచేసి కొన్నిలక్షల రూపాయలు కేటాయిస్తున్నారు. ఇవి మధ్యతరగతి ప్రజలకుగాని, బీదతరగతి వాళ్ళకుగాని ముట్టినవా అంటే యితరజిల్లాలో ఎట్లా జరిగిందో నాకు తెలియదు గాని, మా జిల్లాలోమాత్రం ఎవరికి ముట్టలేదు. తీసుకున్న వారైన బావులు త్రవ్వినారా అంటే ఒక్కరుకూడ త్రవ్వలేదు. అటువంటి వాళ్ళమీద చర్యతీసుకుని ఆ డబ్బును తిరిగి రాబట్టుకోవాలని ప్రభుత్వాన్ని మీద్వారా కోరుతున్నాను. ఆ విధంగా చేస్తారని ఆశిస్తూ యింతటితో విరమిస్తున్నాను.

*శ్రీ ఇ. చిన్నప్ప (మహబూబ్‌నగర్). అధ్యక్షా, దేశభక్తులైన, విశాలాంధ్ర స్థాపకులైన మీకు పద్మభూషణ బిరుదం ప్రసాదించినందుకు నేను అభినందనలు, హర్షాన్ని ప్రకటిస్తూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టినటువంటి అభ్యర్థనను బలపరుస్తూ కొన్ని సూచనలు యివ్వదలచుకున్నాను. ఆదర్శప్రాయంగా వచ్చినటువంటి ముఖ్యమంత్రిగారు రాజ్యాన్ని నడపడంలో కూడ ఆదర్శప్రాయంగావ్యవహరించి ఆదర్శప్రాయమైనరాష్ట్రంగా చేస్తారని ఆశిస్తున్నాను. సంఖ్యలు చూసినప్పుడు చాల ఆనందంగా ఉన్నది. నాలుగు సంవత్సరాలలో రెండింతలు, మూడింతలు వరకు కూడ రెవెన్యూ శాఖా యొక్క అంచనాలు కేటాయింపులుపెరిగినాయి. అయితే వ్యవసాయంలో మాత్రం అన్నిటికంటె చాల తక్కువగా ఉన్నది. ఒకవైపు ఆహారోత్పత్తి చాల పెంచాలని చెపుతూ, రెండవవైపున దానికి చాల తక్కువగా డబ్బును కేటాయించారు. 1956-57 లో వ్యవసాయానికి 128 లక్షలు ఉంటే 4 సంవత్సరాలు అయిన తరువాతకూడ 343 లక్షలే కేటాయించబడింది. ఈమొత్తం తక్కువగా ఉన్నది వ్యవసాయం కొరకు చాల ఎక్కువ డబ్బును కేటాయించాలని మనవిచేస్తున్నాను

"నిజంగా శ్రేయోరాజ్యాన్ని స్థాపించామని చెప్పుకోవాలంటే యింకా మనం చాల దూరం పురోగమించవలసి ఉన్నదని నేను ప్రత్యేకించి చెప్పనవసరంలేదు. ఏమైన మనం వెళ్తున్న దారి మాత్రం సరైనది. మన గమ్యాన్ని కూడ త్వరలోనే చేరగలము రానున్న సంవత్సరాలలో దీనికై

మన శక్తిసామర్థ్యాలను వసతులను పూర్తిగా వినియోగించవలసివస్తుంది.". అని ఆర్థికమంత్రిగారు తమ బడ్జెట్ ఉపన్యాసం ముగింపుచేస్తూ చెప్పినారు. మనం ఈమార్గాననే పురోగమిస్తూ ఉంటే మనం కలలు గన్నటువంటి శ్రేయో రాజ్యాన్ని స్థాపింపగలమా అనే ప్రశ్న ఉద్భవిస్తుంది. మన జాతిపిత మహాత్మా గాంధి చెప్పినటువంటి ప్రజాస్వామ్య రాజ్యం, గ్రామరాజ్యం, రామరాజ్యాన్ని స్థాపించాలని అనుకుంటున్నాం గాని యింతకు పూర్వం కేరళలో కమ్యూనిస్టు రాజ్యం ఏర్పడి వెల్లువవచ్చి పడిపోయినట్లుగా, అటువంటి రాజ్యాన్ని మాత్రం కాదని నేను సవినయంగా మనవిచేస్తున్నాను. లంచగొండితనం గురించి, దానిని ఏ విధంగా అరికట్టాలనే విషయంగురించి చాల మంది చెప్పారు అయితే మొట్ట మొదట, రాజ్యాన్ని నడపడంకొరకు ప్రజలమీద పన్నువేసి సేకరించిన డబ్బును వినియోగించడం విషయంలో మార్పురావాలి.

మిస్టర్ స్పీకర్ · మిగతా అయిదు నిముషాలు రేపు మొట్టమొదట యిస్తాను. రేపు 8½ గంటలకు సమావేశం అవుదాము.

*(The House then adjourned till Half Past Eight of the Clock on Thursday the 3rd March 1960)*

★